of the Government to this fact that if the Assistant Commercial Tax Officers levy sales tax on such Adathdars who are not persons who have brought the commodity for themselves to be resold they act as brokers for the agriculturists: they are agents of the agriculturists - it is a natural consequence that under Section 11 of the Andhra Pradesh General Sales Tax Act they are entitled to recover the levy of sales tax from their principals i.e.. the agriculturists. But under the General Sales Tax Act it has been an accepted principle that no sales tax will be collected from an agriculturist who cultivates, who sells the produce, which is the result of his own cultivation either as an unsufructuary mortgagee, a tenant or in any manner. So, in this, the very purpose of the Act in giving gratitude or exemption to the agriculturists in selling their produce is defeated. Now, the question would be if the Assistant Commercial Tax Officers levy sales tax on these Adathdars and brokers, would it be permissible for these Adathdars to again take that levy from the agriculturists, who are the principals. It is a general fact, Mr. Speaker Sir, that where the principal is not liable to pay the tax, naturally the agent cannot be asked to pay that levy But since the Acts and the Rules on the sales-tax have not been clear, the Commercial Tax Officers have not only issued notices, but also threatened prosecution against the Adathdars and the natural consequence of this would be that these Adathdars in their turn would go to every cultivator and collect the levy. So far as the agricultural produce that is brought to the market yard is concerned, that

is recorded in the market committee For whoever sells the agricultural produce, thalapatties are maintained by these Adathdars and they are deposited in the market committee. So, the question whether the sale has been made by an agriculturist or any other businessman does not arise. So, the question is not only regarding the levy of sales tax on these Adathdars, but a future principle has to be evolved where if the Adathdars or the brokers in the market yard are to put the produce of the agriculturist to public auction what is the method in which the agriculturists would be safeguarded in not being put to pay the sales tax If there are no comprehensive rules to that effect, there may be great difficulties not only to the Adathdars in the market yard but also to the agriculturists. These notices were not only issued in Nirmal but also in the Bhainsa market committee So, I would invite the attention of the Government to this fact that comprehensive rules are required to be made in order to see that agriculturists who grow their own produce, such as, chillies, maize etc, are not put to loss by sales tax being levied because if Adathdars are put to tax, they would naturally take it from the agriculturists. Now, in evolving comprehensive rules, regard should be had to the fact that if any agriculturist who brings his produce to the market is required to bring in any certificate or any such thing from a village officer or a panchayat, then strict orders should be issued by the Government to facilitate this matter so that the agriculturists may not feel any difficulty.

Sri K. Brahmananda Reddy: Sir, According to Section 11 of the Andhra Pradesh General Sales Tax Act, 1957, as amended, from 1-8-1963, the tax due under the Act on a sale or purchase effected by an agent on behalf of a resident principal is leviable and collectable from the agent if the principal would otherwise be leviable to pay tax in respect of that

transaction. According to explanation 2 of Section 1 (e), a grower of agricultural produce who sells the produce grown by himself or grown on any land in which he has an interest, whether his own or usufr ctuary mortgagee or tenant or otherwise in a form different from the one in which it was produced after subjecting it to any physical, chemical or any process other than mere cleaning, grading or sorting is to be deemed a dealer for the purpose of the Act. Where any agriculturist gets his produce sold by an agent, the agent is liable to be assessed to tax on the sales effected on behalf of the agriculturist would be liable to tax had he made the sales himself. If the agriculturist would not be liable to tax if he had made the sales himself, the agent would not be liable to tax on the sales effected on this behalf. The facts of the case are not known. Itmay be that notices of demand have been issued to the agents in respect of taxes due on the sales of agricultural produce made on behalf of the agriculturist who falls to be deemed dealers within the meaning of Section 2 (1) (e) of the Act read with explanation there under and if so the demand will be in order. If they come under that the demand will be in order; otherwise not.

Mr. Deputy Speaker: :— His contention was that if a certificate was presented, what will you deem him to be?

Sri K. Brahmananda Reddy:— That they will have to present it to the concerned officer.

Mr. Deputy Speaker: — But will there be such a change in the rules. That is what he was contending for.

Sri K. Brahmananda Reddy:— I do not know. I can't say off-hand,

re: the fire accident in Lakshmi Puram Village, Udayagiri Taluq.

Mr. Deputy Speaker:— Next Sri K. Ramaiah Chowdary to call the attention of the Minister for Revenue regarding the fire accident in Lakshmipuram village, Udayagiri Taluk.

శ్రీ కె. రామయ్యచౌదరి (నందిపాడ్):—అధ్యక్షా, ఈనెల 20వ తేదీన నెల్లూరుకు దాదాపు 90 మైళ్ళదూరంలో ఉన్నటువంటి ఉదయగిరి తాలూకాలో లక్ష్మీపురం గ్రామం అగ్నికి ఆహుతై చాలా నష్టపోయినదనిచెప్పి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడినది. సుమారు 75, 76 ఇళ్ళు కొన్ని పశువులు కొంతపశుమేత ధాన్యము కూడ చాలనష్టం అయిపోయినదని, ఆ పత్రికలో ప్రకటింపబడినది ఆ పత్రికలోనే కాకుండా వాకు అందినటువంటి సమాచారాన్నిబట్టి చూస్తే దాదాపు 1 1/2, 2 లక్షల రూపాయలవరకు నష్టపడినట్లు కనపడినది. కాని ముఖ్యంగా ఆలోచించవలసిన విషయం ఏమిటంటే నెల్లూరుకు 90 మైళ్ళదూరంలో ఉన్నటువంటి ఈ గ్రామం నిప్పు అంటుకొనిన తరువాత ఉదయగిరివెళ్ళి ఉదయగిరినుంచి మెసేజ్ పంపడం 90 మైళ్లనుంచి ఫైర్ ఇంజన్ను రావడం మంటలను రైతులు ఆర్పుకున్న తరువాత ఇంజన్లు ఆర్పివెళ్ళినాయని ప్రకటించడం చాల విచారకరమైనటువంటి విషయం. అంతకన్న ప్రభుత్వంవారు ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే 90 మైళ్ళదూరంలో కూడ ఫైర్ ఇంజన్ లేకపోవడం చాల విచారకరమైన విషయం. ఉదయగిరి తాలూకా మెట్టప్రాంతం. ప్రతిగ్రామం పూరిళ్ళతో సంబంధించిన తాలూకా కనుక ఉదయగిరి తాలూకా హెడ్‌క్వార్టర్సులో ఒక ఫైర్ ఇంజన్ పెట్టి సహాయం చేయాలి. ఎండాకాలం వస్తున్నది. ఈ సీజన్‌లోనే ఎక్కువ ఫైర్ ఏక్సిడెంట్సు జరగటానికి అవకాశం ఉన్నది కనుక ఇకముందైనా ఇటువంటివి జరుగకుండా ప్రభుత్వం గట్టి చర్యతీసుకుంటుందని నేను వారికి మనవిచేస్తున్నాను. పోతే ఇప్పుడు 10 రూపాయలు శిస్తు కట్టేవాళ్ళకు రిలీఫ్ ఇస్తున్నాము, తక్కిన వాళ్ళకు ఇవ్వడంలేదని ఒకపద్ధతి ఉన్నట్లుగా అర్థమౌతున్నది. కాని ఈ మన్నాను రైతులకు చాల ముఖ్యమైనటువంటిది. పొలాలలోఉన్న ధాన్యం అంతా ఇళ్ళకు చేర్చేసమయం కనుక ఈ నిప్పు అంటుకుంటే ఒక్క ఇళ్ళతోనేపోదు. వాళ్ళ సర్వస్వంకూడ, సంవత్సరం పొడుగున శ్రమపడి, కష్టపడి పండించినటువంటి ధాన్యం అంతాపోతుంది. కనుక అటువంటిదానికి శిస్తు కట్టేదానిమీద కాకుండా అక్కడ మొత్తం జరిగినటువంటి సంఘటనను దృష్టిలో పెట్టుకొని స్పెషల్‌గా ఒకప్రొవిజన్ క్రియేట్ చేసి వాళ్ళకు మరల ఇండ్లు కట్టుకోవడానికి గవర్నమెంటు ఏదైనా ఉదారంగా సహాయం చేయుటకు ఆలోచించమని గవర్నమెంటును కోరుతున్నాను.

ముఖ్యంగా ఈరోజు అక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే ఉదయగిరి తాలూకాలో ఇటువంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. గత సంవత్సరంకూడ 5, 6 గ్రామాలు పూర్తిగా ఒక్క ఇల్లుకూడ లేకుండా కాలిపోయిన సంఘటనలున్నాయి. ఇంకా మొదట నేను ప్రభుత్వానికి మనవిచేసేది, వెనుకబడిన ప్రాంతము, కరువు కాటకాలకు నిలయము అయినటువంటి ప్రాంతంలో ఇటువంటిది జరిగినట్లయితే ప్రజలయొక్క జీవనవ్యయం చాల పడిపోతుంది. అక్కడ ప్రజలు నిలవడానికి నీడలేకుండా చాల అవస్థలు పడుతున్నారని కూడ నాకు సమాచారం చేరింది. దానినిగురించి ప్రభుత్వంవారు స్పెషల్‌గా ఒక ఫ్రావిజన్‌క్రియేట్ చేసి వారికి వెంటనే రిలీఫ్ ఇప్పిస్తారని ఆశిస్తూ దీనివిషయమై మంత్రిగారు శ్రద్ధగా పరిశీలిస్తారని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, రామయ్య చౌదరిగారు లక్ష్మీపురం గ్రామంలో కొన్నిఇండ్లు కాలిపోయినాయనే విషయంగురించి సెలవిచ్చారు. దాని ఇన్‌ఫర్‌మేషన్ పూర్తిగా డిటైల్డ్‌గా తెప్పించడానికి అవకాశం లేకపోయింది. కాని ఇంతకుముందే టెలిఫోనిక్ మెసేజ్‌లో కొంతవరకు తెప్పించినాము. మిగతా వివరాలు ఇప్పుడు తెప్పించడం జరుగుతుంది. అయితే ఇప్పుడు వచ్చిన టెలిఫోనిక్ మెసేజ్ ప్రకారంగా 24 ఇళ్లుమాత్రమే కాలిపోయినాయని దానిలో కొంతమంది ఎలిజిబుల్ ఉన్నారు; కొంతమంది కారు అనిచెప్పి కలెక్టరుగారు అంటే 20 మాపాయలకంటె తక్కువ లాండ్ రెవిన్యూ కట్టేవాళ్ళే దీనికి అర్హులు అనిచెప్పి ఇది వరకు రూల్సులో ఉన్నది కాని కలెక్టరుగారికి దానిని వైవ్ చేయడానికి అవకాశం ఉన్నది ఇప్పుడుఉన్న రూల్సుప్రకారంగా. ఒకవేళ ఏక్సిడెంటు చాల జరిగిన తరువాత నష్టం ఎక్కువగా జరిగినప్పుడు కలెక్టరు దానిని వైవ్‌చేసి నష్టపడ్డవాళ్ళందరకు ఇమ్మీడియట్ రిలీఫ్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అయితే దీనిలో పశువులు మాత్రం 8 చనిపోయినాయి, There is no loss of human life. రిలీఫ్ మెజర్సు వెనువెంటనే తీసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క ఫామిలీకి కూడ రూల్సుప్రకారంగా రూ. 50 ఇవ్వడం జరిగింది అని ఇదివరకే చెప్పారు కనుక ఇప్పుడు రూల్సురిలాక్సేషన్ ప్రత్యేకంగా ఉద్భవించదు. కలెక్టరుకు డిస్క్రిషనరి పవర్సు ఉన్నాయి. రూ. 20ల కంటె హెచ్చుగా లాండ్ రెవిన్యూ కట్టేవాళ్ళకు కూడ రిలాక్సేషన్‌చేసి ఈ రిలీఫ్ ఇవ్వడానికి అవకాశం ఉన్నదనిమనవిచేస్తున్నాను. అయితే ఈ రిలీఫ్ ఇదివరకే ఇవ్వడం జరిగింది.

re: the Scarcity of rice in the markets of West Godavari, East Godavari, Krishna and Guntur Districts

Mr. Deputy Speaker: Sri Venkata Satyanarayana, Sri A. Sarveswara Rao, Sri K. Babu Rao and Sri P. Syamasunder Rao to call the attention of the Minister for Agriculture regarding the scarcity of rice in the markets of West Godavari, East Godavari, Krishna and Guntur Districts.

శ్రీ వి. సత్యనారాయణ:— అధ్యక్షా, ఇప్పుడు ప్రధానంగా 4 జిల్లాలలో, అందులో ప్రత్యేకంగా పశ్చిమగోదావరి జిల్లాలో మార్కెట్లలో కొనుక్కోడానికి ధాన్యం, బియ్యం లేకుండాపోతున్నది. ఆ విషయం బహుశ: ప్రభుత్వంవారి దృష్టిలోకి వచ్చింది అనుకొంటున్నాను దానికి ప్రధానకారణం ఏమిటంటే ఈ మధ్య ప్రభుత్వంవారు ప్రవేశపెట్టిన పాలసీ ప్రకారం 25% ఖచ్చితంగా గవర్నమెంటుకు ఇచ్చినతరువాత మిగిలినది ధర నిర్ణయించి అమ్మమన్నప్పుడు దానితోటి ఏమిటంటే వాళ్ళకు లాభాలు రావడంలేదనే వేరుతోటి దుకాణాలు మూసివేస్తామనేరకంగా ఆందోళనకూడ ప్రారంభించారన్నమాట. రెండవది ఏమిటంటే ఇతర రాష్ట్రాలకు మనబియ్యం ఎగుమతి చేసుకోవడానికి రైతులంతా పెర్మిషన్ ఇవ్వడంతోటి ఏమి జరిగిందంటే పెద్దపెద్ద వ్యాపారస్థులంతా రైతులు అని పేరుతోటి నిలువఉంచి ఇది డైరెక్టుగా పంపించడం జరుగుతున్నదన్నమాట అందుచేత ఏమిటంటే ప్రధానంగా 25% ప్రవేశపెట్టడం మూలంగా రిటైల్ షాప్ హోల్డర్సు తమకు తగినంత మార్జిన్ లేదనే కారణంచేత వారు ఈ పని తీసుకొని వస్తున్నారు. రెండవది ప్రధానంగా మా జిల్లాలో ఎక్కువ ప్రొక్యూర్ మెంటు చేయడంవల్ల ఏమి జరుగుతున్నదంటే ఇప్పుడున్న ధాన్యం, ఎజ్ ఇట్ ఈజ్ మా జిల్లాప్రజలకు జనసంఖ్యనుబట్టి చూస్తే సరిపోదు అన్నమాట. అందుచేత మార్కెట్లో బియ్యంధర చాల పెరిగిపోయింది అన్నమాట. కుంచం బియ్యం రు. 3 నుంచి రు. 3 30 వరకుకూడ అమ్ముతున్నదన్నమాట ఇదే సందర్భంలో ప్రభుత్వం చొరవతీసుకోవలసిన అవసరమున్నది అనేసమస్య వచ్చేటప్పటికి అన్ని పట్టణాలలో పెట్టాలి, గ్రామాలలో పెట్టాలి అనే పరిస్థితి త్వరలోనే ఏర్పడుతుంది. చాల ప్రమాదకరమైన ఆందోళన రాబోతున్నదన్నమాట. ఇప్పటికీ ప్రభుత్వంవారికి రెవిన్యూ ఆఫీసర్సునుంచి ఈ రిపోర్టులు వచ్చి ఉంటాయని అనుకుంటాను. ఎందుచేతనంటే గవర్నమెంటువారే కరపత్రాలు వేశారు. తహశీల్దారుగారు కరపత్రాలు వేశారు, ఈ రేటుప్రకారం అమ్మండని. కాని ఆ రేటు ప్రకారం ఆ ప్రాంతంలో ఎక్కడా అమ్మడంలేదు. అందుచేత ధాన్యాగారం అని చెప్పబడేటటువంటి ఈ జిల్లాలో ధాన్యం కొరతవచ్చి బియ్యంరేటు బాగా పెరిగిపోయి అసలు కొనుక్కుందామంటే మార్కెటులో బియ్యంలేని పరిస్థితి వచ్చిందన్నమాట.

ఇది చాల సీరియస్‌గా ప్రభుత్వం తీసుకొని దీనిమీద తగిన స్టెప్సు తీసుకుంటూ ప్రకటన చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. నర్సోత్తంరావు - అధ్యక్షా, ఇప్పుడు ఈ subject కు సంబంధించినంత వరకు ప్రధానమైంది ఈ ఆహారపదార్థాలు. అందులో ముఖ్యంగా, మనము తినే ఈ ధాన్యానికి వచ్చిన కరువుసంగతి. సరే, ఈ ధాన్యము ఎక్కడనుంచి ఎక్కడికి రావాలి? Procurement ఎట్లా ఉన్నది? అది exporters దగ్గర చేయిస్తున్నారా, non-exporters దగ్గర చేయిస్తున్నారా అనేవిషయం వచ్చినప్పుడు, ఈ non-exporters ను కూడా levy కావాలని నిర్బంధించడంవల్ల మొత్తము వాళ్లు దుకాణాలుకూడా పెట్టుకుండా నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా ఈ scarcity తగ్గించడంకోసం అక్కడకూడ కొన్ని చౌకడిపోలు పెట్టారు కాని ఈచౌకడిపోలు మాత్రం నాలుగురోజులు పనిచేసినాయి, తరువాత మూసివేస్తున్నారు. బకమేత చానికి ధాన్యము లేకపోయినా, లేక బియ్యము సరఫరా లేకపోయినాగాని, ఇంకొక పద్ధతి ఉన్నది. అలా చేసినట్లయితే, ఈ మొత్తము scarcity లోనుంచి ప్రజలు కొంతకాకపోతే కొంతయినా బయటపడడానికి అవకాశము ఉంటుంది. ఈ ధాన్యానికి డిపోలు మనము పెట్టలేకపోయినప్పుడు, fair price shops పెట్టినవి ఏదో 4 రోజులలో మూసివేసినప్పుడు, అక్కడ సరఫరా లేనప్పుడు, పెద్దవాళ్ళకేమో 8 కిలోలు, పిల్లవాళ్ళకు 1 1/2 కిలోలు నెలకు ఇస్తున్నారు. అది నిష్ప్రయోజనం. కాకినాడలో అదేవిధంగా మూసివేసినారు. ఏలూరులోకూడా అదేవిధంగా మూసివేసినారు. అక్కడ ధాన్యంలేక ఇబ్బందిపడుతున్నారు. ఈ విధంగా ప్రత్యేకంగా fair price shops పెట్టి 4 రోజులకు మూసివేసేదానికి బదులు, ఈ retailers నే పిలిచి వేరే over head charges ఏమీ లేకుండా, ఆ rates fix చేసి, వాళ్ళే అమ్మినట్లయితే, తక్కువధరకు, ఇంతకంటే ఎక్కువగా వాళ్లు supply చేయడానికి వీలుంటుంది ఎక్కడైనా misappropriation గాని, లేకపోతే mal-practice గాని జరిగినట్లయితే, వాళ్ళమీద గట్టిచర్యతీసుకోవలసిన అవసరంకూడా ఉంటుంది. అలా చేసినట్లయితే; ఆ ఉన్న ధాన్యములోగాని, ఆ ఉన్న బియ్యములోగాని కావలసినవాళ్ళకు కొంతగాకపోయినా కొంతతీరుతుంది. కనుక ఆ depots నే మరల re-open చేస్తారా లేక పోతే, నేను సూచించినట్లుగా ఆ retailers కో అప్పజెప్పి వారిచేతనే అమ్మిస్తారో ఆ విషయంగురించి మంత్రిగారు statement లో స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ కె. బాబూరావు (పోలవరం) :— అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లాలో ప్రధానంగా మెట్టప్రాంతాలైన పోలవరం, కొవ్వూరు, చింతలపూడి తాలూకాలు అదంతాకూడా deficit area. ఈ విషయంగురించి, అక్కడ బియ్యము చాలా కొరతగా ఉన్నదని, shops అన్నీ మూనివేసివారని, wholesale dealers control rates కు ఇవ్వడంలేదని రెండుమూడురోజులక్రితం అక్కడి స్థానిక M.P. గారు పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరుగారి నోటీసుకు తీసుకురావడం జరిగింది. షాపులు అక్కడ తెరిపించవలసిందిగా కోరడం అయింది కాని కలెక్టరుగారు లక్షజనాభా ఉంటేనేగాని షాపులు open చేయడానికి వీలులేదని, అందుచేత బియ్యం supply చేసే ప్రయత్నం చేస్తామని చెప్పారు. కాని ఇదివరకుకూడా అటువంటి ప్రయత్నం జరగలేదు. ఈమధ్య, 4, 5 రోజులక్రితం కలెక్టరుగారికి D. S. O. గారికి, R. D. O. గారికికూడ ఈ విషయం చెప్పడం జరిగింది అసలు అక్కడ ఏ shop లోను బొత్తిగాలేవు. ఆ రైతాంగం ఇతరప్రాంతాలు కొనుక్కొనేటటువంటి పరిస్థితి లేదు. ఈ నిడదవోలు, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, పోలవరం మొదలైన మెట్టగ్రామాలలో, ముఖ్యంగా అక్కడ కొనుక్కొనే చుట్టుపట్ల గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. అందుచేత, వెంటనే ప్రభుత్వము బోక్యము కలుగ జేసుకొని అక్కడ బియ్యము అందజేసేలాగ చేయవలసిందని కోరుతూ ముగిస్తున్నాను.

(శ్రీ వి. శ్యామసుందరరావు — ఆంధ్రరాష్ట్రము ఈ ధాన్యము విషయంలో, మిగులురాష్ట్రంగా మన ప్రభుత్వము చెప్పుతూ ఉన్నది. కాని ఇటువంటి రాష్ట్రంలోనే ఈ బియ్యంకొరత పర్వడడంచూస్తే అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని ఉన్నట్లుగా, అసలు ఇక్కడే ఈ కరువు పర్వడినట్లయితే, మిగతా ప్రాంతాలలో ఏ విధంగా ఉంటుందో, దీన్నిగురించి అసలు దేశంలోనే ఆహారకొరతతో ఎటువంటి పరిణామాలు ఏర్పడుతాయో మనము అర్థంచేసుకోవచ్చు. ప్రభుత్వము ఇస్తున్నటువంటి ఈ సూచనలకుగాని, క్రిందికి ఇచ్చే orders కు గాని పరస్పరం ఒకదానికొకటి సంబంధంలేకుండా ఉన్నవి. వర్తకులను ఇంతరేటుకు మీరు అమ్మవలసిందని ఒకరేటు fix చేస్తారు. ఆ వర్తకులు ఏమంటున్నారు అంటే, Mill owners ఏమో మాకు ఆ rate కు supply చేయరు. అంతకంటె మించినరేటుకు వాళ్లు supply చేస్తునప్పుడు, అంతకంటె తగ్గించి మేము ఇవ్వడానికి ఎలా సాధ్యంఅవుతుంది, అందుచేత మొత్తము కొల్లేమూసివేస్తామని వర్తకులు చెప్పారు ఈమధ్యన మేము సత్తసాపురము వెళ్ళినప్పుడు, మాకు తెలిసిన విషయం అది. సత్యాగ్రహం నందు

ర్భంలో, హార్తాల్ విషయంలో మేము కొట్టుకొట్టుకూ వెళ్ళినప్పుడు, వాళ్ళు ఏమి చెప్పారంటే, అసలు మొత్తము కొట్లుఅన్నీ మూసివేయదలచినామని, కారణం ఏమిటంటే, ప్రభుత్వం విధించినరేట్లకు మేము అమ్మాలంటే, ఆ రేట్లకు మేము mill-owners దగ్గర కొనేరేట్లకు చాలా తేడాఉన్నది. మేము ఏవిధంగా వ్యాపారం చేయగలము, ప్రభుత్వము ఏదో గుడ్డిగా orders చేశారుగాని ఒకదానికొకటి సమన్వయంలేదు అని వారు మనవిచేశారు ప్రభుత్వానికి ఈ అసెంబ్లీలో అలాగే రైతులనుంచి అనేక సందర్భాలలో సూచనలు వచ్చాయి. ప్రభుత్వము రైతుల దగ్గర ధాన్యం కొనుక్కొని దానికి ప్రభుత్వము ఒక rate కు అమ్మించేటట్లు ఏర్పాటు చేస్తే పీలవుతుంది తప్ప, మరోవిధంగా కాదు. అక్కడ రైతు అమ్మేటప్పుడు చాలా తక్కువగా అమ్ముతున్నాడు. దానినేమో mill-owners ఈ చిల్లర వర్తకులకు అమ్మేటప్పటికి, మరి పెచ్చు rate కు అమ్ముతున్నారు. ఇప్పుడు మీరు విధించే rate చూస్తే, దానికి దీనికి సంబంధంలేకుండా ఉన్నది. అందుచేత సమన్వయంలేని ఈ పద్ధతులవల్ల ఇటువంటి చిక్కులు అన్నీ ఏర్పడుతున్నాయి. అందుచేత, ధాన్యాగారాలని పేరుపొందినటువంటి పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి ఆ ప్రాంతాలలోనే ఈ కరువు ఏర్పడడం అనేది ఇది కృత్రిమంగా ఏర్పడిందా! లేకపోతే ఎందుచేత ఈవిధంగా ఏర్పడింది అని చెప్పవలసియుంటుంది ప్రభుత్వము ఏదో సమాధానము చెప్పితే సరిపోదు. జాగ్రత్తగా పరిశీలించవలసియుంటుందని కోరుతున్నాము. అంతేకాదు, హైదరాబాదు పట్టణములో ప్రభుత్వము ఉన్నది. ఈ పట్టణములో అక్కుళ్లు దొరకడంలేదు. అక్కుళ్లు బియ్యము చిన్నతరగతి ప్రజలు సామాన్యప్రజలు కొనుక్కొనే బియ్యము అది. పెచ్చుధరకు మంచిరకము బియ్యము దొరికినచ్చు కాని, ఈ అక్కుళ్లు బియ్యము అనేటటువంటివి దొరకడంలేదు. ప్రభుత్వము ఇక్కడనే ఉన్నది. అయినాగాని, ప్రభుత్వానికి ఇది తెలుసునో తెలియదో అర్థంకావడంలేదు, అందుచేత ఇది ఒక విపరీత పరిస్థితి ఏర్పడింది. దీన్నిగురించి ప్రభుత్వము చాలా జాగ్రత్తగా ఆలోచించాలి ఏదో సమాధానము ఇక్కడచెప్పి తృప్తిపడితే ఇది సరిపోదు అని వారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— అధ్యక్షా, మొట్టమొదట శ్రీ సత్యనారాయణగారు మాట్లాడుతూ గవర్నమెంటు promise చేస్తూఉన్నది, దాని వలన ధరలు అధికంగా పెరిగిపోయినాయి అని చెప్పినారు విమర్శ చేసినారు. Procure చేసింది, ఇదివరకు 80 వేల టన్నులు, ఇంత మిగులుగా ఉండేటటువంటి మన రాష్ట్రంలో గవర్నమెంటు procure చేసి తమ స్వాధీనం చేసుకొన్నటువంటి సరుకు 80 వేల

టన్నులు. కాని గత సంవత్సరం మన exports చూచుకొంటె, ఆరు లక్షలటన్నుల వరకు, గవర్నమెంటు accountలో నుంచి అయితేనేమి private accountలో అయితేనేమి మన రాష్ట్రము నుంచి పోయింది. అందువల్ల 80 వేల టన్నులు ఎంతో procure చేసిన దానివల్ల ఏదో ప్రమాదం పర్పడిందని ప్రభుత్వాన్ని విమర్శించడం న్యాయం కాదు. కాని మనము southern zoneలో ఉన్నాము. ఈ Southern zoneలో మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి నిషేధించడానికి ఏమీలేదు అందువల్ల ఇతర రాష్ట్రాలలో ఉండే ధరల యొక్క ప్రభావము మన రాష్ట్రములో ఉండేధరల మీద కూడా పడడం సహజము. మనము ఒక zoneలో ఉన్నందువలన ధరలు కొంచెము ఎక్కువ అయినయేగాని బియ్యం మార్కెట్‌లో లేకుండా పోయినాయని చెప్పడం న్యాయమైన విషయం కాదని నేను మనవి చేస్తున్నాను గవర్నమెంటు వారు procure చేస్తున్నారు నిజమే, కాని ఎవరివద్ద procure చేస్తున్నారు? ఈ పెద్ద వ్యాపారస్తులు బయటికి పంపించుకొనే వాళ్ళదగ్గర మాత్రమే మేము procure చేస్తున్నాము, ఆ levy తీసుకొంటున్నాము. కాని local consumption కొరకు చిన్న shops ఎవరైతే supply చేస్తున్నారో sales కు వారి దగ్గర lery తీసుకోవడం లేదు.ప్రభుత్వానికి అధికారము ఉన్నది. 4 క్వింటాల్స్‌కుపైన ప్రతిరోజు అమ్మే వర్తకులపైన leavy తీసుకొనేదానికి అధికారము ఉన్నది ప్రభుత్వానికి. కాని ఆ విధంగా చేయడం లేదు. పెద్ద వ్యాపారం చేసి బయటికి పంపించి లాభాలు సంపాదించే వాళ్ళ దగ్గర మేము ఈ levy తీసుకొంటున్నాము కాని ఆప్రాంతములో గాని,ప్రక్క జిల్లాలలో గాని అమ్ముతారు అంటె అటువంటి వాళ్ళ దగ్గర levy తీసుకోవడంలేదు. ఏమైన సరే ప్రభుత్వము ఈ ధరలను అదుపులో పెట్టాలని ప్రయత్నం చేసింది. వారే చెప్పారు తాళిద్దారు కరపత్రాలు పంచినారని అది కూడా ఈ వ్యాపారస్తులు ప్రభుత్వముతో సహకరించడం లేదనేటటువంటి విషయము పూర్తిగా నాకు కూడా అర్థం అయింది. అందుకుగానే రేపు ఈ చట్టము బాగా అమలు జరిపించవలెనే ఉద్దేశంతో ఆ జిల్లా కలెక్టర్లను, తెలంగాణా జిల్లా కలెక్టర్లను ఇక్కడకు రమ్మన్నాము ఎందుకు మీరు ఇదంతా చేయడం లేదు. ప్రభుత్వానికి వచ్చేటటువంటి complaints కు మీరు ఏమి జవాబు చెప్పుతారు అనేటటువంటి విషయం కూడా వారిని అడిగి, ఇది strict గా enforce చేసేదానికి వాళ్ళతో సంప్రతించి వాళ్ళకు తగిన ఉత్తరువులు ఇచ్చి పంపించే దానికిగాను రేపు ఇక్కడ వారియొక్క సమావేశము ఏర్పాటు చేశాము. వారు వస్తారు. అప్పుడు మేము ఇదివరకు fix చేసినటువంటి ధరలకు అమ్మేదానికి ఏర్పాటు చేస్తాము. అం

కాదు. ఏ చిన్న వాళ్ళ నుంచి అయితే ఈ levy తీసుకోవడంలేదో అటువంటి వారిని ఈ retail shops తో link చేసే దానికి కూడా ప్రభుత్వానికి అధికారం ఉన్నది, section 8 క్రింద. దానిని కూడ strict గా అమలు చేయాలని చెప్పాము, ఇప్పుడుచేసే చెడ్డతనం చిన్న వారు చేస్తున్నారు. పెద్ద వారివద్ద 25% తీసుకోవటం వల్ల వారికి నష్టంగా ఉందని చెప్పటం, ఆనష్టాన్ని పూడ్చుకొనటం న్యాయం కాని చిన్న వారిని exempt చేస్తే—ఇటు గవర్నమెంటుకూ ఇవ్వటం లేదు; అటు retail shops కు అమ్మటంలేదు, నిన్న భీమవరం వర్తకులు వచ్చిచెప్పారు. లెవీతీసివేయండి, ఏధరకు అమ్మమంటే ఆధరకు అమ్ముతామని అన్నారు. వారిని కూడ రమ్మన్నాము. ఆ విధంగా చిన్నవారు గవర్నమెంటు చెప్పిన ధరకు అమ్మేట్లుచేసి, స్మాల్ మిల్లర్సును, స్మాల్ మిల్లర్సును ఎవరివద్ద లెవీతీసుకొనుటలేదో అటువంటి వారికి link చేసి వారి ద్వారా అమ్మించటానికి కట్టుదిట్టం చేయటానికి, ప్రయత్నిస్తున్నాము. ఇంతవరకు జరగకుండపోతే కలెక్టర్సు సమావేశం అయిన తరువాత దానిని కూడ strict గా అమలుపరచే ప్రయత్నం చేస్తాము.

పశ్చిమ గోదావరిజిల్లాలో fair price shops, open చేయాలని చెప్పారు అక్కడ నవంబరు డిసెంబరు నెలలలో సరుకు దొరకలేదని, ధరలు విపరీతంగా పెరుగుతున్నవని ఓపెన్ చేశాము. ఇప్పుడు పంట వచ్చింది. రెండవ పంట రావటానికి కూడ సిద్ధముగా ఉన్నది, అది మిగులుజిల్లా. కూడ కొన్ని లక్షల టన్నుల ఉత్పత్తి అయి అక్కడ ఖర్చుకుపోగా మిగిలేజిల్లా అటువంటి జిల్లాలో ప్రతిడిపోలో fair price shops పెట్టమంటే సాధ్యమా? ఆంధ్రప్రదేశ్‌లో అంతటా ఎన్ని fair price shops పెట్టగలం? అది పొల్యూషన్ కాదు. వ్యాపారస్థుల నుంచి కొంత ధాన్యం small retailers కు వచ్చేట్లు చేసి ఆ విధంగా కంట్రోలు చేయగలముగాని ఆ shops ప్రతి ఊరిలో పెట్టాలంటే సాధ్యంగాదు. అంతటితో ప్రభుత్వం ఏమీ చేయదని కాదు ఒక రేటు చెప్పాము. దాని ప్రకారం అమ్ముకుండపోతే, export చేయని వారి నుంచి retail shops కు వచ్చేట్లు న్యాయమైన ధరలకు అమ్మేట్లు చూస్తాము.

శ్యామసుందరరావుగారు చెబుతూ హైదరాబాదులో బియ్యం దొరకటం లేదన్నారు. ఇక్కడ చుట్టుప్రక్కల జిల్లాలలో పెచ్చుగా సన్నబియ్యం—కిచిడీ పాంబలు పండిస్తారు. అక్కుళ్ళు వంటలేదు. కోస్తాజిల్లాల నుంచి అక్కుళ్ళు ఇక్కడకు పెచ్చుగా రావడంలేదు. అందువల్ల మూతక బియ్యానికి కొరతయున్నది. దానికొరకు fair price shops 100 పెట్టాము, అది సక్రమంగా పనిచేస్తున్నవి.

కావలసినంత సరుకు ప్రతిరోజు అందించటానికి ఏర్పాటు చేస్తున్నాము. ఇక్కడ ఉండే wholesalers సహకారంతో ఇంకా 120 షాపు తెరచాము ముతక బియ్యం మాత్రం కిలో 65 న.పై లకు అమ్ముటకు వప్పుకున్నారు. మేలురకం 75 న.పై.లకు అమ్ముటకు వప్పుకున్నారు. 120 షాపు పని చేస్తున్నాయి వాటి పై సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు వారు హైదరాబాదు కలెక్టరువెళ్ళి ప్రతి రోజూ check చేస్తున్నారు. 15 రోజులకు కావలసిన స్టాకు wholesalers వద్ద న్యాయమైన ధరలకు అమ్మేందుకు 15 రోజులకు స్టాకు షుమారు 10 వేల క్వింటల్స్ వరకు పెట్టాము. చిక్కు ఉండదు. అక్కుళ్ళు కావాలంటే దేముడే దిక్కు. ఇక్కడ అక్కుళ్లు లేవు. ఇక్కడ బియ్యం న్యాయమైన ధరకు అమ్మటానికి ఏర్పాటు చేశాము. మిగతా జిల్లాలలో తగు చర్యలు తీసుకొనుటకు కలెక్టరును ఇక్కడకు రమ్మనమన్నాము, వస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని కట్టు దిట్టము చేయడానికి ప్రయత్నం చేస్తుంది

re: the Scarcity of water in the Krishna Delta for Sugarcane and cotton crops.

శ్రీ యమ్. లక్ష్మణస్వామి — అధ్యక్షా, నేను మాట్లాడే విషయం చెరుకు పండించే రైతులకు నీరు సప్లయి కాని సంగతి గురించి ముఖ్యంగా కృష్ణాడెల్టాలో రవిస్ కాలవ, బందరుకాలువ, ఈ రెండు కాలువల క్రింద సాగుదార్ల గురించి మాట్లాడు తాను. 12 మైళ్ళలో బందరుకాలువ మీద కంకిపాడు వద్ద లాకు నిర్మించబడిఉన్నది. ఆ లాకుపైన రైతులకు నీరు సప్లయికావాలంటే బందరుకాలువలో 8'.3క నీరు maintain చేస్తే తప్ప గంగూరు, పెనమలూరు, పోరంకి, గోపాల మొదలైన గ్రామాలకు నీరు సప్లయికాదు. రవిస్ కాలువక్రింద కోమాటిగుంట లాకు మీద 10 అడుగులు నీరు maintain చేస్తే తప్ప వేల్పూరు ఉప్పులూరు తెన్నేరు, కోమటిగుంట అనే గ్రామాలకు నీరు సప్లయికాదు ఇలానీరు maintain చేయకపోవడం వల్ల ప్రజలకువచ్చే ఇబ్బంది వర్ణంచే డెల్టాలో మామూలుగా వరి సాగు జరిగేటప్పుడు కూడ ఆగస్టులో కూడ సాగు కాని పరిస్థితులు ఉంటడం వల్ల వణుకూరు గ్రామంలో ప్రతి సంవత్సరం తెల్లకంకె వేయటం,చాల మంది రైతులు నష్టపడటం జరుగుతోంది. ఇప్పుడు చెరుకు విషయంలో మొత్తం 4500 ఎకరాలు కొత్తగా నాటబడిన పరిస్థితి ఉంటే జనవరిలో 1 వెయ్యి ఎకరాలు మాత్రమే నాటారు. తరువాత ఫిబ్రవరి, మార్చినెలలలో మిగతాది నాటుట జరిగింది, 20 వ

తేదీన నేను వెళ్ళాను. వాకు తెలిసినంతవరకు రెండు మూడువందల ఎ కరాలు నాటు పూర్తి కాకుండ ఉన్నది. ఆ రైతులువచ్చి కంట తడిపెట్టిచెప్పారు — 1 వెయ్యి, 1500, ఖర్చుపెట్టుతున్నామని, ఎప్పుడోనాటితే పచ్చ ఫలితం ఏమిటని వారిదిక్కు ఎవరు ఆలోచిస్తారని, ప్రభుత్వానికి మంత్రిగారికి చెప్పండని వారిబాధ విషాదంగా చెప్పుకొన్నారు, బ్రిటిష్ ప్రభుత్వకాలంలో నీటిసప్లయికి ఇబ్బంది కాకుండ ప్రతి గ్రామానికి మామూళ్ళు అని ఉండేవి. P.W.D. వారికి ఇచ్చే వారు. ఇప్పుడు కొత్తగా మామూళ్ళతోబాటు లంచం ఇవ్వటం వచ్చింది లాకుల మీద నీరు maintain చేయాలంటే 1 రోజుకు వెయ్యి రూపాయలు తీసుకొంటున్నా రని కొంత మంది చెప్పే వార్తలువింటే ఎంత చారుణమైన పరిస్థితులున్నవో మంత్రిగారు అర్థము చేసుకోగలరు. ఇంకొకటి పిలకగాఉన్నది. 1500 ఎకరాలకు నీరు సప్లయి చేయదలిస్తే సకాలంలో సప్లయికాలేదు. అసలు ముష్టం 6 వేల ఎకరాలకు నీరు సప్లయికావాలి. చెరుకునరికేటప్పుడు నీరుకావాలి. అది లేవందు వల్ల చెరుకు తూకం తక్కువ వచ్చింది. ఎకరానికి 6 టన్నులనష్టం; ఆలస్యంగా వేయుటవల్ల ఎకరానికి 10 టన్నులవరకు తక్కువ దిగుబడివచ్చే పరిస్థితి ఉన్నది. నీరు సప్లయి అవుతుందో, లేదో, అనే భయం— ఈ కాలువలు ఎప్పటివరకు ఉంచుతారో, నీరు ఎప్పటివరకు సప్లయిచేస్తారో, మే 6 వరకైనా సప్లయిదేసే పరిస్థితి ఉన్నదా—ముందుగా కాలువలు మూసివేస్తే చెరుకు నష్టంఅవుతుంది అనే భయాందోళనలు వెలిబుచ్చుతున్నారు. ఈ ఇబ్బందులు గమనించి, తప్పకుండ లాకులపైన నీరుసరిగా maintain చేసి సప్లయిచేసే పరిస్థితి మంత్రిగారు గ్యారంటీ ఇవ్వాలని, వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కోరుతున్నాను. మే 6వ తేదీవరకు నీరు ఇప్పించాలి.

వత్తికూడ ఉన్నది. దానికికూడ నీరు సప్లయిచేసే పరిస్థితి గ్యారంటీ ఇవ్వా లని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. నీ. సుబ్బారెడ్డి.— ఈ చెరుకుకు వత్తికి 15 రోజులకొకసారి తడిఇవ్వ బడుతుంది. కృష్ణాడెల్టాలో చెరుకువేసే ప్రదేశాలలో నీరు 15 రోజులకొకసారి వదిలిపెట్టినప్పుడు కొంత ఇబ్బంది కలుగడానికి వీలున్నది. అదికాకుండా చెరుకువేసే పొలాలుగాక చాల పొలాలలో జాస్తిగా లేనిచోటకూడ చెరుకు వేస్తున్నారు. ఇటీవల నేను బెజవాడ వెళ్ళినప్పుడు రైతులు కొంతమంది వాకు చెప్పారు. నేను కొంత సహాయం చేద్దామని ఆఫీసర్సును అడిగితే వారు చెప్పినదేమంటే— ఇదివరకు లేని ఏరియాలోకూడ వేస్తున్నారని, అది రవ్వంత మెరకప్రాంతమని చెప్పారు. అక్కడ

వేయాలంటే 9' దిబ్బకట్టాలి. అందువల్ల నీరు waste అవుతుంది. దానివల్ల ఇవ్వడానికి వీలులేదని చెప్పారు. రెండవపంటకు, పత్తికి, చెరుకుకు, వీటన్నింటికి ప్రభుత్వం allow చేసిన మాగాణిభూములకు నష్టపరిహారం చెల్లించేస్తున్నాము. అందులో ఈ సంవత్సరం నీరు నష్టపరిహారం చెయ్యడం కొంతకష్టంగా ఉన్నది అందువల్ల పి డబ్ల్యు డి ఇరిగేషన్ అధికారులందరికి ఒకవారంరోజులు సర్క్యులర్ ఇవ్వటం జరిగింది ఈ డిస్ట్రిబ్యూషన్ దగ్గరఉండి, సరిగా రైతులకు న్యాయంగా చేయవలసింది అని ఉత్తరువు చేయడమైనది. బ్రిటిష్ ప్రభుత్వంలోవలె లంచం తీసుకొంటున్నారని అన్నారు. లంచం తీసుకొంటున్నారేమోగాని— లంచం ఇచ్చేవారు మనమేననేది మరచిపోవద్దు మనం ఇస్తేతప్ప, ఆఫీసర్స్ తీసుకోరు. మనం ఇవ్వనపుడు ఎవరు లంచం తాకటానికి వీలుఉండదు అందువల్ల మనం మనరైతులను లంచం ఇవ్వనివ్వకుండాచేస్తే చాలా బాగుంటుంది. లంచం ఇవ్వవద్దని మనం రైతులకు చెబితే బాగుంటుంది. లంచం తీసుకొన్నవాడు చెప్పడు; ఇచ్చినవాడు చెప్పడు. ఆటువంటప్పుడు లంచం తీసుకొన్నవారిపైన కేసులు ఎట్లాపెట్టాలి? అందువల్ల మనం— ఎం.ఎల్.ఏలు శ్రద్ధతీసుకొని రైతులు లంచం ఇవ్వకుండాచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మేనెల ఐదవ తేదీవరకు నీరు పైరులకు వదలిపెట్టాలని చెబుతున్నారు. పైన, ఏడుమైళ్ళలో, ఎనిమిది మైళ్ళలోని గ్రామాదులకు— అంటే కొనలోఉన్న రైతులకు నీరు అందాలంటే, ఒక నెలఅయినా కనీసం రిపేర్స్‌కు గాను మెయిన్ కెనాల్స్‌ను తప్పక క్లోజ్‌చేయవలసి ఉన్నది. క్లోజ్ చేయకుండా ఉంటే రిపేర్ చేయకుండాఉంటే వచ్చేపంటకు కొనలోఉన్న రైతులకు— అంటే, బందరుదగ్గర ఉన్న రైతులకు, దూరంగాఉన్న రైతులకు కష్టంగా ఉంటుంది. అందువల్ల రిపేర్ కాలం పూర్తిగా ఉండాలి. మైసూరుకు మనకు "ఏప్రియల్ 15 వరకే" అని ఒక ఎగ్రిమెంటు ఉన్నది. వీలైనంతవరకు మనకు పంటపోకుండా చేయటానికి మైసూరువారికి ప్రాసి నీరు తెప్పించటానికి ప్రయత్నం చేస్తున్నానని మనవిచేస్తున్నాను.

Leave of Absence to Sri B. Hanumantha Rao, M.L.A.

Sri M. V. S. Subba Raju : I beg to move :—

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to Sri B. Hanumantha Rao, M.L.A. as he is away now in America."

Mr. Deputy speaker : Motion moved. (Pause)

Mr. Deputy Speaker: The question is :

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to Sri B. Hanumantha Rao, M.L.A. as he is away now in America."

The motion was adopted.

Presentation of the Report of the Regional Committee on the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1964.

Sri T. Hayagrivachary : Sir, I beg to move:—

"Under Rule 164-K of the Andhra Pradesh Legirlative Assembly Rules, I beg to present the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1964."

Mr. Deputy Speaker: Report presented.

Supplementary Estimates of Expenditure for 1963-64 Demands for Grants for further expenditure in the year 1963-64

Sri K. Brahmananda Reddy:- Sir, I beg to move :—

"That the Government be granted the respective supplementary sums not exceeding the amounts shown in the third column of the Notice paper dated 6th March, 1964, in respect of the following Demands entered in the first column thereof :"

Demand IV - Sales Tax Administration	6,42,000
Demand V – Other Taxes and Duties Administration	18,100
Demand VIII – State Legislature	2,74,800
Demand IX – Heads of State, Ministers and Head Quarters Staff.	13,18,200
Demand X – District Administration and Miscellaneous.	6,48,600
Demand XIV - Central Stores Purchase Department, Weights and Measures etc.	1,42,600

Demand XV - Miscellaneous Departments.	1,36,500
Demand XVII – Education	15,04,800
Demand XVIII - Medical	6,30,000
Demand XIX - Public Health	6,45,600
Demand XX - Agriculture	2,80,100
Demand XXII - Animal Husbandry	5,34,700
Demand XXIV – Industries	200
Demand XXV – Community Development Projects, National Extension Service and Local Development Works	4,11,000
Demand XXVI - Labour And Employment.	43,800
Demand XXIX – Interest on Capital Out Lay on Multi-purpose River Schemes	7,52,000
Demand XXX - Irrigation	2,30,75,100
Demand XXXI – Electricity	42,32,000
Demand XXXII – Public Works	78,41,700
Demand XXXVII - Stationery and Printing	33,81,800
Demand XXXVIII – Forest Department	52,000
Demand XXXIX – Miscellaneous	3,21,100
Demand XL - Municipal Administration	1,83,800
Demand XLI - Other Miscellaneous Contributions and Assignments	24,73,800
Demand XLI. A. Expenditure Connected with the National Emergency, 1962	18,900
Demand XLIV - Capital Outlay on Schemes of Agricultural Improvements and Research	1,00,000
Demand XLIV-A. Capital Outlay on Consumer Co-operatives	16,00,000
Demand XLV - Capital Outlay on Industrial Development	200
Demand XLVI – Capital Outlay on Multi purpose River Schemes	7,11,41,200
Demand XLVII - Capital Outlay on Irrigation	1,10,00,000
Demand XLVIII - Capital Outlay on Electricity Schemes	1,37,00,000

Demand XLIX - Capital Outlay on Public Works	42,02,300
Demand L - Other Works	48 600
Demand LI - Capital Outlay on Forests	5,62,600
Demand LIII-A. Appropriation to the Contingency Fund	2,00,00,000
Demand LIV - Loans and Advances by the State Government	7,65,16,300

Mr. Deputy Speaker:- Motion moved.

DEMAND No. IV—SALES TAX ADMINISTRATION Rs. 6,42,000.

Sri Swarna Vemayya:- I beg to move :-

To reduce the allotment of Rs. 6,42,000 for Sales Tax Administration by Rs. 100/-

For the failure of the Government to collect the Sales Tax in time correctly and promptly in the State as the result of which much loss of revenue is incurred.

Mr. Deputy Speaker :- Cut motion moved

DEMAND No. V — OTHER TAXES AND DUTIES ADMINISTRATION Rs. 18,100

Sri Swarna Vemayya:— I beg to move :

To reduce the allotment of Rs. 18,100 for Other Taxes and Duties Administration by Rs. 100/-

To impress on the Government to convert H. T. into L. T. rates with effect from 1-3-63 the date from which new enhanced tariff rates have come into force, to all the agriculture purposes for which the current is used in the State.

To reduce the allotment of Rs. 18,100 for Other Taxes and Duties Administration by - Rs. 100/

To express dissatisfaction for abnormal delay regarding the payment of loans to the Low and Middle income group

persons who are put to much inconvenience for the timely sanction of the loans.

Mr. Deputy Speaker :— Cut motions moved.

DEMAND No. IX — HEADS OF STATE MINISTERS AND HEAD QUARTERS STAFF — Rs. 13,18,200

Sri S. Vemayya : I beg to move:—

To reduce the allotment of Rs. 13,18,200 for Heads of State Ministers and Head Quarters Staff by Rs. 100/-

For inadequate accommodation in the Courts in the State in general and Nellore District in particular, both for the staff and the public.

To reduce the allotment of Rs 13,18,200 for Heads of State Ministers and Head Quarters Staff by Rs. 100/-

For the failure of the Government te adopt the policy of taking Rs. 500/- p.m. by the Ministers in the State now and cut down the expenditure pertaining to the furniture in the Bunglows of the Ministers and their (buildings) maintenance.

To reduce the allotment of Rs. 13,18,200 for Heads of State Ministers and Head Quarters Staff by Rs 100/-

For the failure of the Government to provincialise the services of Lascars P W.D, Workcharged Establishments in P.W.D., Electricity and Highways Departments in the State.

To reduce the allotment of Rs. 13,18,200 for Heads of State Ministers and Head Quarters Staff by Rs. 100/-

To express dissatisfaction for the "Two-man Committee Report" as it does not solve the problems of pay scales fully nor it has solved the anomalies fully in all the cadres in all the Departments in the State.

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND No. X — DISTRICT ADMINISTRATION AND MISCELLANEOUS Rs. 6,48,600.

Sri S. Vemayya:- I beg to move:—

To reduce the allotment of Rs, 6,48,600 for District Administration and Miscellaneous by Rs. 100/-

For the failure of the Government to solve the problems of the village officers and village servants in the State now.

To reduce the allotment of Rs. 6,48,600 for District Administration and Miscellaneous by Rs. 100/.

To discuss the policy of the Government regarding redtapism, nepotism, favouritism, corruption and other malpractices prevailing in the State.

Mr. Deputy Speaker:— Cut motions moved.

DEMAND No. XIII — POLICE — Rs. 19,600

Sri S. Vemayya:- I beg to move :

To reduce the allotment of Rs. 19,600 for Police by Rs. 100/-

For the failure of the Government to provide houses to the constables in the State, as it is high time to take up the problem seriously.

Mr. Deputy Speaker:- Cut motion moved.

DEMAND No. XV — MISCELLANEOUS DEPARTMENTS Rs. 1,36,500.

Sri S. Vemayya:- I beg to move :

To reduce the allotment of Rs. 1,36,500 for Miscellaneous Departments by Rs. 100/-

For the failure of the Government to safeguard the properties of the temples in the State and its gross negligence to prevent the wasting of the funds of Hindu Religious and Charitable Endowments in the State.

Mr. Deputy Speaker:- Cut motions moved.

DEMAND No. XVIII — MEDICAL — Rs. 6,30,000

Sri S. Vemayya:- I beg to move :

To reduce the allotment of Rs. 6,30,000 for Medical by Rs. 100/-

For the failure of the Government to appoint all available dieticians in the State to man all the village hostels in the State in general and General Hospitals in particular.

Mr. Deputy Speaker:- Cut Motion moved.

DEMAND No XXXI — ELECTRICITY — Rs. 42,32,000

Sri S. Vemayya:- I beg to move :

To reduce the allotment of Rs. 42,32,000 for Electricity by Rs. 100/-

For the abnormal raise of Electricity rates in the state from 1-3-63, as the result of which the Agriculturists are put to much hardship and inconvenience, to pay the New Tariff rates and urge on Government to change the old rates and give L. T. charge instead of H.T. charges who opt for the charge.

Mr. Deputy Speaker:- Cut motion moved.

DEMAND No. LIII-A — APPROPRIATION TO THE CONTINGENCY FUND Rs. 2,00,00,000

Sri S. Vemayya:- I beg to move :—

To reduce the allotment of Rs 2,00,00,000 for Appropriation to the Contingency Fund by Rs. 100/-

For the failure of the Government to regularise and conform with fixation of the salaries of the Personnel working in the state whose salaries are met from the contingencies.

Mr. Deputy Speaker:- Cut motion moved.

DEMAND No. LIV — LOANS AND ADVANCES BY THE STATE GOVERNMENT-Rs. 7,65,16,300

Sri S. Vemayya:- I beg to move :—

To reduce the allotment of Rs. 7,65,16,300 for Loans and Advances By the state Government by Rs. 100/-

To discuss the policy of the Government pertaining for sanction of the Funds to Hand pounding of Rice etc., as the result of which the purpose which the grants and loans are intended for have not been fulfilled.

To reduce the allotment of Rs. 7,65,16,300 for Loans and Advances by the State Government by Rs. 100/-

For the failure of the Government to allot more Funds under Minor Irrigation Works in the state in general and to the Drought affected areas in particular.

To reduce the allotment of Rs. 7,65,16,300 for Loans and Advances by the State Government by Rs. 100/-

For the abnormal delay of the Government to sanction the loan scholarships in the state.

To reduce the allotment of Rs. 7,65,16,300 for Loans and Advance by the state Government by Rs. 100/-

For the failure of the Government to take adequate steps for the rehabilitation of the Families of the displaced gold-smiths in the state, as the result of which starvation deaths are occurring in the state.

To reduce the allotment of Rs. 7,65,16,300 for Loans and Advance by the State Government by Rs. 100/-

For the failure of the Government to distribute Fertilisers to the ryots adequately at the cheaper rates, as the result of which the ryots are forced to purchase the Fertilisers in black Market

To reduce the allotment of Rs. 7,65,16,300 for Loans and Advance by the State Government by Rs. 100/-

To discuss the policy of the Government pertaining to the sanction of the subsidiary wells to big landlords, overlooking the needs of the poor ryots, in the state now.

Mr. Deputy Speaker:– Cut motions moved.

శ్రీ పాటిలాల గోపాలకృష్ణయ్య:– అధ్యక్షా, నిన్న మేంటరీ డిమాండ్స్ ప్రవేశపెట్టడం జరిగింది. మళ్ళీ మనం జరుగుతున్న సంవత్సరంగురించి ప్రవేశపెట్టవలసిన పరిస్థితి వచ్చింది. నిన్న మొక్కుబడిగా చేయటం, తూతూ మంత్రంగా నిర్వహించడం విషయంలో మేము అంతా మొగ్గుచూపాము; కేవలం ఇది ఉండదు అని అన్నారు. నెక్ష్ట్ ఇయర్ ఉంది. అదికాదు సమస్య మన కాన్స్టిట్యూషన్‌లో ప్రొవిజన్స్

ప్రకారంగా లెజిస్లేచర్ సెక్రటేరియట్ స్పీకర్‌గారి యాజమాన్యంక్రింద ఇండిపెండెంట్‌గా ఉండాలని మేము చాలా రోజులనుండి అడిగాము ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు కాళేశ్వరరావుగారు ఆ విషయంలో కృషిచేశారు. ప్రభుత్వం తిరిగి ఆ విషయం ఆలోచించి, వెంటనే లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ను సెపరేట్‌గా ఏర్పాటు చేయటం అవసరమని మనవిచేస్తున్నాను. ఆలమూర్ వంతెనదగ్గర జరిగిన ప్రమాదంగురించి యీ శాసనసభ సమావేశము ముగిసేలోగానే రిపోర్టు చెప్పిస్తామన్నారు. ఆలమూరువంతెన విషయంలో చాలా దారుణమైనకాండ జరిగింది. దాని విషయంలో వెంటనే ఎంక్వయిరీ చేస్తామన్నారు. ఎవరిని కమిటీలలో వేశారో తెలియదు. అక్కడ ప్రమాదం జరగటానికి కారణం ఏమిటంటే— అక్కడ ఉన్నటువంటి లాంచింగ్ గర్డర్స్‌ను వేయటంలో లెగ్గులక్రింద అమర్చిన ట్రాయల్ సహాయంతో ముందు స్థంభంమీదకు హాండ్ ఊంచ్ సహాయంతో జరుపబడుతుంది, ఈ పద్ధతి 12 స్పాన్‌లవరకు అమలుజరిపారు కాని ఇప్పుడు మాత్రం ఆ పద్ధతి దీనిలో అమలుజరపలేదు. ఇంతేకాకుండా దానికి వాటర్ టయిట్‌గా డిపార్టుమెంట్స్ పెట్టాల్సిన అవసరంఉంది. ఆవిధంగా వాటర్ టయిట్‌గా చేయవలసిన వాటితో చేయకుండా ఉన్నందువల్ల అదికూడ నష్టం జరిగింది. అక్కడ వాటర్ నింపే టాంక్‌లు ఉన్నవి. దానికి సంబంధించిన ఇంజన్స్ చెడిపోయి, అది గోతమీతో పూడుకుపోయింది. ఇంతవరకుకూడ దానిని తీయలేదు. దీనికి జవాబుదారీ అక్కడ ఉన్న రెసిడెన్షియల్ ఇంజనీర్ అని, వారు ఏమీ శ్రద్ధతీసుకోకుండా ఉన్నందువల్ల అక్కడ కూలింగ్ ఎఫెక్ట్ కాకుండా ఉన్నందువల్ల యీ హీట్ వున్నప్పుడు వచ్చే టటువంటి ఈజీరిన్నింగ్ లేకుండా ఉండటంవల్ల ఆ ప్రమాదం జరిగింది. అందువల్ల ఇంతమంది చనిపోవటం జరిగింది. ఆ ప్రమాదం జరగటానికి ఎవరూ జవాబుదారీ కాదు; ఏదో దైవదత్తంగా జరిగింది అని అనుకోరాదు చాలా పొరపాటు. అది నిర్లక్ష్యంవల్ల జరిగింది. ఆ ఎంక్వయిరీ చేసేవారు యీ విషయం కూడ విచారించాలి. ఆ ఎంక్వయిరీ కమిటీలో నాన్-అఫిషియల్‌ను వేస్తామన్నారు. ఎవరిని వేస్తారు? దానినికూడ చెప్పమని కోరుతున్నాను. ఇంగ్లీషుభాషను ఇంకా కొన్నాళ్ల పాటు ఉంచటంకోసం మొన్న శాసననిభలో ఒకబిల్లు ప్రతిపాదించారు ఇప్పుడున్న పరిస్థితిలో ఇంగ్లీషుభాష ఊరవేసివదర తీసుకురావడంలేదు. అయితే మనకు స్వరాజ్యంవచ్చి 15 సంవత్సరాలైనప్పటికి, వ్యవహారభాష వచ్చి 12 సంవత్సరాలైనప్పటికి ఇంతవరకు మొదటు రాజభాషగా, అధికారభాషగా చేయ్యడం తీసుకురాకపోవటం దురదృష్టకరమని, అభివృద్ధి ఉద్యమానికి, ప్రజాస్వామ్యానికి ప్రజాస్వామ్య విలువలకు ఆటంకమని నేను చెబుతున్నాను. తొందరను అధికారభాషగా నిర్ణయించడంవలన తొందరపడకూడదని అది ఎందుకు నిర్ణయించరాదని ప్రశ్నిస్తున్నాను. అందులో అధికారభాషగా మొదట సంస్థ ప్రణాళికలలో నిర్వహణ

బడటంలేదని తెలుస్తున్నది. అది విచారణచేయాలి. కనుక బిల్లులో జరుగుతున్న దానిని ప్రాతిపదికగా తీసుకొంటే, ఇక ఇది జరగదు అనే నిర్ణయానికి రావలసి వస్తుంది. సైప్రైటర్స్ విషయం రెండు నెలలలో చెబుతామన్నారు. ఇప్పుడు దానినిగురించి నేను మాట్లాడదలచుకోలేదు. రెండు నెలల తర్వాత అడుగుతాను. పదబంధపారిజాతం కొన్నివచ్చినవి బాగానే ఉన్నవి. When there is a will there is a way. విల్ మనకు ఎప్పుడైతే మిస్సింగో, వే మనకు అగుపడదు. విల్ ఉంది అంటున్నాము కాని అది అమలు జరగటంలేదు.

తెలుగును వెంటనే అధికారభాషగా నిర్ణయించండి. తర్వాత దానికి అవసరమైనవన్నీ పదుగెత్తుకు వస్తాయని మనవిచేస్తున్నాను. రిఫార్మ్స్ కమిటీ విషయం చెప్పారు. ఈ రిఫార్మ్స్ విషయంలో సెక్రటేరియట్, డైరక్టరేట్ విభాగంలో సెక్రటేరియట్‌తో బాటుగా డైరక్టరేట్ లింక్ చేసి వ్యవహారం చేయవలసిన అవసరం ఉంది; అని నేను ఇదివరకే చెప్పాను. దానిలో సూచన ప్రాయంగా మాత్రం ఉన్నతన్ కమిటి అంగీకరించింది. దానిని యింతవరకు అమలు జరుపలేదు. రెండు సెక్షన్‌లలో కొద్దిగా అమలుజరుపుతున్నందుకు నేను అభినందిస్తున్నాను. Public works Department, Social Welfare Department లో చేస్తున్నారు. ఇది చూసినతరువాత చూస్తాముఅని చెప్పవచ్చు. ఇది అయ్యేదికాదు చూసిన తరువాత చేస్తాము అంటే ఎన్నటికీ తేలదు. Overlaping work తగ్గిపోతుంది చాకిరి తగ్గిపోతుంది. ఆ రెండు డిపార్టుమెంటులలో చూస్తే ఎంత quick గా జరుగుతోందో బోధపడుతుంది. ఆ అనుభవాన్ని తీసుకొని వెంటనే Secretariat తో Directorate ను attach చేసి, administration policy wings, రెండు నడిచేటట్లయితే execution చాల హాయిగా జరుగుతుంది కనుక అది చేయాలని చెపుతున్నాను దానికి ఒక కమిటీని వేస్తాము అన్నారు చాల సంతోషం. దానిలో non-officials ను, అనుభవం ఉన్నవారిని వేయమని కోరుతున్నాను. దీనినిగురించి ముఖ్యమంత్రిగారు తీవ్రంగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. ఇంకొక కమిటీ వేస్తాము అనిచెప్పారు. Planning మీద assessment ఏవిధంగా ఉన్నదీ విచారిస్తామని చెప్పారు. ఈ రెండింటిని కలిపి ఆలోచించవచ్చునని నేను అనుకుంటున్నాను. Mysore State Planning మీద Economy and Research Committee అని వేశారు. క్రమంగా పరిపాలనా విధానం ఎలామారాలో, ఏ ఏ ఖర్చులు తగ్గించాలో, Planning లో ఏమినష్టం వచ్చిందో ఆ రాష్ట్రాలా రిపోర్టు ఫలితంగా వచ్చిన పరిస్థితులన్నీ చూసి ఏమిమార్పులో అది తప్పకుండా చేసేటందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని చెపుతున్నాను. రెండు కమిటీలు వేస్తాము అనేటట్లయితే చాకేమీ అభ్యంతరం లేదుగాని ఈ రెం

డింటిని సమన్వయపరచడానికి వీలుఉన్నది. అది retrenchment కు మాత్రం కమిటి కాకూడదు. Reforms Committee కావాలి, ఏమైనా Assessmentలో నడుస్తున్న నష్టాలను సరిచేసుకోవాలని నేను చెపుతున్నాను. దానిలో opposition లో నుంచి కూడ non-officials ను తీసుకోవాలని చెపుతున్నాను. Consultative Committees సంగతి ఆలోచిస్తాము అనిచెప్పారు పార్లమెంటులో ప్రతి మినిస్ట్రీకికూడ Consultative Committee ఉన్నది నిన్న ఈ విషయం మాట్లాడుతూ ఆంథోనిరెడ్డిగారు కూడ చాల ఒత్తిడిచేసి చెప్పారు Consultative Committee ఉన్నందువల్ల ఆ subjects అన్నీకూడ చాల thorough గా వాళ్ళ ముందుకువస్తాయి. అన్ని departments attend అవుతాయి Officials మాత్రం membersఉండరు. ఒక్కొక్కConsultative Committeeకి ఒక్కొక్క set of Assembly members ఉంటారు. ఇవి పరిశీలనచేస్తూ ఉండేటప్పుడు కొంత tone up చేయడానికిగాను, ఉన్నటువంటి పరిస్థితిలో public opinion కూడ తీసుకోడానికి, గవర్నమెంటు ఏవిధంగా నడుస్తున్నదో వీళ్ళకు తెలిసినందువల్ల ఆ యిబ్బందులలో ఉన్నటువంటి వెసులుబాట్లుకూడ అర్థంచేసుకోడానికి వీలుఅవుతుంది కనుక ఆ విధంగా చేయాలి. Administrative reports లో చాల అన్యాయం జరిగింది. మనప్రభుత్వం 16కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్న time లో, ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన మొదట్లో అన్ని departments కు కూడ administrative reports ఉండేవి. ఇవ్వాళ మనం సంవత్సరానికి రు 186కోట్ల పైచిల్లర ఖర్చుచేస్తున్నాము. ఏ ఏ department ఏమేమి ఖర్చుచేస్తున్నది, ఏమి జరుగుతున్నది ఆ విషయాలు తెలుసుకోలేనటువంటి స్థితిలో అంధకారంలో మనం ఉన్నాము. Economic bureau యిచ్చేదికూడ emergency పేరున రద్దుచేశారు. దీనివల్ల శాసనసభన, ప్రజలను అంధకారంలో ఉంచినట్లు అవుతున్నది ఇది తప్పు. Administration report అని సంవత్సరానికి ఒకటి యిస్తున్నారుగదా, అది సరిపోదా అంటారు. దానిలో details ఏమీలేవు. అది ఎందుకుచేస్తున్నారో తెలియడంలేదు ఎటూ చేయడానికి ఒప్పుకున్నారుకనుక exhaustive administration reports వచ్చినప్పుడు— Government running లో ఉండే చిక్కులను, చేసిన ప్రయోజనాలను ప్రజలు అర్థంచేసుకొనే పరిస్థితి ఉంటుంది. కనుక ప్రతి department యొక్క administration report విధిగా publish చేయాలని చెపుతున్నాను. పొట్టి శ్రీరాములుగారివల్ల మనం ఆంధ్రరాష్ట్రం సంపాదించాము అని అందరికి తెలుసు. కాని ఆ మహానుభావుణ్ణి తలచుకొనే అవకాశం లేకుండాచేయడం అంతకన్న దుర్దృష్టంలేదు. కర్నూలులో ఆంధ్ర శాసనసభలో ఆయన పటము ఉండేది. ఇప్పుడు అది పైకితెచ్చడం చాల అన్యాయం. ఆయనను మరచిపోతే ఆంధ్రరాష్ట్రమువే

మర్చిపోకూడదు. శాసనసభ hall లోనే ఆయన ఫోటో పెట్టవలసిన అవసరం ఉన్నదని, అది ఆలోచించమని కోరుతున్నాను. ఇదివరకు గవర్నమెంటు ఒకరోజు శెలవు యిచ్చినది ఇప్పుడు అది ఎందువల్ల రద్దుచేశారో తెలియదు దానిని restore చేయాలని చెపుతున్నాను. Railway zone కు సంబంధించి ఒకసంగతి చెప్పాల్సిన అవసరం ఉన్నది. సికింద్రాబాద్ headquarters గా Railway zone ప్రారంభించాలని మనం అందోళన చేస్తున్నాము. స్వర్ణసింగ్ గారు చెప్పినప్పుడు వచ్చేయొనానుకున్నాము కాని యిప్పుడు పరిస్థితి మారింది అంటే - Hyderabad headquarters గా కాకుండా Hubli headquarters గా చేసేప్రయత్నం జరుగుతున్నట్లుగా సూచన వస్తున్నది అది నేను confirmed గా చెప్పడంన్యాయం కాదు మనం యిప్పుడు హెచ్చరిక వహించకపోయినట్లయితే చాలనష్టం వస్తుంది మాబ్లి చాలా చిన్నగ్రామం. మూడుమూలగ్రామం. ఒకప్రక్కన ఉన్న గ్రామం అక్కడనుంచి తీసుకువస్తే దానికి location కు కావలసిన centres సరిలేవు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి బ్రహ్మాండవళకు న్యాయంగా వస్తుంది. అక్కడి బళ్ళారికి double line వేస్తున్నారు. ఈ పరిస్థితులన్నీ ఆలోచించుకొని మనం కూడ బందరునుంచి బెజవాడవరకు double line కొరకు అందోళన చేయాలి. సికింద్రాబాద్ headquarters గా యిది నచ్చేందుకు ఆలోచన చేయాలి. ఒకవేళ జేనటువంటి పరిస్థితి ఉన్నట్లయితే ప్రస్తుతం అసలడ్డమైనా మంచిది. ఇంతకంటే పోయే పరిస్థితిలో మాత్రం మనం జాగ్రత్తపడవలసిన అవసరం ఉన్నదని చెపుతున్నాను. Atomic Power Station గురించి చెప్పారు. Electricity కోసం future programme వేయడంలో నష్టపడుతున్నాము. సి. సుబ్రహ్మణ్యంగారు యింత ధీమాగా మాట్లాడడానికి ఆత్మవిశ్వాసం ఆయనకు ఎక్కడనుంచి వచ్చినది అంటే అన్నింటిమీదకన్న Madras లో ఉండగా, electricity మీద concentrate చేశాడు, Electricity మీద concentrate చేసిన ఫలితం natural గా వచ్చినటువంటివి, historical గా వచ్చినవి, తమకు ఉన్నటువంటి దూరదృష్టిప్రభావం యివన్నీ కలిసి Madras State Electricity లో చాల ఉన్నతంగా ఉండగలిగింది. ఇప్పటినుంచి atomic energy మన Stateలో లేకపోయినట్లయితే Power కు చాల యిబ్బంది పడవలసినవస్తుంది. అది నచ్చేవిషయం యింకా తేల లేదని చెప్పారు. అంతవరకు అట్లాగే ఉన్నది. ఆవిషయం పూర్తిగా ప్రయత్నం చేయాలని చెపుతున్నాను. గవర్నమెంటుకు ఉన్నటువంటి రెకార్డులు వీటిని ఆఫ్ యిసెస్ లోనివాటిని ఎక్కడ రెకార్డ్ కూడ time కు కాథు. ఆ రెకార్డులు వచ్చేవన్నీ వారా నాకో, నెలకో, రెండు నెలలకో వస్తాయి. Statutory documents గా file లో ఉండవలసినవాటిని immediate reference కు ఎక్కడ రెకార్డ్ కూడ

పని. రానట్లు ఉన్నది Press reorgnization కావాలి. గెజిట్సు సరిగా రావాలి. దానికోసం ప్రభుత్వం ఏమిచర్య తీసుకుంటుంది? Postal వాళ్ళు ఎటూ withheld చేస్తారు అని next week వేసి అది తట్టుకుంటున్నారు. అదితప్పు. ఏవారం అచ్చుఅయింది ఆ తారీఖునే post చేసి గెజిట్సు వెంటనే వచ్చేటట్లు చూడండి District Gazetteers అని వేస్తున్నారు. District Gazetteers 6 సంవత్సరాలనుంచి చూస్తున్నాము. ప్రతి సంవత్సరంకూడ దానిలో ఖర్చుతగ్గిపోతున్నది మేము పుస్తకాలు వస్తున్నాయి అనుకుంటున్నాము. కాని యింతవరకు ఒక report కూడ పూర్తికాలేదు Experts అంతాఉన్నారు వాళ్ళ contribution ఏమైపోతున్నదో తెలియడంలేదు. అక్కడ ఉన్నటువంటి Director lathargy గా ఉన్నట్లు ఉన్నది. ఆయన తెలివిగలవాడు అవునోకాదో నేను చెప్పనుగాని పని మాత్రం ఏమీ జరుగుతున్నట్లులేదు. ఆయనను తొలగించడమో ఏదో చేయాల్సినటువంటి అవసరం ఉన్నది. ఇతర states —మద్రాసు, ఒరిస్సా, కేరళరాష్ట్రాలు గెజిటీర్స్ అన్నీ publish చేశాయి. అందువల్ల దానిని reorganise చేసి up-to-date గా ఉండేపద్ధతిలో చేయాల్సిన అవసరం ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రాజకీయ చరిత్ర—బహుశా బ్రహ్మానందరెడ్డిగారికి కూడ వ్యక్తిగతంగా interest ఉండవచ్చు. Guntur District చరిత్రకోసం Joint Secretary గా ఉన్నప్పుడు జిల్లా కాంగ్రెసు కమిటి తరపున నేను 6 నెలలు ఆంధ్రపత్రిక ఆఫీసులో కూర్చుని పెద్ద report తీసుకువచ్చి యిచ్చాము. ఆ cuttings అన్నీ తీసుకువచ్చి యిచ్చాము. ఆ చరిత్ర మళ్ళీ దొరకడం సాధ్యంకాదు. మాపేర్లు ఉన్నాయా లేవా అని కాదు. అనాడు మహాత్యాగాలు చేసినటువంటి వ్యక్తులపేర్లు, ఆ ఉద్ఘాటనలు, ఆ ఉత్సాహం అదంతా దానిలో రాకపోయినట్లయితే నిజమైన ప్రతిబింబం కాదు. అందుకోసం ఆ records అవన్నీ తెప్పించిప్రాసేటట్లు చేయండి ఊరికే ఎదో చరిత్ర ప్రాశాము అంటే న్యాయంకాదని చెపుతున్నాను. Publicity department ఉన్నది ఆలోచించుకున్నట్లయితే Publicity department అచ్చువేసిన పుస్తకాలన్నీ దేశంలోకి వస్తున్నట్లు అవుపడదు ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ పుస్తకం అచ్చుఅవుతున్నా కాపీలు రావడంలేదు. 25వేల కాపీలు వస్తున్నాయి అన్నారు. Circulation చాల సంతోషంగానే ఉన్నది కాని 10వేల కాపీలుమాత్రమే తీసుకొని మిగతా ఉన్నడబ్బు, కాగితం అవన్నీ మరోదారివ పోతున్నది. ఈ విధంగా చాల జరుగుతున్నది. రెండవది films వేస్తాము అవి డబ్బు తీసుకొన్నారు. డబ్బు misappropriate అయిపోయింది. ఆడబ్బు ఎవరు తీసుకుపోయారో అర్థంకాలేదు. ఇది ఎంతవరకు పోయిందంటే Treasury Branch వాళ్ళువచ్చి ఈ accounts లో తప్పులు ఉన్నాయని చెప్పి look-up చేయడం seal చేయడంవరకు పోయింది.

నాకు తెలిసినంతవరకు official గా 45వేల రూపాయలు పోయింది. కాని లెక్క లన్నీ తీసేటట్లయితే 2,50,000 రూపాయలవరకుకూడ డబ్బు లేకుండాపోయింది. అంతేకాదు మూడు సంవత్సరాలనుంచి అసలు account ఉన్నదా అని అడుగుతున్నాను ఒక్క account లేదు. Draw చేయడం డబ్బు తీసుకోవడం తప్పితే accounts లేవు వెంటనే దానిని పరిశీలన చేయాలి. అందులో ఎంతడబ్బు యిస్తున్నాము. Advertisements యిచ్చేటప్పుడు చిన్నచిన్న పత్రికలకు advertisement వస్తున్నది. Andhra Patrika Weekly, Andhra Prabha Weekly గాని, లక్ష circulation ఉన్నటువంటివాటికి యివ్వకపోవడం—ఇది అభిమానమా, దురభిమానమా ఏమిటి కారణం అని అడుగుతున్నాను. అడిగితేకూడ reject చేశారు. ఆపత్రిక తరపున మాట్లాడాలని నా ఉద్దేశ్యంకాదు. మీ criteria ఎటువంటిది అని చెప్పడానికి నేను యిది తీసుకువస్తున్నాను. చిన్న పత్రికలకు Court advertisement యిస్తే వాదికి వెడుతుంది, ప్రతివాదికి వెడుతుంది. లేకపోతే ప్లీడర్‌కు వెడుతుంది. పత్రికే దొరకదు. 500, 800, 1000 రూపాయలవరకు యిచ్చిన పత్రికలు ఉన్నాయి. పత్రికలడబ్బు ఈవిధంగా దుర్వినియోగం చేయడం బ్రహ్మానందరెడ్డిగారికి కూడ యిష్టంలేదు. నాకుతెలుసు ప్రత్యేకంగా అభిమానంతో చేసినదికాదు. ఆఫీసులలో జరుగుతున్న పొరపాట్లు దిద్దవలసిన అవసరం ఉన్నది. అది ఆలోచించాలని చెపుతున్నాను.

తరువాత, అధికారులు ప్రచారం చేయడానికి టూర్స్‌చేస్తున్నారు. చిక్కు ఎక్కడ వస్తున్నదంటే—ఎంత పెద్దఆఫీసర్ అయితే అంతగా యిది ప్రదర్శించినట్లు కనబడుతున్నది మీకు ఒక ఉదాహరణ చెబుతాను. రెవిన్యూబోర్డు మెంబరు రాజుగారు ఎందువల్ల ఒకనెలలో మూడుసార్లు East Godavari వెళ్ళవలసివచ్చిందీ అని అడుగుతున్నాను. 11-2-64 నుండి లెక్కచేసుకుంటే 14న వెళ్ళారు. తర్వాత 20న వెళ్ళారు. తర్వాత వైజాగ్ 27న వెళ్ళారు. ఎందుకని ఆలోచిస్తే—అక్కడ కోరంగి ప్రాపెర్టుపున్నది. కొయిలెండ్‌లో ఆయనకు భూములున్నవి తమ బంధువుల భూములున్నవి. ఆయన వచ్చేంతవరకు ఆ ప్రాపెర్టుక్రింద ఒక్క నీటిచుక్క రాకపోవడానికి కారణమేమిటి, నేనది మాముఖ్యమంత్రిగారికి యిచ్చాను వారి విచారణలో వుండవచ్చు. అందువల్ల ఆ వివరాలలోకి వెళ్ళడం లేదు. బంధువులయిళ్లు, తమయిళ్లు అద్దెలకుయివ్వడం, తాము ప్రభుత్వపు యిళ్లలో వుండడం జరుగుతున్నది. మనకు విశాఖపట్నంలో అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఎక్కడ వున్నదో, వస్తితిలో వున్నదో చూడండి. తమయిళ్ళు అద్దెలకు యిస్తున్నాము, తమ బంధువులను ఆఫీసర్సుగా తీసుకుంటున్నారు. ఇటువంటి పనులవల్ల ప్రభుత్వం నష్టంపోతుంది. Clear and efficient administration కావా

లంచే వాటిని తాము open చేయకుండా వారిని నిలవేసి అడగాలి. ప్రభుత్వం యింకొక్క మంచిపని చేసింది. గెజిటెడ్ ఆఫీసర్సుకు స్వంతయిళ్ళువుంచే, గవర్న మెంటు యిళ్ళలోవుంచే వాటిని ఖాళీచేసి స్వంతయిళ్లలోకి వెళ్ళిపొమ్మన్నారు. ధైర్యంగా దానిని చేసినందుకు అభినందిస్తున్నాను ఆ పద్ధతినే అన్నిచోట్ల అమలు జరపవలసిందిగా కోరుతున్నాను.

నాలుగవ యూనివర్సిటీ ఈ సమయానికి వచ్చివుండవలసింది. ఎందుకు రాలేదు? Drop చేశామని విద్యామంత్రిగారు మొన్నచెబితే వీరికి బాధకలిగింది. 4th University అంటే అగ్రికల్చర్ యూనివర్సిటీ అని నా అభిప్రాయం కాదు. అకెడమిక్ యూనివర్సిటీ గుంటూరు ప్రాంతానికి కేంద్రంగా వున్నది. అక్కడ పెట్టాలని దేశముఖ్ వంటి పెద్దలు సిఫార్సుచేశారు. వి.యస్. కృష్ణగారు కూడా, వైస్ ఛాన్సలరుగా వున్నప్పుడు వస్తే అక్కడికే రావాలి అన్నారు. అయితే ఫెడరల్ యూనివర్సిటీయా అనే ఆలోచన వచ్చింది. ఫెడరల్ యూనివర్సిటీ తీసుకు వస్తే నాకు అభ్యంతరంలేదు. ఫెడరల్ యూనివర్సిటీగా ఉస్మానియా యూనివర్సిటీని చేసి, ఈ యూనివర్సిటీలో భాగంగా కాకతీయ యూనివర్సిటీని పెట్టి, రెసిడెన్షియల్ యూనివర్సిటీ కావాలంటే గుంటూరులో యూనివర్సిటీ పెట్టమనండి. ఆవిషయంలో పైరుధ్యంలేదు. నాగార్జునసాగర్‌లో buildings వస్తాయి అంటున్నాడు. 12 సంవత్సరాలవరకు లేవు. అప్పటికి చాలా ఆలస్యం అయిపోతుంది. పెట్టాలంటే, అక్కడొక యింజనీరింగు, మెకానికల్ యూనివర్సిటీ పెట్టవచ్చును. ఎందువలన నాల్గవ యూనివర్సిటీ తీసుకురాలేదని నేను అడుగుతున్నాను.

మద్రాసునుండి మనం వచ్చినతర్వాత ఆలావాదేవీల పరిష్కారంగూర్చి ఎందుకు ఆలోచించడంలేదో అర్థంకావడంలేదు. 12 సంవత్సరాలనుండి ఆ ఎసెట్సు, లయబిలిటీస్ అలాగేవుంచే ఏమైపోతుంది? దానినిగూర్చి ప్రభుత్వం వెంటనే ఆలోచించాలి.

రెవిన్యూబోర్డు గూర్చి నేను యిదివరకే చెప్పాను. ప్రభుత్వం చేసేవాటిని అడ్డంకొట్టడంతప్ప యింకేమీలేదు, ఏదయినా ఒక ప్రోగ్రెసివ్ ఐడియావుంచే, దానిని పడనివ్వరు. ఉదాహరణకు బావుల సబ్సిడీ విషయంవుంది. 10 ఎకరాలపైన వున్నవారికి యివ్వకూడదు అనుకుంచే రెవిన్యూబోర్డు దీనిపై ఖర్చులురాపు తీసెయ్యమన్నారు. భువనేశ్వర్ తీర్థస్థానంగాని, కరాచీ ఫండ్ మెంటల్స్‌గాని ఎప్పుడైనా కాస్త అమలుజరపడానికి ప్రయత్నిద్దాం అనుకుంచే అందుకు యెంతో అడ్డంగా వుంటున్నది. పాపు చేయడంలేదని అనడంలేదు. ఇది wheel within wheelగా అల్లుకుపోయున్నది. ఇప్పుడు మనకు ఒకటికాదు మూడు సెక్రటేరియెట్సు

వున్నాయి. ఒకటి చీఫ్‌మినిష్టర్ హెడ్‌గా వున్నది. రెండు ప్లానింగ్ సిక్రెటరీ హెడ్‌గా వున్నది అలాగే రెవిన్యూబోర్డు మరో సెక్రెటేరియట్‌గా వున్నది. ఇది elected Cabinet అయితే అది unelected Cabinet గా వున్నది. ఈ పరిస్థితి మారాలి. కావాలంటే ట్రిబ్యునల్స్ తీసుకోవచ్చు రాజ్యాంగ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ వేశాము మధూ-- అనే అయిన బడ్జెట్‌పై రిపోర్టు యిచ్చారు. ఇది పూర్తిగా పోవాలి అన్నారు. సెంట్రల్ గవర్నమెంటు ఏమి చేస్తున్నది? ఈ విషయంపై మనరాష్ట్రం కూడా ఆలోచించవలసి వున్నది.

కరప్షన్ బ్రాంచికి సంబంధించి ఒక non official గాని ఒ judge గాని వేసినందువల్ల సరిగా నిర్వహింపబడుతుందా, లేదా అనేవిషయంలో నేను ఒప్పుకుంటాను. ఇప్పుడు continue గా ఒకేమనిషి వుండడు. మార్చడానికి ఒకేమనిషికి అధికారమున్నది. ముఖ్యమైన విషయం ఒక యింటిగ్రేటెడ్ పర్సనాలిటీ ఆర్గనైజేషన్ లేకపోయినట్లయితే ఎన్నిచేసినా లాభంలేదనే విషయంలో బ్రహ్మానంద రెడ్డిగారితో ఏకీభవిస్తున్నాను. అయితే యింటిగ్రేటెడ్ పర్సనాలిటీ ఎవరు, ఎవరిలో తప్పులు లేవు అనుకుంటే తక్కువ తప్పులున్నవారినే వెతుక్కుంటాం. ఆ విషయంలో నేను నిరుత్సాహపడదలచుకోలేదు ఈ దేశంలో యింకా పవిత్రమూర్తులు వున్నారు. వారివలన దేశం నడుస్తున్నది. కనుక ఆ విషయంలో ఆ దృష్టితో ఆలోచించవలసిందిగా మనవిజేస్తున్నాను.

ఇంక, R. T. C. ఎవరిదో నాకు అర్థంకావడంలేదు. అది యిండస్ట్రీస్ డిపార్టుమెంటులోదో, లేబర్ డిపార్టుమెంటులోదో, శాసనసభముందుకు ఎప్పుడూ చర్చకురాదు 15 వేల రూపాయలతో ఆంధ్రలో ఖర్చుచేస్తున్నామనికూడా ఉన్నది. అటానమస్ బడ్జెటు, కార్పొరేషన్స్ విషయాలు డిస్కస్ చేస్తున్నాం. ఉదాహరణకు మైనింగ్ కార్పొరేషన్, యిండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఇది ఎవరిదో, ఏ డిపార్టుమెంటుక్రింద చర్చకు వస్తుందో గత రెండుసంవత్సరాలుగా చూసినా తెలీడంలేదు. ఈమధ్య ప్రభుత్వం ఒకనిర్ణయం తీసుకోడం, దానిపై సుప్రీంకోర్టుకు వెళ్ళడం, వారు గవర్నమెంటు interfere అయిందనడం జరిగింది. అయితే సుప్రీంకోర్టు నేషనలైజేషన్‌కి వ్యతిరేకమనే ఒక ధోరణి తీసుకువస్తున్నారు. కొన్ని టెక్నికల్ పాయింట్సులో తప్ప మేజర్ యిస్యూపై, నేషనలైజేషన్‌ను అబోజ్ చేసినట్లులేదు, దానిని సరిచేసుకోవాలి. నేషనలైజేషన్ కావాలి. కాని అది ఆచరణలో ఏవిధంగా ఆమలుజరుగుతున్నదో ఒక్కసారి చూడండి. మేము

వెళ్లినప్పుడు మీరేగదా వెయ్యమన్నారు అని అడుగుతున్నారు ప్రజలు ఒక ఫీలా సఫీ, విశ్వాసం వున్నదికాబట్టి వారితో పోట్లాడుతున్నాం. ఇందులో లోటు పాట్లన్నీ సరిచేసుకోవాలి. స్వరాజ్యం ఉద్యమంలో ఇంగ్లీషువాడు రావడానికి పిల్లేదని ఎట్లా పోట్లాడామో ఆలాగే యిప్పుడు బ్యురోక్రసీ రాకుండా చూడాలి. పరిపాలన efficient గా జరిగడానికి ఆలోచించాలి ఈ సమయంలో అడ్వొకేట్ జనరల్ గారు రాజీనామా యిచ్చారు. ఆయన గ్రీవెన్సెస్ చెప్పలేదుకాబట్టి, ఆ విషయంలోకి వెళ్లడానికి వీలులేదు

ఆయన నేను సిలవోయిచ్చి, అఫిడవిట్ చేసినట్లయితే ఇంకా వ్యతిరేకంగా వెళ్లది, ఇప్పుడు ఇంగపరకే వుంది అనిచెప్పారు. నాకూ ప్రభుత్వానికీ యీ డిఫరెన్సు వచ్చిందికాబట్టి నేను రిజైన్ చేశానని ఆయన చెప్పలేదు. రాజీనామా యిచ్చారు. వారు శాసనసభలో ఓటులేకుండా మెంబరు. అడ్మినిస్ట్రేషను ఆయన లేకపోతే నడిపిడం కష్టం. క్రిందటినెల 18వ తేదీన రిజైన్ చేసినట్లు వచ్చింది. ఈ వేళ మార్చి 28 అంటే దాదాపు నలభైరోజులు అడ్వకేటు— జనరల్ లేకుండా యీ రాష్ట్రం ఎట్లానడుస్తోంది ? ఇది అన్‌కాన్‌స్టిట్యూషనల్ అనికూడ అంటున్నాను. వారు ఎడ్వయిజ్ చేయడానికి ఎప్పటికప్పుడు వుండాలి. వాక్యూమ్‌వుంది, అన్‌కాన్‌స్టిట్యూషనల్ ఎట్లాఅంటారు అనవచ్చు. కాని, అసలు ఎందువల్ల వేయలేదు ? ఆయన రాజీనామా ముందుగానే ఎందుకు అంగీకరించాలి ? సంజీవరెడ్డి గారు గవర్నరుగారికి రాజీనామా యిస్తే ఆల్టర్నేటివ్ అడ్మినిస్ట్రేషన్ వచ్చేవరకు 'స్లీక్ జస్ట్ కంటిన్యూ' అనిచెప్పారు. అడ్వకేటు జనరలు రాజీనామా యిస్తే వెంటనే అంగీకరించడంలో తప్పు వున్నదనికాదు, కాని యింకొకరిని అప్పాయింట్ చేయకుండా వాక్యూమ్ క్రియేట్ చేయడానికి ఉద్దేశించడం తప్పు. ఇంకొకరిని వేసేవరకు కంటిన్యూ చేయవలసింది. లేకపోతే వెంటనే ఒకరిని వేయవలసింది. కాళీగా వుంచడంమాత్రం పొరపాటు. ఇది అడ్మినిస్ట్రేటివ్ లాప్స్, కాన్‌స్టిట్యూషనల్ లాప్స్. దీనిని సరిదిద్దవలసిన అవసరంవుందని మనవిచేస్తున్నాను. అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రీ వున్నాయి. ఈ రెండు మనరాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితిలో వుంటున్నాయి. వీటిని ముఖ్యమంత్రిగారు తీసుకోవాలని నా అభిప్రాయం. నలగర్ కమిటీకూడ చెప్పింది ; అగ్రికల్చరు ముఖ్యమంత్రి తీసుకోవాలని. ఎక్కడచూచినా, ఇండస్ట్రీ ప్రధానమైన వ్యక్తి ఎవరుంటారో వారిచేతిలో వుంటోంది. నేను లక్ష్మీనరసయ్యగారిని గురించి చెప్పడంకాదు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు నిద్రపోయి, ఎవరినీ లెక్కచేయకపోవడానికి కారణమేమంటే అది చీఫ్ మినిష్టరుక్రింద లేదుకనుక వారే చీఫ్ మినిష్టరులాగ వ్యవహారం చేస్తున్నారు. ఈ రెండింటినీ గట్టిగా నడపాలంటే అడ్మినిస్ట్రేషనులో పకడ్‌బందీగా వుండగలిగిన చీఫ్ మినిష్టరు చేతిలోవుంచి ఎఫిషియంట్‌గా నడపాలని కోరుతున్నాను.

వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్శిటీలలో సైన్స్ ఛాన్సలరుల నియామకం గురించి ఒక పేనల్ వేశారు. అందులో ఒక తప్పువుంది. రూల్సుకు వ్యతిరేకంగా వుంది సెక్షను 25 (2) (బి) ప్రకారం యూనివర్శిటీకి సంబంధించిన్న వారు ఎవ్వరూ ఆ పేనల్‌లో వుండకూడదనివుంది. సెనేటు మెంబరు, సిండికేటు మెంబరు, అకడమిక్ కౌన్సిలు మెంబరు—వాటికి సంబంధించిన వారెప్పరూకూడ వుండకూడదని వుంది. పేపరులో మూడు పేర్లు వున్నాయి. వెంకటేశ్వరా యూనివర్శిటీ పేనల్‌లో శ్రీ కోకా సుబ్బారావుగారు, డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియారుగారు, బి గోపాలరెడ్డిగారు వున్నారు. ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన పేనలులో డాక్టర్ బి గోపాలరెడ్డిగారు, న్యాయమూర్తి జగన్మోహన రెడ్డిగారు, కర్నాటక విశ్వవిద్యాలయపు ఉపాధ్యక్షుడు పర్వతంగారు సభ్యులుగా వున్నారని వుంది నాకు గోపాలరెడ్డిగారంటే చాల గౌరవం. గిటపోచరులో ఉత్సాహం వుంది. యూనివర్శిటీ వ్యవహారాలలో శ్రద్ధ తీసుకుంటున్నారు ఈ విషయంలో నాకు ఆయనకు డిస్పూట్ లేదు ఆయనను అభినందిస్తున్నాను. కాని కాన్‌స్టిట్యూషనల్ వ్యవహారం వచ్చేటప్పటికి ఎంతవారైనా—అందులోవున్న చిక్కు బయటపెట్టకతప్పదు. ఉస్మానియా యూనివర్శిటీ—25(1) (ఓ) సబ్‌క్లాజ్ (1) పార్ట్ (బి) ప్రకారం, అట్లాగే వెంకటేశ్వర యూనివర్శిటీ సెక్షను 31 1 2 ఎ. ప్రకారం చూస్తే—

The Presidents of the Andhra Pradesh Sahitya Akadami, Sangeet Natak Akadami and Lalit Kala Akadami -

వీరంతాకూడ అకడమిక్ కౌన్సిల్సుకు ఎక్స్ అఫిషియో మెంబర్స్ అవుతారు. గోపాలరెడ్డిగారు ఉస్మానియా యూనివర్శిటీలోను, వెంకటేశ్వర యూనివర్సిటీలోను అట్లాగే ఆంధ్ర యూనివర్శిటీలోనుకూడ అకాడమిక్ కవున్సిల్స్ మెంబరుగా వుంటున్నారు ఇదిహరకే యీ పొరపాటు బయటపడవలసింది. క్రిందటిసారికూడ యిదివుంది. కాని, యీవేళ నేను రెయిజ్ చేస్తున్నాను. ఈ పేవలు వేయడంలో రూల్సును గౌరవిస్తామంటే ఆయనను వేయడం తప్పు, మంచివాడు అని వేశామంటే యిక యూనివర్శిటీతో సంబంధం వున్నవారి నందరినీకూడ వేయవచ్చు. ఎంత పెద్దవారైనప్పటికీ దీనిని మార్చుచేయవలసిన అవసరం వున్నది. ఇది సరైన పద్ధతికాదని చెబుతున్నాను.

సత్యాగ్రహం ముమ్మరంగా జరుగుతోంది. ప్రభుత్వం— ఎవ్వరూ కూడ ప్రిస్టేజికోసం వుండక్కరలేదన్నారు. ప్రిస్టేజి దేశము, ప్రజల జీవితానికి సంబంధించినది కనుక మనం పునరాలోచించుకోవలసిన అవసరం వుంది. ఉద్యమంలో నేను వున్నానుకనుక నేను యిట్లా కోరుకుంటే బలహీనతతో అనుకుంటున్నామని

అనుకోవద్దు. ప్రభుత్వంకూడ జెస్చర్స్ యిద్దామని ప్రయత్నించినప్పుడు నేనుకూడ ప్రభుత్వం బలహీనతలో వుండి, ఉద్యమాన్ని ఆపడానికి చేస్తున్నారని అనడానికి సిద్ధంగాలేను రాష్ట్రంలో ఆందోళన లేకుండా ప్రశాంతంగావుంటే బాగుంటుం దంటున్నారు. ఆందోళన కావాలని మా కోరికకూడ కాదు రాష్ట్రంలో ఆందో ళన వుండడమూ లేకపోతే రాష్ట్రప్రజల్లో ఆందోళన వుండడమూ అనేది సమస్యగా వుంది. ఆందోళనతో బాధపడే ప్రజల పరిస్థితిచూచి విధిలేక మేము యీ సత్యా గ్రహం తేపలసివచ్చింది. దీనిని మళ్ళా ఆలోచించాలి ఒక జెస్చర్ కావాలి. మమ్ములను మానుకోమన్నారు. మాకు ప్రిస్టీజి క్వశ్చనులేదుకాని సత్యాగ్రహో ద్యమాలు, ఉద్యమాలు మానుకోవడంవల్ల కొన్ని జెస్చర్సు ఇదిగో ఇంతవరకు కమిట్ అవుతాము, ఇంతవరకు ఆతరువాత మాట్లాడుకోవచ్చు" అనే పరిస్థితి వుంటుంది అదేమీలేకుండా వచ్చిన స్టేటుమెంటునుంచి కూడ వెనక్కు పోతుంటే, కాంట్రడిక్షను వస్తుంటే, దేనిమీద బేస్ అయి ముందుకు పోతామనేది వస్తుంది వారికి ప్రిస్టీజి క్వశ్చను లేదన్నారు, మాకుకూడ వుండవలసిన అవసరంలేదు. మనందరి ప్రిస్టీజి అడుగునవున్న సామాన్యప్రజలు ఉన్నతస్థాయికి పోయేలా చేయ డం. అట్లే మనఆశయం. ఆ అంకెలలో పొరపాటువుందేమో ఆలోచించుకోండి అంటే... ఆలోచించడానికి సిద్ధంగాలేమని చెప్పాను. నేను యీమాట చెబు తున్నాను. నేనుకూడ అల్ పార్టీస్ ఇంపార్టెంటు పర్సనాలిటీస్‌లో ఒక్కనిగా వున్నాను. ఈమాట నేను చెప్పవలసివస్తున్నది. జారిపోయే కాళ్ళతో బయటపడదా మనే అభిప్రాయంతో మాత్రంకాదు. స్టెయిన్ ఎక్కు ఎ వస్తుందని మనకుతెలుసు. ప్రభుత్వం ఆలోచించగలిగిన శక్తివుంటే ప్రభుత్వంమీద అంప్రెషర్ ఉపయోగించ వలసిన పనివుండదు. ప్రభుత్వానికి పునరాలోచన వున్నదికనుక ఆలోచించాలని కోరుతున్నాను. నస్లి మెంటరీ బడ్జటు చర్చసందర్భంలో అన్ని విషయాలు కూలం కషంగా తీసుకోడానికి అవకాశం లేకపోయింది ఈనాడు ప్రభుత్వ పరిపాలనా విధానంగురించి కరప్షను, రెడ్‌టేపిజం గురించి ఆంధ్రోనిరెడ్డిగారు ఆవేదనతో చెప్పారు. దీనినుంచి బయటపడే స్థితిలేకపోతే మనం ముందుకుపోలేము. భువనేశ్వ రులో ఆదర్శప్రాయమైన తీర్మానం చేశారు. ఇదివరకుకంటె పెద్ద తీర్మానం. నాకు సంతృప్తి వుందాఅంటే నేను యింకా కావాలని కోరుతాను అక్కడ హిడెన్ అమౌండ్ పైకితీయాలన్నారు. అనెక్కౌంటెడ్ మనీ దేశంలో వున్న దన్నారు. ఈవేళ మనరాష్ట్రంలో పర్మిట్సు మిస్‌యూజ్ చేయడంవల్ల, బ్లాక్ మార్కెట్‌వల్ల, ధాన్యము ఎక్కువధరలకు అమ్మి డబ్బు సంపాదించడంవల్ల— ప్రజానీకానికి భారం ఎక్కువ అవుతోంది. వీటివల్ల పన్ను చెల్లిద్దామనుకున్నాకూడ చెల్లించలేకపోతున్నాము. టొబాకో క్రైసిస్ వున్నది. ప్రభుత్వం రిలీఫ్ యిచ్చే

లోగా వీరవారు కాకీ అయేటట్లుకాకుండా తొందరగా రిలీఫ్ చేరితే ఎన్ను చెల్లించ గలుగుతాడు. బ్రహ్మానంద రెడ్డిగారు మనకు ముఖ్యమంత్రి అయినారు వారు మాకు సన్నిహితులు, వారు ఉద్యమాన్ని, కార్యక్రమాలను ఉత్సాహపరచి— మనందరం కలిసి మన రాష్ట్రగౌరవం ఎక్కువచేయడానికి వారు సహాయపడితే మేముకూడ సహాయపడతాము, వారు సహాయం చేయడానికి ఎయారుకాకపోతే మేము మాదారి త్రొక్కకతప్పదు. ఈ ఆందోళనచేసేది మేము కాదు, ప్రజానీకం చేస్తోంది. శాంతియుతంగా చేస్తున్నది. వీరందరి భారం ఎక్కువగా వున్నది. అది ఆపడానికి కృషిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, మీకు ధన్యవాదాలు సమర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. పాపయ్య:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సప్లిమెంటరీ డిమాండ్సును బలపరుస్తూ డిమాండ్సు సమయంలో నాకు మాట్లాడే అవకాశం లేకపోయింది. కనుక నా నియోజకవర్గానికి సంబంధించి రెండుమూడు విషయాలు తమద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను మనప్రభుత్వం మైనర్ ఇరిగేషన్ పనులకై చాలా ఎక్కువడబ్బు కేటాయించింది. ఇదివరకు 10 ఎకరాలు మైనర్ ఇరిగేషన్‌క్రింద ఖర్చుచేయవచ్చునని ఒక అవకాశం కలుగజేసినారు అందుకే ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారు. చాలా స్కీములను శాంక్షన్ చేస్తున్నారు. చాలా సంతోషం. మైనర్ ఇరిగేషన్ వల్ల నే రైతులకు సద్వినియోగము కలుగడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానికే ప్రభుత్వం ఎక్కువ ప్రయత్నం చేస్తున్నారు : సంతోషం నా నియోజకవర్గంలో నెదుళ్ళవాగుస్కీమును అని ఒకటి ఉంది. దానికై కర్నాలు ప్రభుత్వకాలంనుంచి ప్రయత్నం జరుగుతోంది. కర్నాలు ప్రభుత్వం ఉండగానే శాంక్షన్ అయివుది కొన్ని లు శాంక్షన్‌కూడా అయినది. తరువాత నాగార్జునసాగర్ స్కీము వచ్చింది కాబట్టి ఆ పరియాలోనున్న ఇటువంటి స్కీములు అన్నీ ఆపుచేయాలని ఆర్డరు పాస్ చేశారు. అప్పుడు ఆగిపోయింది. తరువాత ఆ ఆర్డరు తొలగించారు నాగార్జునసాగర్ పరియాలోని చిన్న స్కీములను తీసుకొని చేస్తున్నారు ఇన్ని సంవత్సరాలనుంచి ఏవిధంగా జరుగుతోంది అంటే S. E. ఒక ఎస్టిమేటు తయారుచేయడం, సి ఇ. గారికి పంపడం, వారు పదో enquiry వేసి తిరిగి పంపడం, అట్లాగే మూడు సంవత్సరాలుగా పైనుంచి క్రిందికి, క్రిందినుంచి పైకి తిరగడంవల్ల ఇంతవరకు ఆ స్కీము శాంక్షన్ కాలేదు. రైతులు ఇన్ని సంవత్సరాలనుంచి ఆ స్కీము తప్పకుండా వస్తుందనే పెద్దఆశతో ఉన్నారు. వారు ప్రతిసంవత్సరం ఈ స్కీముకు అభ్యంతరం లేదని, ఎన్నోస్కీములు తయారవుతున్నాయని మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ అవకాశాలు కలుగజేస్తున్నారని రైతులు ఎంతో ఆశపడుతున్నా ఇంతవరకు ఆ స్కీము రాలేదు దానిని ముఖ్య

మంత్రిగారు పి డబ్ల్యు. మంత్రిగారికి చెప్పి ఆ స్కీము శాన్క్షన్ చేయించవలసిందిగా కోరుతున్నాను మొన్న రెవిన్యూ మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో బంజరు భూములు సేద్యార్హంచేసే స్కీముగురించి చెప్పారు. 250 ఎకరాలు పైగా కలిగిన బ్లాకులు మూడు సంవత్సరాలలో సేద్యార్హం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి అని రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. నా నియోజకవర్గంలోని చింతపూరు గ్రామంలో 500 ఎకరాలున్న పెద్దబ్లాకు బంజరుఉంది. Grow More Food కాలంనుంచి అక్కడ భూములులేని పేదవారు, హరిజనులు, చిన్న పేదరైతులు అప్పటినుంచి ఆ బంజరుభూములను స్వాధీనం చేసుకుని వాటిని బాగుచేసుకుని బావులు త్రవ్వించుకుని ఇంతకాలంగా అనుభవిస్తున్నారు శిస్తులు కట్టుకుంటున్నారు. మొన్న assignment వచ్చినపుడు 250 ఎకరాలుపైగా వుండే పెద్ద బ్లాకులు కాబట్టి ఇందులోనివారికి పట్టాలు assign చేయడానికి అవకాశం లేదని అపివేపారు. ఆ భూములను వారే సేద్యార్హం చేసుకున్నారు. ప్రభుత్వప్రమేయం ఏమీలేదు. ఇటువంటివి భూములులేని పేదవారు కాకుండా పెద్దరైతులు చేతులలోవుంటే వారికి ఇవ్వకూడదుకాని భూములులేని పేదవారికి సేద్యార్హం చేసుకున్న భూములు ఇవ్వకపోతే చాలాఅన్యాయం. కాబట్టి వారికి పట్టాలుఇచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను నా నియోజకవర్గంలో ఇప్పుడు అంతా చెరువులక్రింద మాగాణి పేవ్యం, అవి taken over estate గ్రామాలు, చెరువులక్రింద registered ఆయకట్టు మొదట కొద్దిగా ఉండడం, తరువాత ఆయకట్టు చాలా పెద్దదికావడం జరిగింది. సామాన్యంగా 200 ఎకరాలులోపు ఆయకట్టు ఉండే చెరువులు రివెన్యూవారు చూస్తారు; 200 ఎకరాలుపైగా ఉండేవాటిని పి.డబ్ల్యు వారు చూస్తారు. ఆ చెరువులు ఆయకట్టు మొదలు 250 ఎకరాలకు లోపుఉన్నా ఇపుడు ఆయకట్టు పెరిగిపోయి చాలా చెరువులు మైనర్ ఇరిగేషన్ రివెన్యూ క్రిందనే ఉంటూ బాలుగైదు పందల ఎకరాలవరకు ఆయకట్టు ఉండడంవల్ల bunds పెద్దవి చేయడానికికాని ఎక్కువ నీరు నిలవడానికి అవకాశం కలుగజేయడానికి కాని పెద్ద repairs ఏవి చేయడానికి అవకాశంలేకుండా ఉంటున్నది. కాబట్టి పి డబ్ల్యు వారు వాటిని తీసుకొని repairs చేయించడానికి అవకాశం కలుగజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. వా నియోజకవర్గంలో కోటపాడు అనే గ్రామం ఉంది. అది జమీందారీ గ్రామం; అంటే taken over estate అన్నమాట. ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నపుడు జమీందారీ accounts ఏవిధమైన అవకతవకలతో ఉన్నాయో, జమీందారులు ఎట్లా స్వాధీనంచేసారో మనకు తెలుసు ఆగ్రామంలో మూడు ఫారెస్టు బ్లాకులను తూచిచూచాను. మొదటిబ్లాకు ఎ. 485—78 సెంట్లు. రెండవబ్లాకు 1000 ఎకరాలు, మూడవబ్లాకు 1500 ఎకరాలు. మూడు బ్లాకులను

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత కలెక్టరుగారు వాటిని ఫారెస్టు డిపార్టుమెంటుకు స్వాధీనం చేసారు మొదటి బ్లాకులో ఎ. 171–88 సెంట్లు పట్టాభూములున్నాయి. తరంకట్టిన గయాళీభూమి 240 ఎకరాలున్నది మిగిలింది పోరంబోకు. అంతాచూడా ఫారెస్టుచేసారు. రెండవబ్లాకులో ఎ 58–78 సెంట్లు పట్టాభూములు. మిగిలింది 330 ఎకరాలు తరంకట్టిన గయాళీభూములు. రెండు బ్లాకులను ఇపుడు ఫారెస్టు డిపార్టుమెంటుకు hand over చేయడంవల్ల పట్టాభూములు చేసేవారికి కష్టంగా ఉంటున్నది ఫారెస్టు డిపార్టుమెంటువారు వారిని అనేకవిధాలుగా ఇబ్బందులు పెడుతున్నారు అక్కడకు పోనివ్వడంలేదు వ్యవసాయం చేసుకోనివ్వడంలేదు. పట్టాభూములను ఎక్కువ ఫారెస్టుభూములు అంటున్నారు. మాకు పట్టాలు ఇచ్చారు, ఇంతకాలం శిస్తులు కడుతున్నాం అనివాపు అంటున్నారు. ఈ విధంగా తగాదాలున్నాయి అపుడు జమీందారులు ఇచ్చిన లెక్కలలో ఫారెస్టులు అని ఇవ్వడంవల్ల కలెక్టరు ఫారెస్టులుగా notify చేసి ఫారెస్టు డిపార్టుమెంటువారికి hand over చేసారు 6–మద్రాసుయాక్టు–20 క్రింద చేసారుకాబట్టి dereserve చేసి పట్టాలు ఇవ్వడానికి బంజరుభూములు assign చేయడానికి అవకాశాలున్నాయి. దానిని ఆలోచించాలని కలెక్టరుగారికి పిటిషన్ పెట్టడంవల్ల కలెక్టరుగారు తహసిల్దారును ఫారెస్టు డిపార్టుమెంటువారిని జాయింటు ఇనస్పెక్షన్‌కు పంపారు జాయింటు ఇనస్పెక్షన్ చేసాడు రిపోర్టుపంపారు అంతాజరిగి సంవత్సరమైనది. ఇంతవరకు ఏమీ జరుగలేదు. ఎటువంటి జాప్యం జరుగకుండా తొందరగా జరిపితే రైతులు చాలా సంతోషిస్తారు. రైతులకు అనుకూలమైన పనులు జరిగితే అదనపుశిస్తు కట్టడం అనేది పెద్ద వ్యవహారంకాదు రైతులకు పంటలు పండాలేకాని కొంచెం పన్నులు ఎక్కువ కట్టాలన్నా కడతారు. ఈ విషయంలో నేను ప్రత్యేకంగా చెప్పవలసిందిలేదు. మా నియోజకవర్గం మెట్ట తాలూకా; పరియాకూడా పెద్దది వేసవికాలం వచ్చింది, ఇపుడే ప్రారంభమైనది వేసవికాలంలో అగ్నిభయాలు గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. మెట్ట గ్రామాలలో పూరిళ్ళు ఉంటాయి అగ్నిభయాలు ఇపుడే ఎక్కువైవాయి. రెండు మూడు గ్రామాలు అగ్నికి ఆహుతిఅయి తగులబడినట్లు రిపోర్టులుకూడా వచ్చాయి. అగ్నికి ఆహుతి అయినతరువాత పరిస్థితి ఎట్లాఉంటుందో అందరికీ తెలిసినదే మెట్టగ్రామాలకై తాలూకా Head quarters లో తాత్కాలికంగా నైనా వేసవికాలంలో fire engines పెడితే చుట్టుప్రక్కల గ్రామాలకు అనుకూలంగా ఉంటుందని రెండుమూడు సంవత్సరాలుగా అంటున్నాము. ఎక్కడో 50 మైళ్ళదూరంలో వుండే విజయవాడలోని fire station నుంచి అగ్ని ప్రకారంభమై తెలియజేసిన తరువాత ఇంజన్లు రావాలంటే అక్కడకు వచ్చేసరికి అంతా

అయిపోతుంది ఎంతో కష్టపడి రైతు సంపాదించి పెట్టుకున్నది ఈవిధంగా పోతుంది పక్కగాసం దగ్గరనుంచి నష్టమైపోతుంది Fire engines ప్రతితాలూకా కేంద్రాలలోను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంవారు కృషిచేయ లని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

श्री रामचन्द्रराव देशपांडे | **नारायणखेड**|:- अध्यक्ष महोदय। आज पूरक माँगोंके सबन्ध मे बातचीत करते समय मुझे बडा खेद होता है कि हर वर्ष पूरक मागे आती है और हर वर्ष हम इसके सबन्ध मे कहते ही जाते है। यह समझमे नही आता की यह पूरक मागे क्यो आती है। मै तो यह समझता हू कि बजेट के बनानेमे ही काफी मौलिक त्रुटी होती है। या तो बजेट बनानेवाले ही कुछ गलती करते है या फिर डिपार्टमेंट्स के लोग कुछ गलती करते है। जिसके कारण यह पूरक मांगो का एक रेगुलर फीचर बनता जारहा है । यदी बजेट बनाते समय ही तमाम बातो को सामने रखा जाये तो मै समझताहू कि पूरक मांगों की आवश्यकता ही न पडे । मै तो यह कहूगा कि यह पूरक मागे आनी ही नही चाहिये या फिर कम से कम आनी चाहिये । हम हर वर्ष यह भी कहते आये है कि जब इस तरह की पूरक मागे आती है तो उनका लक्ष भी दिया जाना चाहिये लेकिन वहभी नही दिया जाता ।

मै एक और चीज कहूगा कि कल मुख्य मत्री जी ने एडीशनल लेड रेवेन्यू असेसमेंट के सबन्ध मे यह कहा कि यह जो सत्याग्रह चलरही है वह कोअी महत्वही नहा रखती वह महत्व हीन है। इसके साथ हाईकोर्ट के चन्द निर्णयो का उल्लेख भी हुआ। उसका भी महत्वहीन रूप से उल्लेख किया गया। आज जब कि देश के और विशेषकर आंध्र प्रदेश के लोग टेक्सों की बाधा से दुखी है, वे उनको बर्दाश्त नही कर सकते,और इसी बात को सरकार की दृष्टि मे लानेके लिये एक आन्दोलन चलारहे है और जब कि सभी पार्टीयां इस आन्दोलन मे भाग लेरही है और जब कि हायकोर्ट जो देश का सर्वोच्य न्यायालय है वह भी यह कहता है कि ३००० के स्टेज तक दिया जा सकता है तो इन सब बातों के होते हुये यह कहना कि यह एक महत्वहीन बात है यह कोअी समझमे आनेवाली बात नही है। मै कहूगा कि अैसी महत्वपूर्ण बात पर विचार करना आवश्यक है ।

हमारे पास एक ला डिपार्टमेंट है और एक ला कमीशन है जिसपर ६ लाख रूपये से अधिक खर्च होता है। लेकिन यह स्टेट ला कमीशन उसके पास आने वाली रिपोर्टों पर प्रेकटीकली और उपयोगिता की दृष्टि से विचार करता है या नहीं यह बात समझमे नहीं आती कि ला कमीशन और ला डिपार्टमेंट स्टेट मे प्रचलित अैसे कायदों पर विचार करने के लिये है जिनके कारण लोगो को कष्ट होरहा है या जिनमे त्रुटियां है, लेकिन वे इसकी कोशीश करतेभी है या नही यह बात समझमे नहीं आती । मै उदाहरणार्थ यह कहूंगा कि कोर्ट फीस एक्ट है जिसका उल्लेख भी हुआ है और ला मंत्रीजी ने उसको तत्व की हद तक मान भी लिया है कि इसपर

विचार किया जायेगा। आज हालत यह है कि आंध्र प्रदेश कोर्ट फीस एक्ट न होने के कारण कई जिनुवीन Genuine केसेस आ नही सकते। किसी व्यक्ती को यह नही मालूम होता कि उसकी कितनी कोर्ट फीस अदा करनी है। दूसरे स्टेट्स मे ऐसे एक्ट्स है। मै आशा करता हू कि यहा भी इस प्रकार का बिल हाउस मे लाने का प्रयत्न किया जायेगा ताकी इससे लोगो का कष्ट निवारण हो।

एक और बात मै जूडीशरी के सबन्ध मे कहना आवश्यक समझता हूं। १९५६ मे आंध्र प्रदेश बना। उससे पूर्व हैदराबाद राज्य था। उस समय सिविल रूल्स आफ प्रेकटिस और क्रिमिनल रूल्स आफ प्रेकटिस बने थे। आज वह रूल्स नही है और यह कहा गया कि उनमे उपयोगिता नहीं है। अतः आंध्र के रूल्स लागू होगे। लेकिन मै कहूगा कि आंध्र प्रदेश मे ऐसे कोभी रूल्स ही नहीं बने है, वही जो आठवी सदी मे ईस्ट इडिया मे कपनी ने जो रूल्स बनाये थे वही आज भी १९६४ मे भी चल रहे है। यह बडे खेद की बात है। हैदराबाद मे हाईकोर्ट का एक प्रिंटिंग प्रेस है जिसपर एक लाख ९२ हजार रूपये हर वर्ष खर्च हुआ है। लेकिन आजतक हमारे पास सिविल रूल्स और क्रिमिनल रूल्स की कोआ कापी नहीं है। रजिस्ट्रार साहब की दृष्टि मे यह चीज लाई गई। कोर्ट यह अपेक्षा करते है कि इन रूल्स पर अमल होगा। लोग भी कोर्ट मे इस लिये जाते है कि रूल्स के अनुसार काम करवाये। लेकिन जब रूल्स ही नही बनते और हाईकोर्ट या जुडिशल डिपार्टमेंट इसके लिये कोभी प्रयत्न भी नहीं करता तो फिर आप ही बताइयें कि काम कैसा होगा। और आप कैसे आशा करते है कि लोगों को ठीक न्याय मिल केगा।

एक और महत्वपूर्ण बात मै चाहता हू। हमको केमिकल एग्जामिनर्स डिपार्टमेंट की रिपोर्ट भी दी गयी है। इसका पोलिस डिपार्टमेंट से संबन्ध है। इस रिपोर्ट के पृष्ट १० पर यह कहा गया हैं कि

At present, there are many complaints from the Police officers that the reports are pending for a long time in this department

जो मेडिको-लिगल केसेस आते है जैसे पाइजनिंग आदि है वह केसेस मेडिकल एग्जामिनर के पास भेजे जातेहै। वहां से इनकी रिपोर्ट आने के लिये ६, ६ महीने लगजाते है। उस समय तक पोलिस डिपार्टमेंट केस का इनवेस्टीगेशन रोकदेता है। इतने अरसे त गुनाह करने वाले आजाद रहते है और फिर जब पांच छ महीनेके बाद वह केस लिया जाता है तो वह केस ठंडा पड जाता है। इतने समय के बाद केस मे कोभी जान बाकी नही रहती। इस प्रकार क्रिमिनल मेनटालिटी बढती जाती हैं। यह बहुत बुरी बात है। जब हम इस डिपार्टमेंट पर इतना पैसा खर्च करते है जब इस डिपार्टमेंट को इतना टेकनिकल एक्विपमेंट दिया गया है और बहुत कुछ किया जानेवाला है तो इससे सरकार को क्राइम(Crime)के डिटेक्शन मे अधिक से अधिक सहायता मिलनी चाहिये। मै माननीय मुख्यमंत्रीजी का ध्यान इस ओर विशेष रूप से आकृषित करवाना चाहता हू।

स्टेट डिस्ट्रिक्ट गजेट पर दो लाख रूपया खर्च किये जाते थे। यह गजेट लोगो को ६,७,८ महिने देर से मिलता है जिसके का ण इसका कोई उपयोग नही रहता। इसपर केवल रुपये खर्च करके यह समझलेना कि काम पूरा होगया यह कोई समझदारी की बात नही। क्योकि यह इतनी देर से मिलता है कि जब यह हाथ मे आता है तो इसकी कीमत रद्दी के कागज से बढकर नही रहता। जब पसइर जनता का धन व्यय किया जाता है तो इसकी उपयोगिता पर भी विचार किया जाना चाहिये अन्यथा इसकी बन्द करदेना ही ठीक होगा।

एक और बात मे पावर सप्लाई के सबन्ध मे कहे बिना नही रहसकता। हमारे पास पावर को बहुत ही महत्व दिया जारहा है। और कई स्कीम्स ऐसी भी है जो मजूरशदा है जिनके बारे मे पत्रव्योहार भी हुआ है। इनमे एलट्रिक पंपिग स्कीम फार रूरल एगरीकल्चर भी मजूरशदा न लेकिन बजेट मे ना थर्डप्लान के स्टेटमेट देखनेसे इस-स्कीम का कही पता नही चलता। इसी तरह से जहीराबाद ताल्लुके क नालकल एरिया मे कलवेमल, बमन्नपूर, और ऐसे ही ११ ग्रामोके लिये एलेकट्रिसिटी स्कीम मजूर की गई है। मुझे भी इसकी इत्तेला मिली है। यहा पोल्स भी पडे हुऐ है लेकिन कोई काम नही किया जाता लेकिनदूसरे ग्रामो मे काम होरहा है यहां काम क्यों नही होरहा है इसका कारण समझमे नही आता। यदि इस तरह से काम हो तो हम कृषि मे कैसे आगे बढसकते है यह सोचने की बात है।

टू मेन कमेटी की रिपोर्ट के बारे मे भी मुझे कुछ कहना है। जिसमे कहा गया है कि असेम्बली के केरटेकर को जूबली हाल के केरटेकर के बराबर किया गया है। इसका ग्रेड भी बतलाया गया है कि यह डेढ सौ से पौने चार सौ तक होगा। मैं नहीं समजता कि जूबली हाल के केर टेकर का उतना काम है जितना कि असेम्बली के केर टेकर को होता है। जूबली हाल के केर टेकर का काम तो केवल उसी समय कुछ होता है जब कि कोई गेस्ट आते है और उनकी बारबरदारी का कुछ इन्तेजाम करना होता है लेकिन असेम्बली के केर टेकर को तो न सिर्फ असेम्बली के सभाओ के समेय काम होता है बल्के दसरे दिनो मे भी बहुत कुछ काम रहता है। यहा भी गेस्ट आते है उनको व्यवस्था करनी पडती है। वास्तविकता तो यह है कि असेम्बली के केर टेकर की जूबली हाल के रिसेपशनिस्ट के बराबर किया जाना चाहिये था। इस रिपोर्ट मे ऐसी कई एनामलोज है जिनकी दूर किया जाना चाहिये। मैंने उदाहरण के लिये एक बात बतलाई है। इसपर विचार किया जाना चाहिये।

होम डिपार्टमेट के सबन्ध मे भी मुझे कुछ कहाना है। इसका संबन्ध प्लेनिंग और पंचायत से भी है। और मैंने यह समस्या एक प्रश्न के रूपमे सभा के सामने रखा था। जिला निजामाबाद ताल्लूका बांस्वाडा के कुछ ग्राम नारायणखेड जिले मेदक मे शामिल किये गये है। इसके संबन्ध मे कलेक्टर के पास से नोटिफिकेशन भी जारी होचुका है कि नारायणखेड को जिले मेदक मे लिया जायेगा। लेकिन पोलीस डिपार्टमेट, पंचायत डिपार्टमेट प्लेनिंग डिपार्टमेट और दूसरे डिपार्टमेट्स से ऐसा कोई नोटिफिकेशन जारी नही होता जिसके कारण काम मे खराबी पैदा हो

रहा है। मेदक जिले का मेजिस्ट्रेट कहता है कि यह एरिया निजामाबाद मे है इसी तरह से दूसरे डिपार्टमेंट्स भी एतेराज करते है जिसके कारण काम मे खराबी पैदा होरही है। इसके बारे मे रिप्रेजेनशन भी किया गया लेकिन खेद की बात है कि आज तक इस बारे मे कोअी एकशन नही लिया जाता है। इसपर विचार किया जाना चाहिए।

आखिर मे मै कुछ अैसे स्कीम्स के बारे मे कहूगा जिनको मै ब्हिमसिकल कहे बिना नही रहसकता। उदाहरण के तौर पर कुटाला हैड्रोएलेकट्रिक स्कीम है। इसके लिये बजेट मे १९६३-६४ मे चार लाख रुपये और १९६४-६५ मे ५ लाख रुपये के फीगर्स नजर आते है। मै इस स्कीम को इस लिय ब्हिमसिकल कह रहा हू कि गुजश्ता बजेट ही के समय एक प्रश्न का उत्तर देते हुअे मत्री महोदय ने कहा था कि यह स्कीम पेइग नहीं है इस स्कीम की जरूरत नही है इस लिये इसको ड्राप कर दिया गया है। फेबरवरी १९६३ मे ही यह निणय लियागया था। और आज हम १९६४-६५ के बजेट मे इस स्कीम के लिये पाच लाख रुपये पाते है तो मै यह पछना चाहता हू कि क्या यह किसी एक की मरजी पर है कि जिस चीज को चाहे रखले, जिसको जब चाह निकाल फेके। इस प्रकार पबलिक मनी का दुरुपयोग कियाजाना ठीक नही हागा। कोअी भी स्कीम हो उसको सोच समझकर लिया जाना चाहिये।

मुझे जो समय दियागया है उसके लिये मै आपको धन्यवाद पेश करता हूं।

శ్రీ జి. సి. కొండయ్య:—అధ్యక్షా, బడ్జెటు చర్చల ముగింపులో సప్లి మెంటరీ డిమాండ్సును బలపరుస్తూ ప్రభుత్వ కార్యకలాపాలపైన కొన్ని అభిప్రాయాలు చెబుతున్నాను. ప్రభుత్వము ఏ కార్యక్రమము చేయదలచుకొన్నా ప్రజలను ఉద్దేశించి చేస్తూవుంటుంది. మంచి ఉద్దేశముతో చేస్తున్నపుడు సద్వినియోగము కావడములేదనుకొంటే ప్రయోజనములేదు. సదుద్దేశముతో చేస్తున్నపుడు ఎందుకు సద్వినియోగముగా జరుపబడడములేదో చూడవలసి వుంటుంది. ఉదాహరణకు bribery గురించి మాట్లాడుతున్నాము. దీన్నిగురించి మాట్లాడకుండా వుంటేనే మేలేమో అనిపిస్తున్నది. గవర్నమెంటు భూమిపైన పర్వతినప్పటినుంచి bribery గురించి మాట్లాడుకుంటూ వస్తున్నారు అధికారములో వున్నపార్టీలే దానికి బాధ్యులు అని ఒక రాజకీయసమస్యగా తీసుకొని మాట్లాడుతున్నారు. గవర్నమెంటు ఉద్యోగి కీలకస్థానములో వున్నారు కాబట్టి bribery తీసుకొంటున్నారు సంఘవ్యవస్థలో రాజకీయ నాయకుడు గవర్నమెంటు ఉద్యోగిని appoint చేసే position లో వున్నారుకాబట్టి ఆయనకూడ bribe తీసుకొంటారేమో అలోచించవలసి వుంటుంది. ఇదేవిధముగా సాంఘిక వ్యవస్థలో అస్థులమ కాజేయడం, ఏదో దుర్మార్గముచేసి ఆస్థిని పట్టుకొనడము ఇవన్నీ bribery కి సంబంధించిన వ్యవహారాలు, ఇవిఎందుకు జరుగుతున్నవి? వీటిని పరిష్కారము చేయడం ఎట్లాఅనేది అలో

చించినపుడు administration acts ద్వారా జరుగుతుందనే నమ్మకము నాకు లేదు. జరగనివ్వండి. దీనిగతి ఇంతేఅని చెప్పడము కాదనుకోండి. కేవలము చట్టాలు చేసినంతమాత్రాన అవుతుందని నేను నమ్మలేకపోతున్నాను. Bribe తీసుకొంటున్నది ఎవరు. మనుష్యులు. Officials అనుకోండి. వారిని control చేయడానికి ఏమిచేస్తున్నాము. కొంతమంది అఫీషియల్స్‌తో కమిటీని వేస్తున్నాము. వీరుకూడ bribe తీసుకొంటున్నారనుకోండి. వీరు వారు ఏకమయ్యేసరికి ఏమిజరుగుతోంది. సాధ్యముకాదు అన్నమాట ఈ రెండింటిని control చేయడానికి vigilance committee అనిచెప్పి వేయడానికి ప్రయత్నము చేస్తున్నాము. ఈ కమిటీలో non-officials, officials వుంటారనుకోండి. Technical persons ను వేస్తారనుకోండి, వారుకూడ భాగస్వాములయితే ఏమవుతుంది Administrative effort ఎంత కఠినముగా చేయాలో అంతచేస్తున్నా రెండవవైపున నైతికముగాను, సాంఘికముగాను అభివృద్ధి చెందితేతప్ప లేకపోతే పరిష్కారమవుతుందని నమ్మకము నాకులేదు. క్రీస్తు మొదలు మహాత్మాగాంధివరకు సంఘసంస్కరణలకొరకు రాజకీయ సంస్కరణలకొరకు ప్రయత్నము చేశారు. వారంతా మనుష్యులచేత చంపబడడము చూశాముకాని ఈ సంస్కరణ బాగుపడడము చూడలేదు. అదృష్టినుంచి చూసినపుడు charity begins at home అని రాజకీయ పార్టీలనుంచి begin చేద్దాము. Electricity Board గురించి మాట్లాడుతూ కాంగ్రెసుపార్టీనుంచే అందరి సభ్యులను వేసుకొన్నారు. అప్పాజిషన్‌నుంచి వేయలేదని అన్నారు. నిజముగా నాకు నవ్వువచ్చింది Electricity Board లో technical people ని వేయమని అడిగితే బాగుంటుంది. కాంగ్రెసు పార్టీనుంచి వేయడము తప్పు అయినపుడు కమ్యూనిస్టు పార్టీనుంచి, స్వతంత్రపార్టీనుంచి వేయాలని అడగడము రైటుఅవుతుందా? అందువల్ల ఇది రాజకీయముగా చూడవద్దు. కాంగ్రెసుపార్టీలో వుండి defeat అయినవారిని ఈ కమిటీలలో వేశారని అన్నారు. తప్పు అని నేను అంటాను. ఏ పార్టీఅయినాసరే పార్టీదృష్ట్యా కమిటీలలో వేయవద్దు. Technical persons అయినపుడు, ఆ వ్యవహారాలను చూడడానికి శక్తివున్నట్లయితే, moral standard, stature వున్నట్లయితే technical merits వైన కమిటీలలో వేయండి రాజకీయ పార్టీలలో వున్నవారు— పరిపాలనలో వుండనివ్వండి. బయట వుండనివ్వండి—తమ బంధువులకు లైసెన్సులలోపము తాపత్రయపడ్డము మానివేయాలి. ఏమైనా కమిటీలను వేసినపుడు మన బంధువులను వేయాలనే సిద్ధాంతము పోవాలి. అది మననుంచి ప్రారంభమైనపుడు మనము చెప్పేమాటలకు విలువ వుంటుంది. మనము కెప్పేనీతులు వింటారు. ఆ రకముగాకాక రాజకీయ దృష్టితోకో, ఇంకొక దృష్టితోకో చూస్తున్నంతకాలము ఇది పరిష్కారమవుతుందనే

నమ్మకము నాకులేదు ఆ రకముగా చేసినప్పటికి పరిష్కారము కాకపోవచ్చు. Man is a selfish animal అని అన్నారు. Selfish గా వుంటారు. దానిని control చేసేదానికి అనేక checks పెట్టుకొంటూపోతే తప్ప పరిష్కారము కాదు. పరిష్కారము చేయడానికి కఠినముగా ప్రయత్నము చేస్తేతప్ప పరిష్కారము కాదని అనుకొంటున్నాను Industrial field లోను Cooperative field లోను చాల ఖర్చుచేస్తున్నాము, ఈమధ్య Industry Department కు సంబంధించిన Officer దగ్గరకు వెళ్ళాను. మా నెల్లూరుజిల్లాలో stainless steel lincences 20, 21 వున్నాయట. మీ నెల్లూరువారంతా మీకిచ్చిన కోటాను బొంబాయిలో అమ్ముకొని వస్తారేమిటి" అని అయన నా ఎదుట అన్నారు. బాధ్యత కలిగిన ఆఫీసరు నాతో అంటున్నారు. ఎందుకు లైసెన్సులు ఇచ్చారు ఏ మినిష్టరు ఇవ్వమన్నారు. సంవత్సరానికి అర్థటన్ను స్టెయిన్‌లెస్ స్టీల్ కోటా ఇస్తే ఆయన ఫ్యాక్టరీ పెట్టుకోగలుగుతాడా? పెట్టుబడి పెట్టుకోగలుగుతాడా? ఉత్పత్తి చేయగలుగుతాడా? ఉత్పత్తిచేసి మార్కెటులో అమ్ముకోగలుగుతాడా? దీనిని ఎవరు ప్రోత్సహిస్తున్నారు ఇటువంటివి జరగకుండా control చేసినపుడు మనము చేసే చట్టాలకు, మనము చెప్పేమాటలకు విలువవుంటుంది. కాని bribery వుంది. Red-tapism వుందిఅని అరచినంతమాత్రాన వారుకూడ దీనిలో భాగస్వాములు అయిపోయారు. అటు administrator ఇటు రాజకీయ నాయకుడు ఒకరు అయిపోతున్నారు. సామాన్యప్రజలు బాధపడుతున్నారు. స్వర్ణకారులకు రు. 500/-లు డబ్బు అప్పుగా ఇవ్వాలని అన్నారు. Sewing machines ఇవ్వాలని అన్నారు. అంతకుముందు స్వర్ణకారులు ఎక్కడ బాధపడుతున్నారో, ఎక్కడ ఉద్యోగాలు కోల్పోయారో ఎవరూ కన్పించలేదు. ఇప్పుడు డబ్బువచ్చిందికాబట్టి ఈ డబ్బు మనఖాతాకు వస్తుందాలేదా అని ఒకసంఘము పెట్టడము, రాజకీయ పలుకుబడి ఉపయోగించడం officials ని లొంగతీయడం, ఆ సంఘము చెప్పినవారికే అప్పులు ఇవ్వాలని చెప్పడం జరుగుతోంది. నిజమైన స్వర్ణకారులు ఎగిరిపోయారు. దానిన పోయేవారిని పట్టుకువచ్చి వారికి రు. 500/-లు అప్పులు ఇప్పించడం జరుగుతున్నది. దీనిలో వీరికి ఎంత గిడుతుందో తెలియదు. ఈ భరతమైన కుంభకోణం జరుగుతున్నపుడు దీనికి బాధ్యులు ఎవరు, ఇటువంటివి పరిష్కారము చేయకుండానే సంస్కరణలు అని మాట్లాడితే ఉపయోగము వుండదు. Rice యొక్క prices పెరిగిపోతున్నవి Prices పెరగలేదని ఇక్కడ మాట్లాడుకుంటే లాభములేదు. నేను భయపడుతున్నాను. జూన్, జులై వాటికి లేకముందే food crisis వస్తే ఆశ్చర్యములేదు. అటువంటి పరిస్థితి ఇవాళ కలుగుతోంది. దీనిని force చేయవలసి వుంటుంది ఎందుకు ఈ రకముగా జరుగుతోంది. మనరాష్ట్ర

ములో 4 లక్షల టన్నుల సర్‌ప్లస్ వుందని నేను gather చేసిన అంకెలనుబట్టి తెలుస్తున్నది 4 లక్షల టన్నులు surplus వుండే 2 లక్షల 50 వేల టన్నులు procure చేయమన్నారు. వాతకాలములో బకాయివున్న ఒక లక్ష 80 వేల టన్నులో, 70వేల టన్నులో కలిపి దాదాపు 4 లక్షల టన్నులవరకు procure చేయమన్నారు

కాని గోవాకు, అవడికి, ఇతర రాష్ట్రాలకు ఎక్కడ మిలిటరీ సెంటర్స్ వున్నాయో అక్కడకు స్టాక్స్ పోతుంటే పోనీయమన్నారు ఎంత సర్‌ప్లస్ వున్నదో ఎంతపోతుందో, ఫ్రీ మార్కెట్‌లో ఎంతవున్నదో అంచనాలేకుండా ప్రొక్యూర్‌మెంటు చేస్తే ధర విపరీతంగా పెరగదా? ఎంత బైటకు పంపిస్తున్నామో, ఎంత ఫ్రీమార్కెటులోవున్నదో, ఎంత మిలిటరి పర్పస్‌కు వెడుతున్నదో, అసలు ఎంత ప్రొడ్యూస్‌చేస్తున్నామో ఆ స్టాటిస్టిక్స్‌లేవు ఈ సంవత్సరం ప్రొడ్యూస్ చేయటం సాధ్యం కాదేమోనవిపిస్తున్నది. ఫ్రీ మార్కెటులో హోల్ సేలర్సును అమ్ముకోమన్నారు. వారినే బయటకు ఎక్స్‌పోర్టు చేయమన్నారు, రిటైలర్స్‌కు నిబంధనలు వున్నందువల్ల అది సాధ్యంకావటంలేదు. కనుక యికముందు స్ట్రిక్ట్‌గా రూల్స్‌చేసి మనవద్ద ఎంతవుంది, ఎంత సర్‌ప్లస్‌వుంది, మిలిటరి పర్పస్‌కు ఎంత వుంది, ఫ్రీ మార్కెట్‌కు ఎంత కావాలి అనేవి నిర్ధారణగా తెలుసుకుని మొత్తం వాటివి కంట్రోల్ చేస్తే వైరైటీస్‌ను కంట్రోల్ చేస్తామని, ఫుడ్ వైరైటీస్‌ను కంట్రోలు చేస్తామని నేను అభిప్రాయపడుతున్నాను

శ్రీ వి. వి రమణ:—అధ్యక్షా, లాండ్ రెవిన్యూకు సంబంధించినంతవరకు ఎడిషినల్ ఎసెస్‌మెంట్‌కు సంబంధించి ఇదివరకు చాలాపరకు చర్చలు జరిగాయి కనుక ఆ విషయాలలోనికి నేను తిరిగి పోదలచుకోలేదు. ఈనాడు ముఖ్యంగా ఈవాంచారి సమస్యను ప్రభుత్వందృష్టికి తీసుకురాదలచుకొన్నాను విశాఖపట్టణంలోని ఈవాంచారి సమస్యనుగురించి ప్రభుత్వందృష్టికి అనేకసార్లు తీసుకురావడం జరిగింది. తక్కువ విస్తీర్ణం వున్నదానికి ఎక్కువ విస్తీర్ణం అనిచెప్పి వసూలు చేస్తున్నారని ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చాము. ప్రభుత్వం డిపార్టుమెంటును సువోమోటో ఆర్డర్ ఇచ్చినప్పటికీ దానిని అమలుజరుపకుండా హెచ్చు విస్తీర్ణంమీదనే వసూలుచేయటం జరుగుతున్నది. 4 ఎకరాలు వుంటే 12 ఎకరాలని రిజిష్టర్ చేసి 12 ఎకరాలకు వసూలుచేస్తున్నారు. ఆ లెక్కలను సరిచేసి రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్‌లో తరువాత సంవత్సరాలలో ఎడ్జస్ట్ చేయాలని కోరుతున్నాను. అటువంటి ఉత్తర్వులు ప్రభుత్వం ఇవ్వాలి. Pass books introduce చేశామని ప్రభుత్వం చెప్పుతున్నది. వాటివి అమ్ముచేసి తాలూకా ఆఫీసులకు పంపించటం జరిగింది అవి నిప్పులతో వున్నాయి. గ్రామాధికారులు మేము ఈ పుస్తకాలలో వ్రాయ

దలచుకోలేదని వ్రాసి సంతకం చెడుతున్నారు. తహసీల్దారు కలెక్టర్ల దృష్టికి తెచ్చినా వారు చర్య తీసుకోవటంలేదు.

(Mr. Speaker in the Chair).

ప్రత్యేకంగా సత్యాగ్రహం చేసినవారిమీద కక్ష సాధిస్తున్నారు. విశాఖ పట్టణం జిల్లాలో, అనకాపల్లి తాలూకాలోని కాళ్ళపల్లిగ్రామంలో ఒక అసామి సత్యాగ్రహంలో పాల్గొన్నాడనే ఉద్దేశంతో సత్యాగ్రహంజరిగిన మరుసటిరోజు ఆయనకు శిస్తు కట్టలేదని జప్తునోటీసు issue చేశారు. ఆయన నేను శిస్తు కడ తాను కాని నా విస్తీర్ణం ఎంత, నేను కట్టవలసింది ఎంత అని అడిగాడు. మేము చెప్పింది కట్టాల్సిందే అనిచెప్పి notice ఇచ్చారు. ఆ గ్రామంలోవున్న గ్రామాధికారి భూమికూడ ఈ రైతుపేర కలిపి శిస్తు వసూలుచేశారు. నేను ఎంత భూమికి ఎంత శిస్తు కట్టాలో నోటీసు ఇవ్వండి అని అడిగినా నోటీసు ఇవ్వకుండా చాటింపు వేయించటం జరిగింది. అతను శిస్తు కట్టాకకూడా అతని భూమి, అతను పండించిన పంట అతను hand over చేసుకోవచ్చునని చాటింపువేయించారు కాని వ్రాత పూర్వకంగా ఇవ్వలేదు. దానిపై cut motions కూడా వచ్చాయి గ్రామాధికారులు బంజరుభూములు ఆక్రమించుకొన్నా, ఫలసాయం తీసుకున్నా, చెట్లు కొట్టుకొన్నా వారిపై పిటిషనులు పెట్టినప్పటికీ చర్యలు తీసికోని సంఘటనలు వున్నాయి.

ఇక, బెల్లంగురించి క్రిందటి సమావేశంలోకూడా చెప్పటము జరిగింది. మేము మెమోరాండంకూడా ఇచ్చాము. ఫిబ్రవరి, మార్చినెల్లో చాలా బెల్లం తయారవుతుంది. ఇప్పటి కోటా ప్రకారంవస్తే గోడౌన్స్ విండి rate down అయే పరిస్థితివస్తుంది. 5 రూపాయలకు తగ్గకుండా చూస్తామని అన్నారు కాని పర్మిషన్ ఇచ్చే అధికారం కలెక్టరుకు ఇచ్చారు. 8వ తేదీవరకు export permits ఇవ్వమని, 8 నుండి 21 వ తేదీవరకు import permits ఇవ్వవలసిందని అన్నారు. 21వ తేదీ తరువాత import permit లేకపోతే కలెక్టరు export permit ఇవ్వమన్నారు. జనవరి ఫిబ్రవరి నెలల్లో అనకాపల్లి మార్కెట్‌లో వేయిటన్నులు లాప్స్ అయింది. లక్ష దిమ్మలవరకు మార్కెట్‌లోవున్నాయి. Godowns విండి ఇండ్లుకూడా అద్దెకు తీసికొని నింపిన పరిస్థితులు వున్నాయి. మార్చినెలలో ఈ నాటివరకు export permits ఇవ్వటంలేదు. వ్యాపారసంఘాలు కలెక్టరు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా, వారికి permits క్రమంగా ఇవ్వటంలేదు. అందువల్ల క్వింటాల్ 55 రూపాయలు వున్నది నేడు 44 రూపాయల వరకు పడిపోయింది. ఇట్టి పరిస్థితిలో ప్రభుత్వం చర్య తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. లేకపోతే బెల్లంతయారుచేసే రైతులకు తీవ్రనష్టం కలుగుతుంది. మార్చి, ఏప్రియల్

15 వరకు export సక్రమంగా జరిగితే నష్టంలేదు అందువల్ల ఇప్పటికైనా వెంటనే సరైన చర్యలు తీసికోవలసిన అగసరం వుంది.

ఇక, సహకారానికి సంబంధించినంతవరకు నేను ఇంచుమించు ప్రతి సమావేశంలోనూ ప్రస్తావిస్తున్నాను కాని ప్రభుత్వం ఏవిధమైన చర్య తీసికోలేదు.

షుగర్ కేన్ సెస్ ఉన్నది. ఈ సహకార ఫ్యాక్టరీలకు సంబంధించినంత వరకు అన్నిఫాక్టరీలకు కూడ షుగర్ కేన్ సెస్ అని తీస్తున్నారు. షుగర్ కేన్ సెస్ ఉపయోగించడంలో ఆ యా ఫాక్టరీలు, ఏ ఫాక్టరీకి చెరుకు వస్తున్నదని, ఆయా గ్రామాలకు త్రోవలు బాగుచేయించడం కొరకు ఈ సెస్ కోటా యిస్తున్నారు కాని అధ్యక్షా, ఈవాళ నేను స్పష్టముగా చెబుతున్నాను ఈ సెస్‌ను ఏ గ్రామాల నుంచి షుగర్ వేస్ వస్తున్నదో ఫాక్టరీలకు ఆ గ్రామాలకు కాకుండా, ఆ గ్రామాలకు తక్కువ ఖర్చుపెట్టి అసలు ఈ చెరుకుకు గాని లేపోతే ఫాక్టరీలకు గాని, ట్రాఫిక్‌కుగాని సంబంధము లేనటువంటి గ్రామాలమీద ఈవాళ వేలకువేలు డబ్బు ఖర్చుపెడుతున్నారు మీకు ఉదాహరణ కావలసివస్తే నేను చెబుతా, విశాఖపట్టణం జిల్లాలో తుమ్మపాల షుగర్ ఫాక్టరీ, The Anakapalli Agricultural and Industrial Co-operative Society ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి ఒక రోడ్ మీద షుమారు 60 వేలు ఖర్చుపెట్టాలి. ఆదే రోడ్‌ను ఈవాళ బ్లాక్‌టాపింగ్ చేయడానికి మళ్ళీ estimate తయారుచేశారు ఆ రోడ్‌పైన షుమారు 120 వేలు ఖర్చుపెట్ట దలచుకొంటే గవర్నమెంటు ఫాక్టరీకి ఏమన్నా ఒక చెరుకైనా వస్తుందా లేపోతే ఫాక్టరీకి లారీలైనా తిరుగుతాయా, ఫాక్టరీకి సంబంధించిన విషయాలు ఏమైనా ఉంటాయా అంటే ఏమీలేదు. మరి ఈ సెస్ గ్రామాలనుంచి అనేక గ్రామాలు, జిల్లాకలెక్టరుగారికికూడ అనేక మెమోరాండమలు ఇచ్చారు. మా గ్రామానికి కాలువ అడ్డంగా వున్నది, దానిమీద బ్రిడ్జి లేదు, లేపోతే రోడ్లు లేవు, మరి Defence of India Rules తీసుకొచ్చి, ఈ sugarcane supply కి సంబంధం పెట్టారు. మేము supply చేసే స్థితిలో లేముకాబట్టి ఈ సంవత్సరానికి మాత్రం దానిలోనుంచి exempt చేయండి మా గ్రామాన్ని అంటే వీలులేదు supply చేయాలి అంటారు ఈ డబ్బునేమో ఈ రకంగా దుర్వినియోగపరుస్తున్నారు. రెండోప్రక్కన రైతులకు ఇలాంటి అడ్డంకులు కలుగజేయడం అనేది జరుగుతూనే ఉన్నది. అధ్యక్షా, ఇంకొక విషయం ఈ పెనాల్టీలు విధిస్తున్నారు. Sugarcane Act ఈ సహకార చట్టానికి బైలాస్ దానిప్రకారంగా వచ్చినటువంటి ఈ sugarcane factory ల యొక్క బైలాస్-ఈ చెరుకు supply చేయడంలో Sugarcane Regulation Act కు, ఈ రెండింటికీ సంబంధంలేకుండా చాల disparities లో చాల చిక్కులతోటి ఉన్నాయి. కాని ఇది ఎన్నోసార్లు ఇక్కడ

తీసుకొని వచ్చాము. Factory అ తరఫున గవర్న మెంటుకు వ్రాశాను. ఏమీ ఖాతరు చేయడంలేదు. బైలాస్ ప్రకారం ప్రతి అసామి ఇన్ని టన్నులు తోలాలని ఉంటుంది కాని ఈ Regulation Act ప్రకారం కాంట్రాక్టు వ్రాస్తే వీరు ఆ point binding లేదని అంటున్నారు. మరి ఈ బైలాస్ ప్రకారం అయ్యవీరి చర్య తీసుకోవడమా, మేనేజ్ మెంటు Regulation Act ప్రకారం చర్య తీసుకోవడమా? ఈనాటికీ తేలకపోవటంవంటి పరిస్థితి అలాగనే బైలాస్‌లో చెరుకు ఇవ్వకపోతే వాటికి టన్నుకు రు. 10 లు వసూలుచేయాలని పెనాల్టీ అని చెప్పి వాళ్ళయొక్క బైలాస్‌లో ఉంటుందికాని Regulation Act ప్రకారం 8½ మాత్రం ఉంటుంది. ఏది అమలు చేయాలి, మేము సరియైన స్థితిలో లేము. Verify చేయండి అని చెప్పి factories Government కు వ్రాస్తే ఇంతవరకు వాటికి సమాధానం ఇచ్చినటువంటి పరిస్థితులు ఇంతవరకు లేనటువంటి పరిస్థితులున్నాయి. ఇకపోతే ఇక చిన్న సొసైటీలు ఉన్నప్పుడు 2, 3 సహకారసంఘాలు కానివ్వండి, లేక multi-purpose సంఘాలు కానివ్వండి, ఈ multi-purpose సంఘాలకు అన్నిటికీకూడ service co-operative అన్నారు. వాళ్ళమ credit, non-credit, activities అన్నీ చేయాలంటున్నారు కాని భూమి పరీక్ష మెంటు సహకారంమాత్రం ఎక్కడాకూడా లేదు మరి ఈ సొసైటీద్వారా బియ్యం అమ్మాలని అంటే food grain licence ఉంటేనే తప్ప 10 ఎకరాలపైబడ్డ బియ్యం నిలవచేయడానికి వీలులేదు. Food grain licence కు apply చేస్తే ఆ repayment నుండి రానేరాదు అలానే ఫెర్టిలైజర్సులో డీల్ చేయాలంటే District Agricultural Officer ఇవ్వాలి అయినకు apply చేస్తే వాటికి కూడ సమాధానం ఉండడంలేదు. ఈ రకంగా ఏ రకమైనటువంటి activity చేయాలన్నా ప్రచారానికిమాత్రం పనికివస్తున్నాయితప్పితే నిజానికి ఏ విధంగా వచ్చి మేము చేస్తామన్న సొసైటీలు ఎక్కడైనా ఉన్నట్లయితే వాటికి అవకాశం కలుగజేయడంలేదనిమాత్రం స్పష్టముగా తమ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతేకాక అధ్యక్షా, ఈ విషయంలో గ్రాంట్లు ఇస్తున్నారు. మొన్న మేము Assembly కి వచ్చేముందు అన్ని డిపార్టుమెంటులవారు చెప్పారు. Highways Department వారు 150 వేలు ఇచ్చారట. ఒక రోడ్ మీద ఖర్చు పెట్టమని ఇరిగేషన్ డిపార్టుమెంటుకు ఇచ్చారట లేపోతే minor irrigationకు ఇచ్చారు. కొన్ని లక్షలు, వేలు ఇస్తున్నారు. కాని లాభం ఏమిటి? మార్చి ఏ 15 వ తారీఖుకో మీరు లక్షల అక్షల డబ్బు ఇస్తే మార్చి నెలాఖరులోపు ఖర్చు పెట్టమంటే అది సాధ్యంకాక అది జరిగిపోయి డబ్బు వస్తుందేకాని పని జరుగదు. ఒకవేళ జరిగితే చాల పొరబాటుగా ఎందుకు పనికిరానిపని జరిగి డబ్బునుమాత్రం సక్రమంగా ఖర్చుపెట్టలేని పరిస్థితి వస్తుంది.

శ్రీ టి వి ఎన్ చలపతిరావు :—అధ్యక్షా, 1963 – 64 సంవత్సరానికి ప్రవేశపెట్టబడిన సప్లిమెంటరీ డిమాండ్సును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ 63–64 సంవత్సరం ఒక 4 రోజులలో ముగియనున్నదని తమకు తెలుసును, అధ్యక్షా అందువల్ల ఈ సంవత్సరములో ప్రధానంగా జరిగినటువంటి విషయములు ప్రజాభ్యుదయమునకు జరిగినటువంటి కార్యక్రమములు, ప్రజలకు ఈ విధానాలవల్ల కలిగిన కొత్తకష్టాలేమైనాఉంటే అవి పరిశీలించడం అవసరము అనేటువంటి దృష్టితో నేను తమ అనుమతితో ముఖ్యమైనటువంటి విషయాలమీద నా అభిప్రాయం మనవిచేస్తాను ఏ బడ్జెటు సెషన్‌లోను జరగనటువంటి ఒక చెప్పుకోదగినటువంటి విషయం ఈ సంవత్సరం బడ్జెటు సెషన్‌లో జరిగినదని తమకు తెలుసు ఆది మన ముఖ్యమంత్రులలో మార్పు సంజీవరెడ్డిగారు ఒక సిద్ధాంతం కోసం రాజీనామాఇవ్వడం తరువాత వారిస్థానంలోకి బ్రహ్మానందరెడ్డిగారు ఎన్నిక కావడం, ఆ ఎన్నిక విజయవంతంగా జరిగి సంజీవరెడ్డిగారి కాలంలో మాదిరి బ్రహ్మానందరెడ్డిగారి కాలంలో చాల విజయవంతంగా ఈ కార్యక్రమం అంతాకూడ ఏమి మార్పుజరగలేదా అన్నట్లుగా జరిగిపోవడం మనకు ఇక్కడ ఉన్నటువంటి stability, బలానికి శుభసూచకమనిచెప్పి వేరుగా నేను మనవిచేయవలసిన పని లేదు. ఈ సందర్భంలో గత 30 రోజులనుంచి జరిగినటువంటి చర్చలవల్ల తేలింది ఏమిటంటే ఇక్కడ పనిపాటన పక్షంలోనుండి కానివ్వండి, ప్రతిపక్షంలోనుండి కానివ్వండి స్థూలంగా వచ్చినటువంటివి రెండు :—(1) ఈ అధికపన్నులవల్ల కొందరు ఆస్థిఉన్నటువంటివారు అంతా బాధపడుతున్నారని, (2) అధికధరలవల్ల, ఇవి రెండూ స్థూలంగా చూచినట్లయితే ఒకవిధంగా యదార్థమే మనము ఈ పంచవర్ష ప్రణాళికలద్వారా మన సంపదను పెంచుకోవాలని నిర్ణయం చేసుకున్నపుడు అధికడబ్బు కావలసివస్తుంది. అధికడబ్బుకు అధికపన్నులు లేకుండా ఇది అంతా ఈ కార్యక్రమం పూర్తిచేయడం అసాధ్యం అయినటువంటి విషయం కాని పదేపదే చెప్పినప్పటికిని దీనినిగురించి సంతృప్తి లేకపోగా కొత్తగా సత్యాగ్రహ ఉద్యమముకూడ సాగుతున్నది. ఆ సత్యాగ్రహ ఉద్యమాన్ని విరమించుకోవలసినదని, వారు చెప్పినటువంటి అన్నివిషయాలు కూలంకషంగా పరిశీలించి మన ముఖ్యమంత్రిగారు విజ్ఞప్తిచేశారు నిన్నటి సమావేశంలో. బహుశః ఆవిజ్ఞప్తి వృధాపోదనిచెప్పి నేను ఆశిస్తున్నాను. కాని ఆ సందర్భంలో నేను మనవిచేయవలసినది ఏమిటంటే ఈ రోజున పన్నులభారం ఎవరిమీద ప్రధానంగా ఎక్కువగా ఉన్నదనేది మనము పరిశీలించాలి. మనకు తెలుసును అధ్యక్షా, direct taxes, indirect taxes అని రెండుఉన్నాయి. ముఖ్యంగా ఈ excise duties కనుక చూచినట్లయితే దీనికి ఈ నివేదిక ప్రకారంగా చూచినట్లయితే 1105.91 crores excise duties వల్లగాని customs వల్లగాని కేంద్రబడ్జెటునుబట్టి చూస్తే తెలుస్తుంది ఈవిధముగా

కూడ ఆస్తిపన్ను లేనటువంటివారు భావిస్తున్నటువంటి సంగతి మీకందరకు తెలిసిన విషయమే. ఇక direct taxes కనుక చూచినట్లయితే 64—65 సంవత్సరంలో proposed taxes లేకపోయినప్పటికిని 578 కోట్లుచిల్లర direct taxes ఉన్నాయి. కనుక indirect taxes చాలాపు రెట్టింపు ఉన్నాయి. వీటన్నిటినికూడ భరిస్తున్నవారు, direct taxes భరిస్తున్నవారు సెంటో కుంటో ఉన్నవారు భరిస్తున్నారు. ఈ indirect taxes కు ఏమీ లేనటువంటివారు ముఖ్యంగా fixed incomes గల మధ్యతరగతివారు, ఈ ఉద్యోగస్థులు, ఏమీ ఆధారం లేనటువంటి, ఆస్థి అనేటటువంటిది లేనివారే ఈ indirect taxes అన్నికూడ భరిస్తున్నారనే టటువంటి విషయం మనకందరకుకూడ తెలిసినటువంటి విషయమే. అలాంటప్పుడు ఏదో ఏకొద్దోగొప్పో ఆధారం ఉన్నవాళ్ళమీద ఆదనపుపన్ను పడినదని, సత్యాగ్రహం చేయడం సమంజసమా లేక నిజముగా indirect taxes ఏదీ ఆధారము, ఆర్థికస్తోమత లేకుండా ఈ indirect taxes అన్నిటినీకూడ భరిస్తూ వారికి ఇక్కడ ప్రతినిధులుకూడ ఎక్కువ చెప్పుకొనేవారు లేనటువంటి పరిస్థితిలోని వారినిగురించి మనం విచారించడం అవసరమని అనేది అధ్యక్షా ఈ సభవారు ఆలోచించవలసి ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. అందువల్ల ముఖ్యంగా నేను మనవి చేసేది ఈ direct taxes ను గురించి ఇంత ఆందోళన సత్యాగ్రహము రెండురోజుల నుంచి జరిగినాకూడ వచ్చినటువంటి ఫలితం ఏమీలేదు. కనుక మన ముఖ్యమంత్రిగారి విజ్ఞప్తిని పురస్కరించుకొని తప్పకుండా ప్రతిపక్షమువారు సాగిస్తున్న ఈ సత్యాగ్రహాన్ని విరమించి రాష్ట్రంలో అనుకూల వాతావరణాన్ని, శాంతియుత వాతావరణాన్ని కనుక సృష్టించినట్లయితే నిజముగా వారు చెప్పినట్లు వారు వేసినటువంటి కమిటీ వారిఎదుట ఉన్నటువంటి కష్టనష్టాలను కనుక రైతులు వచ్చి స్వయంగా మనవిచేసుకున్నట్లయితే, ప్రభుత్వం పరిశీలించి వాటికి తగిన సదుపాయాలు చేయడానికి ఎప్పుడూకూడ ఎటువంటి అభ్యంతరము ఉండదని అనుభవరీత్యా మనము తెలుసుకొన్నాము ఈ అదనపు లెవీచట్టం మొదట వచ్చినప్పుడు కొన్ని అభ్యంతరాలు, కొన్ని వ్యతిరేక సూచనలు చేశారు. వాటిని పరిశీలించి ప్రభుత్వం వెంటనే ఈ మార్పులను చేయవలసినవి చేసినది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అసలు సత్యాగ్రహం అనేది లేకుండా ఈ బడ్జెటు సెషన్‌లోనే ప్రతిపక్షంవారు అందరూకూడ రైతు పవిధముగా బాధపడుతున్నాడో అనేటటువంటి విషయాన్ని ప్రభుత్వపక్షానికి నచ్చజెప్పినట్లయితే తప్పకుండా దీనంబరు నాటికైనా వారు వాంఛించినటువంటి మార్పులు రావడానికి అవకాశం ఉంటుందేమో; అలా చేయకుండా ఈ సత్యాగ్రహ ఉద్యమము అనిపెట్టి నిజముగా రైతులే కొంత హానిచేశారేమో అనే అభిప్రాయం, అనుమానం, ఆందోళనభావ

నాకు ఉన్నది తప్పకుండా ఇవన్నీకూడ దృష్టిలోపెట్టుకొని ముఖ్యమంత్రిగారి విజ్ఞప్తిదృష్ట్యా ఇది పునఃపరిశీలనచేసి సత్యాగ్రహం తప్పనిసరిగా బహుళ విరమించాలని చెప్పి నేనుకూడ అభిప్రాయపడుతున్నాను మరొకవిషయాన్ని ఈ సందర్భంలో మనవిచేయవలసినది. అసలు పన్నులు అనేది లేకుండాకనుక చేయాలన్నట్లయితే చాల ఉత్తమంగా ఉంటుంది దానికి నేను ఇదివరకు 2, 3 సార్లుకూడ చెప్పాను ఈ రైత్వారీ సెటిల్‌మెంటు అనేది ఇంగ్లీషు సామ్రాజ్యవాదులు తీసుకొచ్చి పెట్టారు. అందువల్ల భూమి ఉన్నటువంటి రైతులకు మాత్రమే ఈ పన్ను ఎక్కువ అయినదని ఆందోళన చేయవలసినటువంటి అవసరం ప్రతిపక్షానికి ఈ ఎసెంబ్లీ లోపల, బయటకూడ అవసరం కలిగింది అలాలేకుండా ఈ రైత్వారీ సెటిల్‌మెంటు అనేటటువంటిదానిని స్థానంలో village settlement పూర్వం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మనపై పరిపాలనకు రాకపూర్వం ఉన్నటువంటిది villagewari settlement కనుక చేసినట్లయితే రైతుకు పన్నుభారం ఎక్కువగా ఉన్నది. రైతు కానివాడికి పన్ను లేదు అనేటటువంటి ఈ తేడాఅంతాకూడపోయి నేను ఇదివరలో మనవిచేసినట్లు మనం భువనేశ్వర్‌లో చేసిన సామ్యవాద తీర్మానానికి చాల దగ్గరకు ఆంధ్రప్రదేశ్ ముందడుగు వేస్తున్నట్లుగా రుజువు అవుతుంది కనుక అది ప్రభుత్వంవారు పరిశీలించాలని చెప్పి మీద్వారా వారికి నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా. తరువాత మరొకవిషయం ఇప్పుడు నేను కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈ బ్రోతెల్ హౌసెస్ raid చేయడం—అనగా—గుంటూరు, విజయవాడ పట్టణాలలో ఇది చాల ఎక్కువగా ఉన్నదనిచెప్పి అభిప్రాయపడ్డారు. ఎందువల్ల రోజురోజుకు అక్కడ ఏన్టి ప్రాతల్ ఆక్టు అనేది ఉన్నప్పటికికూడ ఎందుకు ఇలా సమాజంలో ఇలాటి మార్పువస్తున్నది సమాజములో ఈ అవినీతి ఎందుకు ప్రబలుతున్నదని ప్రభుత్వంవారు పరిశీలించడం చాల అవసరం. ఏదో ప్రశ్నలకు జవాబుచెప్పి పోలీసువారు వెడుతున్నారు. ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు లాప్రకారం వారు శిక్షిస్తున్నారు అనేటటువంటి దానితో తృప్తి పడకుండా ఎందుకు సమాజంలో ఈ మార్పువస్తున్నది, దానిని ఎలా అరికట్టాలి అనేటటువంటి విషయాన్ని కనుక ప్రభుత్వంవారు సీరియస్‌గా ఆలోచించకపోయినట్లయితే మన సమాజానికే చాలపెద్ద గొడ్డలిపెట్టు అవిచెప్పి ఈవిధంగా నైతిక విలువలు పడిపోయినట్లయితే socialism వచ్చినప్పటికిని ఆర్థికరంగంలో, సాంఘికంగా మనం ఎక్కడకు పోతున్నాము అనేటటువంటి ప్రమాదాన్నికూడ మనం గుర్తించవలసిన అవసరంఉన్నదని అధ్యక్షా, మీద్వారా మంత్రివర్గానికి నేను మనవి చేసుకుంటున్నాను ఈ సందర్భంలో మరొకవిషయంకూడ మీ దృష్టికి తీసుకొని రావలసి ఉంటుంది.

ఈ సందర్భంలో మరొకవిషయం ప్రభుత్వము దృష్టికి తీసుకురావలసి యున్నది. ఇంగ్లండులో ఇటీవల ఇటువంటి పనులు జరుగుతున్నట్లుగా, ముఖ్యంగా Church compound లో ఈవిధమైనటువంటి అవినీతిచర్యలు జరుగుతూ ఉండడం Arch Bishop of Counterbury దృష్టికివచ్చి, వారువెంటనే Health Ministerకు వ్రాస్తే, వారు వెంటనే ఒక Royal Commission వేసి ఎందుకని ఈ యువకులలో ఇలాంటి సాంఘికమార్పు వస్తున్నదనేవిషయం వారు పరిశీలించి పార్లమెంటు ఆ నివేదికనంతా కూడా చర్చించుకొన్నట్లుగా కూడా వార్తాపత్రికలద్వారా మనము తెలుసుకొంటున్నాము. అందువల్ల మనప్రభుత్వము మనకేమి ఫరవాలేదు, విజయవాడలో 300 మంది arrest అయినారు, గుంటూరులో 300 మంది arrest అయినారు. మిగతా పట్టణాలన్నీ బాగున్నాయని ఒక సంతృప్తికర మైనటువంటి ఒక self-complascent view తీసుకోకుండా ఈ immoral traffic ను అరికట్టడానికి గట్టిచర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా బస్తీలలో ఇటీవల చూచినట్లయితే, ఈ lodging houses పెరిగిపోతున్నాయి గత Budget సంవత్సరాని లెక్కవేసి చూచినట్లయితే, ఒక్క విజయవాడ పట్టణములోనే చాపాపు రెట్టింపుసంఖ్య పెరిగింది అంతే అతిశయోక్తిలేదు. సమాజములో ఒక ప్రళయ మైనమార్పు అకస్మాత్తుగా వస్తూ ఉన్నందువల్లనే ఇలాంటి lodging houses కూడ పెరగడానికి అవకాశము ఏర్పడుతున్నది. వీటిద్వారానే ఈ అవినీతికరమైన కార్యక్రమం అంతా జరుగుతున్నట్లు భోగట్టాఉన్నది. అందువల్ల నేను ముఖ్యంగా ప్రభుత్వానికి మనవిచేసేది—దీనిని అరికట్టడానికి ఒక కమిటీని నియమించి దీనికి గల కారణాలను ఆన్వేషించి, వాటి నివారణకు కృషిచేయాలని నేను వినయ పూర్వకంగా మనవిచేసుకుంటున్నాను తదుపరి, taxes విషయంలో, ఇప్పుడు ఈ రైత్వారీవిధానము అమలుకోండి, ఇంకొకటి అనుకోండి, property taxes గాని, income tax గాని, ఇవన్నిగనుక పెట్టినట్లయితే, ఈ ఆందోళన, ఈ ఆరాచకం అనేది తప్పదు. అందువల్లనే మన జాతిపిత మహాత్మాగాంధీగారు ఏవాడో చెప్పారు. మన Constituent Assembly సమావేశముఉన్న time లో వారు ఒక ప్రభ్యండమైన నివాదం చేశారు. మనము ఏరకమైన Constitution నిర్మాణం చేసుకోవాలనేటటువంటి విషయంలోకూడ గాంధీగారు చెప్పినవిషయం ఈసభవారికి జ్ఞాపకం చేస్తున్నాను. ఈ విధానంగనుక ఉన్నట్లయితే, the tax payers and tax eaters అని ఈ ఇద్దరు ఉంటారని గాంధీగారు చెప్పారు. అది మనం ఈరాల మన కళ్ళ ఎదుట చూస్తూనే ఉన్నాము. ఈరోజు రైత్వారీ settlement ఉన్నందువలన సమాజములో ఉన్నటువంటి ఏదో కొద్దిమంది 40, 50 percent విధోరకంగా direct taxes కడుతున్నారు, మిగతా 60 percent మంది tax eaters గా తయారైవారు. ఈ tax payers, ఈ tax eaters ఇచ్చేటటువంటి డబ్బు భాతిపాల

వందువల్లవే ఈరోజు ఆందోళనలు, నిరశనప్రకాశాలు, సత్యాగ్రహాలు చెలరేగుతున్నాయి. అందువల్ల ఇప్పటికైనా, 16 సంవత్సరాలు పరిపాలన అనుభవాన్ని దృష్టిలోపెట్టుకొని మన జాతిపిత మహాత్మా గాంధీగారు ఇచ్చిన సలహాప్రకారం ఈ tax payers tax eaters ఎటువంటితేడా లేనటువంటి సరియైన సమాజాన్ని, సామ్యవాద సమాజాన్ని సృష్టించుకోడానికి ఈ ప్రభుత్వము తీవ్రమైన కృషిచేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను దీనికే సర్వోదయ సమాజమని వినోభాజీగారు నామకరణం చేశారు. ఈ సర్వోదయ సమాజాన్ని స్థాపించడానికి చర్యలు తీసుకొన్న మొదటి ప్రభుత్వముగా బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వంక్రింద పనిచెస్తున్న ఈ ప్రభుత్వము పేరుగడిస్తుందని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చి నందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను...

శ్రీ ఎం. రంగోపాలరెడ్డి.—అధ్యక్షా, ఇప్పుడే మంత్రిగారు ఇచ్చిన కాదిశాలు చూస్తే రెవెన్యూ పద్దుక్రింద 56 వ పేజీలో D. A. to menials Rs. 10 900/— అని వ్రాసిఉన్నది. ఏదైతే మన Constitution ప్రకారంగా దేశంలో ఉన్నవాళ్ళందరు ఒకటే అని అనుకొంటున్నామో, అందరికీ సమాన గౌరవప్రపత్తులు ఉన్నాయని అనుకొంటున్నామో, అటువంటి దేశంలో D.A. to menials అనేమాటలు, అది మన spirit of the constitution కు వ్యతిరేక మని, it is also repugnant to the spirit of the constitution అని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఆ శబ్దాన్ని వెంటనే దీంట్లోనుంచి తీసివేయడమే కాకుండా, అన్ని డిపార్టుమెంటులకు వెంటనే ఒక circular ఇచ్చి అటువంటి శబ్దము ఇ మీదట ఎవరుకూడ వాడకూడదని, వాడినట్లయితే వాళ్ళు దండనీయ అర్హులు అవుతారని ఆదేశాలు ఇవ్వవలెనని తమద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రెండవ విషయము, మన మంత్రుల భత్యాలలో 18 వేలు రూపాయలు తక్కువ చేసుకున్నామని వ్రాశారు. మంత్రులు పర్యటన ఎందుకు చేయవలసియుంటుంది ? గ్రామ levelలో, తాలూకా levelలో, జిల్లా levelలో administration ను పర్యవేక్షణ చేసేందుకుగాను, దానిని సరిగా చేసేందుకుగాను పోవలసియుంటుంది. రెండవది, ఉత్పత్తి పెంచాలని, ఎవరైనా జాప్యం చేస్తున్నారా అని చూడడానికి వాళ్ళు పోవలసియుంటుంది. అందువలన, అటువంటి ముఖ్యమైనవాటికిగాను వారి పర్యటనలు ఉన్నవిగనుక వాటిని వారు తక్కువ చేసుకొని ఏదో గంభీరంగా emergency దృష్ట్యా మేము 18 వేల రూపాయలు తక్కువ చేసుకొన్నామని అనిచెప్పితే, వాకుమాత్రము ఏమి అనిపిస్తుంది అంటే ఆ 18 వేలు మీదు మిగులిస్తూ ఉంటే, 18 కోట్లరూపాయలు నష్టము అవుతున్నదేమో, ఉత్పత్తిదృష్ట్యా చూస్తేనని నేను అనుకొంటాను. అందువల్ల రేపుబ్రొద్దున వాళ్లు

అనవచ్చు. మేము మొత్తము tours cancel చేసుకొన్నామని. దానితో ఈ శాసనసభగాని, ఎవరైనాగాని తృప్తిపడరు, సంతోషపడరు. అందుచేత మంత్రులు పర్యటనచేసే ముఖ్యోద్దేశాలు ఇవేరెండు అయినట్లయితే, ఈ 18 వేలుకాదు, 60 వేలుగాని, లక్షరూపాయలుగాని మాకు ఎక్కువకావాలి, మేము ఇన్నిపనులు చేసినాము, ఇంత ఉత్పత్తి సాధించినాము, administration అంతా clear గా efficient గా చేసేటట్లు చేసినాము అని వారు ఈ సభముందు పెడితే చాల సంతోషిస్తాను. రెండవది, ఈ ధరలవిషయం చాలా దుమారం లేస్తున్నది. బియ్యం ధర తక్కువ ఉన్నదని మంత్రిగారు పదేపదే ఢిల్లీకివెళ్ళి వాళ్ళను అభ్యర్థిస్తున్నారు. వారిని అడుగుతున్నారు, ఈవిధంగా కొన్ని సూచనలు మనము చేస్తున్నాము, ఈవిధంగా పత్రికలలో వస్తున్నది కాని, ఈ ధరనిర్ణయానికి ఇప్పుడు సాధారణంగా మన industrial production లో ఏమిచేస్తున్నారు, ఆ విషయమై ఎక్కడైనా representation వస్తే దానిని Tariff Commission కు అప్పజెప్పుతున్నారు. ఇప్పుడు sugar విషయమైగాని, cement విషయంగాని, coal విషయంగాని, ఏ విషయం తీసుకొన్నా, ఒక్కొక్కవస్తువు 3, 4 సంవత్సరాలకు లోపల Tariff Commission కు refer చేసి దానిధరలు నిర్ణయం చేస్తున్నారు అందువల్లనేని సిమెంటుధర, ఉక్కుధర, tyres ధర, tubes ధర ఇటువంటివన్నీ Trriff Commission ముందుకుపోయి అప్పుడప్పుడు వాడు revise చేస్తూ ఉంటారు. అదేవిధంగా, ఈ agricultural production విషయంలో ఎందుకు చేయకూడదు అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుకంటె, ఏదైనా ఒక scientific basis ఉండాలని, 18 రూపాయలు అని వాళ్లుఅంటె, 18 రూపాయలు ఇవ్వండని మనము అంటె, where is the scientific basis? What is the basis on which you are asking? Cost of production ఏమి, దానికి అయ్యేఖర్చు వంటి ఖర్చులు ఏమిటి...ఎట్లయితే industrial production కు Tariff Commission కు అప్పజెప్పితే, వాళ్ళు ప్రతిపిషయము విచారించుకొంటారో అదేవిధంగా ఈ agricultural production ను కూడా వాళ్ళకు అప్పజెప్పడానికి మనకు భయము ఎందుకని అడుగుతున్నాను. ఎందుకంటె, రైతుల దగ్గరనుంచి effective representation ఎప్పటికికూడారాదు. ఏదో అక్కడక్కడ కొంతసత్యాగ్రహము జరుగుతున్నదంటె, దానిని అపహాస్యంచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకోసం నిజంగా దేశంలో ఉత్పత్తి పెరగాలంటె దానిని Tariff Commission కు అప్పజెప్పాలని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎందుకంటె ఇప్పుడు వ్యవసాయం చేసేవాళ్లయొక్క పరిస్థితి దినదినము క్షీణించిపోతున్నది. గవర్నమెంటు figures ప్రకారం, మన agricultural production 1951 నుంచి 61 వరకు 40 per cent పెరిగింది. ఇదే కాలములో industrial production 100 per cent

పెరిగింది. అంటే industries లో యజమానుల ఆదాయం cent percent పెరిగితే, వ్యవసాయం చేసేవాళ్ళ ఆదాయం 40 per cent పెరిగిందన్నమాట. మన జాతీయాదాయంలో వ్యవసాయంలోని ఆదాయం 1951లో 51 percent ఉండినది, ఇప్పుడది క్రమేణా తగ్గి 47 percent కు వచ్చింది. కాని అదే మునుపు మన జాతీయాదాయంలో, industrial ఆదాయం పోలిస్తే, 49 percent ఉండినది. ఇప్పుడు 53 percent అయింది అయితే 47 percent of our national income is being shared by 80 percent of our village folk కాని 20 percent of the industrial people are enjoying 53 percent of the national income. ఆ దృష్ట్యా చూచినా గాని, ఈ agriculture చేసేవాళ్ళమీద ఏమాత్రం బరువు పడకూడదని నేను అనుకొంటున్నాను. బరువుమోపితే, ఎవరికైతే శక్తిఉన్నదో, వాళ్ళమీద బరువుమోపాలని నేను మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే, రైతులవద్ద మిగులు ఏమీ మీరు ఉంచకండని నేను చెప్పుతున్నాను ఎంత మిగిలితే అంత తీసుకొనిపోండి. కాని వాళ్లకు కొద్దోగొప్పో investment కోసం పైకం ఇవ్వండి వారికి అప్పులు ఇస్తున్నామని అనవచ్చు. నిజమే, వారికి అప్పులు ఇస్తున్నారు అప్పులుఇస్తే గ్రామాలలో వాడే భాషలో చెప్పాలంటే, నీకు ఇకలి కా పోతే నేను మందు ఇస్తా నీ దగ్గరఉన్న సద్దెన్నము నాకు ఇవ్వు అన్నట్లున్నది ఈ arguments అందుకోసం తయారుచేసే ఈ స్టేజిలో అయినా ఒకటిరెండు సంవత్సరాలవరకు రైతులు వ్యవసాయం స్వంతంగా చేసుకునే పరిస్థితులుండవో అంతవరకు అదనపు భూమిశిస్తు ఆపాలని కోరుతున్నాను

అవినీతి విషయం మాట్లాడుతున్నారు లంచాలు అనేవి ఎందుకు ఇస్తున్నారు? ఇవ్వకుండా ఉండరాదా, అంటున్నారు మంత్రులు పర్యటనకు వెళ్ళినప్పుడు ఏదైనా ఆఫీసుకుపోతే ఆ ఆఫీసులో పెట్టుకొన్న అర్జీలు ఎన్నిరోజులు పెండింగులో ఉంటున్నవో చూడాలి. లంచం ఇవ్వకపోతే కాగితాలు కదలవు అనే భయంతో ఇస్తున్నారుగాని, లేకపోతే లంచం ఇవ్వాలవి సరదా ఎవరికీ ఉండదు. పెద్దపెద్ద ఇండస్ట్రియల్ మేగ్నేట్స్ సంతోషంకోసం ఇస్తారేమోగాని రైతులు ఇవ్వటానికి ఒకటే కారణం చిన్నరైతులు తాసీలులో అప్లికేషన్ పెట్టితే ఎన్ని డైనా 5 పైసల కార్డుమీద రిప్లయిపోయిందా? అంటే లేదు మంత్రులు పర్యటనకు పోతుంటారు ఊరేగింపులుంటాయనుకోండి, అవి రాత్రి 10 గంటలతరవాత పెట్టితే సరిపోతుంది. తక్కిన కార్యక్రమం, straight గా అక్కడ ఆఫీసులోకి పోయి క్లర్కుముందర కూర్చొని ఏమేమి కాగితాలు ఎన్నెన్ని రోజులనుంచి పెండింగ్‌లో ఉన్నవోచూచి, పనిచేయనటువంటివారిని, నలుగురినో, పదిమందినో,

నూరుమందినో, మెయ్యిమందినో సస్పెండ్ చేయండి. 20 జిల్లాలున్నవి, 18 మంది మంత్రులు ఉన్నారు. సంజీవరెడ్డిగారున్నప్పుడు పెట్టిన కార్యక్రమం మంచిదే. అదే స్థాయిలో ప్రోమతతో, పట్టుదలతో పనిచేస్తామని హామిఇచ్చారు. ఆ పద్ధతి వదవ వచ్చును ప్రతి డిస్ట్రిక్టు 8రోజులు పోతానని, అక్కడ ఉంటాను, ఏ గ్రామానికి పోయేది తెలుపను, అని సంజీవరెడ్డిగారు చెప్పిన కార్యక్రమం సజీవంగా ఉన్నదా అని అడుగుతున్నాను అసెంబ్లీ పూర్తికాగానే మంత్రులందరూ డిస్ట్రిక్టులో ఒక్కొక్క గ్రామానికిపోయి ప్రజల సాధకబాధకాలు చూడాలి. మంత్రిగారు గ్రామానికి వస్తారు అనగానే ఆఫీసర్సుపోతారు, అట్టహాసంచేస్తారు, ఒక గంటులోపల ఆ కార్యక్రమం ముగియగానే ఎక్కడివారు అక్కడికిపోతారు మళ్ళా Goldsmith చెప్పినట్లు "It becomes again a deserted village" ఒకదినం ఆ గ్రామంలో stay చేయండి. డాక్ బంగళాలో stay చేయుటఎందుకు? మంత్రులు వదవ మూఅగ్రామములనుంచి, చిన్న గ్రామాలనుంచి వచ్చినవారే. కష్టాలుపడి జైల్సుకు వెళ్ళినవారే. వారు డాక్ బంగళాలలో ఎందుకుఆగుతారు? కాని మంచి ఇండ్లలోనే ఉండండి. మంత్రులు కనీసం నెలకు రెండుమూడు రోజులయినా గ్రామాలలో camp చేసినట్లు అసెంబ్లీలో రిపోర్టుఇస్తే బాగుంటుంది. వారు చిన్న కుటుంబాలనుంచి వచ్చినవారై నాగాని చాల కాలంనుంచి పెద్దపెద్ద వారితో సంబంధ పర్చుకొనినది. గ్రామాలకుపోతే ఏమనుకుంటారు? గ్రామాలకు పోయినప్పుడు రాత్రి పూటఉంటే ఒక్కొక్కరైతు, ఒక్కొక్కకూలి వచ్చి ఏమిచెబుతాడో వినాలి. కరీంనగర్ జిల్లాలో ఒక జమీందారు రెండు వేల ఎకరాల గవర్నమెంటుభూమి పెట్టుకొని అందులోకి ఎవరిని రానివ్వకు నేనుపోయి కలెక్టరుకు చెప్పాను. ఆయన confidentialగా తాసిల్దారుకు వ్రాశాడు—పోయి secretగా విచారణ చేయాలని ఆయన పోయి గ్రామాధికారిని అడిగాడు . ఏమయ్యా, ఈ ఊళ్ళో రెండువేల ఎకరాలభూమి ఉన్నదిట, జమిందారు అందులోకి ఎవరినీ రానివ్వటంలేదుట, ఏమిటి, అంటే, 'లేదు, అందరూ మేపుకుంటున్నారు' అన్నాడు ఆయన. ఇట్లాంటి విషయాలు మంత్రులకు తెలియాలంటే గ్రామాలకుపోయి అక్కడఉంటే రాత్రో, పగలో, ఎప్పుడోవచ్చి ప్రజలు తమ కష్టసుఖాలు చెప్పగలుగుతారు. మంత్రులు ఈవిధంగా పర్యటనచేస్తే దేశానికి మేలు అవుతుంది. దేశంలో ఎమర్జెన్సీ—అత్యవసర పరిస్థితి ఉన్నది అంటున్నాము. దానికి చాలా మాపించాలి. అత్యవసర పరిస్థితి అని కాగితాలమీద ఉంటోందిగాని ఆచరణలో, కార్యక్రమాలలో నడవటంలేదు...

శ్రీ జి. శ్యామసుందరరావు:— అధ్యక్షా, ఈ అదనపుఖర్చుల పట్టుంగురించి శాసనసభలో, బయట జరుగుతున్న ఆందోళన శాంతియుతమైన సమ్యాగ్రహాలు, దాని వెనుక లతలాడుతుంది ప్రజలు ప్రదర్శనలుచేసి నిరసన తెలియజేయటం, ఇవ్వి

జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం కదలకపోవటం, ప్రజాస్వామ్యాయండు ప్రభుత్వానికి ఉన్న దృక్పథం ఏమిటో అర్థం అవుతోంది. నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పిన జవాబులో ఏమీ స్పష్టంగా చెప్పలేదు. పైగా సత్యాగ్రహం విరమించుట ఉచిత మని పదేపదే చెప్పుట భావ్యంగా లేదు. చలపతిరావుగారు ఇతర సభ్యులు మాట్లాడినదానిలో లంచగొండి విధానం రోజురోజుకు పెరిగిపోతోందని, అలాగే వ్యభిచారంకూడ పెరుగుతోందని స్పష్టంగా చెప్పారు ఈ వ్యభిచార కేంద్రాలు అన్ని ముఖ్యపట్టణాలలో పెరగటమేకాకుండ ఇవి అనేకమంది హత్యలకు వాటికి, కేంద్రాలుగా తయారయినవి. నిన్న ఆంధ్రపత్రికలో పడింది – ఆంధ్రప్రదేశ్ నుంచి బొంబాయిపట్టణానికి వ్యభిచారకేంద్రాలకు ఆడపిల్లలను దొంగిలించి పంపిస్తున్నారని అటువంటికేసు ఏలూరు–హనుమాన్ జంక్షన్ వద్ద పట్టుబడిందనిఉన్నది, ఆ తీసుకువెళ్లబడే బాలికలు మిమ్ములను సినిమాలో చేరుస్తాము, పెద్ద ఆదాయం వస్తుంది, సినిమాలో నడుస్తున్న మా అమ్మాయి ఎంత అందముగా ఉన్నదో చూడు అని ఫొటో చూపించి భ్రమింపజేసి వారిని మద్రాసుకు తీసుకువెళ్తుతామని ఇటు హైదరాబాదునుంచి బొంబాయికి తీసుకువెళ్ళి అక్కడ బయటకురాకుండ నిర్బంధించి వ్యభిచారవృత్తికి బలాత్కారముగా గురిచేయడం అనే కేసు బయటపడటం అది ఇప్పుడు విచారణ జరుగుతున్నట్లు తెలిసింది మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 15 సంవత్సరాలకు పైగా అవుతున్నది, సోషలిజంవైపుకు వెళ్తుతున్నామని, సాంఘికంగా, ఆర్థికంగా అనేక మార్పులు తీసుకురావాలని అనుకుంటూ ప్రజాస్వామికంలో రోజురోజుకు చైతన్యం పురికొల్పాలని అనుకుంటూన్నప్పుడు ఇవాళ పత్రికలలోమాచే వార్తలు, ఆచరణలో జరుగుతూన్న వాస్తవిక విషయాలు చూస్తే, మనం ఇంకా మెనక్కు వెళ్తుతున్నామనేది అర్థం అవుతుంది ఇటీవల పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో జరిగిన హత్యఉదంతం మీ దృష్టికి తెస్తాను. తూర్పు గోదావరిజిల్లా సఖినేటిపల్లికి సంబంధించినటువంటి వల్ల కృష్ణమూర్తి అనే అతనిని హత్యచేయుటకోసం, స్థానికంగాఉన్న పెద్ద ఆసాములు, భూస్వాములు, వారికి ఉన్న కుటుంబకతలతో ప్రయత్నంచేశారు. అతను బొంబాయి పారిపోయి రెండు దఫాలు తప్పించుకొన్నాడు. మూడవదఫా అతనితో స్నేహంచేసినట్లుచేసి, అతనితో కలిసి త్రాగుతూ, పాతకతలు మరచిపోయినట్లు అతనిని భ్రమలోపెట్టి చివరకు ఫిబ్రవరి 18వ తేదీన నర్సాపురం సినిమాకు వెళదామని తీసుకువచ్చారు, ఆ రాత్రి ఏమిజరిగిందో తెలియదు. అ మరునాడు అతనితో స్నేహంచేసి తీసుకు వచ్చిన వ్యక్తి తిరిగి సఖినేటిపల్లి వెళితే, మావాడు ఏడి అని బంధువులు అడిగితే, అతను ఏమయ్యాడో తెలియదని చెప్పడం, చివరకు రాజోలు పోలీసుకు, నర్సాపురం పోలీసుకు రిపోర్టుచేసినప్పుడు ఫిబ్రవరి 18వ తేదీన జరిగిన ఉదంతంగురించి మనీ తర్వాత తీసుకొనకుండ, ఆ వ్యక్తి చనిపోలేదని పోలీసులు ఎంక్వయిరీ చేయ

కుండ, నిర్ధారణచేసుకోకుండ చెప్పటం చాల విచిత్రంగా ఉంది. చివరకు మార్చి 6వ తేదీన ఆ శవం బయటపడింది. ఆ విషయం బంధువులు వెళ్ళి పోలీసువారికి నర్సాపురంలో తెలియజేశారు. పోలీసువారు అప్పటికీ కదలలేదుట 7వ తేదీ నాడు దృష్టికివస్తే, Dy. S. P కి వెళ్ళి చెప్పితే, ఆ శవాన్ని బయటకు తీయటానికికూడ అనేకమైన వాదోపవాదాలు జరిగాయి దీనికి వెనకాల చాల పెద్ద కుట్ర ఉన్నదని చెప్పబడుతోంది, దీని వెనకాల స్థానిక గవర్నమెంటు డాక్టరు, పోలీసులోఉన్న కొందరు షరీక్ అంటున్నట్లు చెప్పబడుతోంది. ఇదంతా investigation చేయిస్తేగాని బయటపడదు ఆ విధంగా శవం మార్చి 7వ తేదీన బయటపడింది. ఆ శవాన్ని త్రవ్వి తీయటానికి పెద్ద కథ సృష్టించారు. హాస్పిటలులో చచ్చిపోయిన 75 ఏండ్ల ముసలివానిని అక్కడ కప్పిపెట్టామని, ఆ కప్పిపెట్టినవారిచేత కూడ చెప్పించారు ఆ సబ్ ఇనస్పెక్టరు "కప్పిపెట్టినవారు స్వయంగా చెబుతున్నారుకదయ్యా, హాస్పిటల్‌లో చచ్చిన ముసలివాడని చెబుతున్నారుకదా ఇక ఎందుకు మీకు అనుమానం? త్రవ్వి తీయనక్కరలేదు" అంటే, "కాదు, ఆ చొక్కా అది మావాడిది, స్పష్టంగా కనబడుతోంది, త్రవ్వితీయాలి" అని బంధువులు పట్టుబట్టితే త్రవ్వి తీయించడం, చివరకు బయటపడింది ఏమంటే ఒకే గోతిలో రెండు శవాలు ఉన్నవి. అందరూ విభ్రాంతిచెందారు. వందల కొలది ప్రజానీకం అక్కడ మూగారు. తరువాత, నేనుకూడ వెళ్ళాను. గోతిలో ఉన్న ఒక శవం తన మనిషి అని, తన భర్తని భార్య గుర్తించింది. ఆమె చేతి రుమాలు, చొక్కా గుర్తించినతర్వాతకూడ పోలీసువారు "ఈ శవము మీవాడని ఎలా నిర్ధారణ చేయగలరు?"అని వాదించడం ప్రారంభించారు శవం మార్చి 7వ తేదీన బయటపడితే రెండు శవాలు ఒక గోతిలో ఉన్నట్లుగా రికార్డు చేయటాని కూడ పోలీసులు నిరాకరించారు. నేను వెళ్ళి స్వయంగా చెప్పినతరువాత వారు రికార్డుచేశారని తెలిసింది. 7వ తేదీ శవం బయటపడిన తర్వాత — మార్చి 13, 14 వ తేదీన ఆ చచ్చిపోయినవాని భార్య బంధువులను 18 మందిని తీసుకు వెళ్ళి పోలీసువారు పోలీసుస్టేషన్‌లో నిర్బంధించారు. ఫిబ్రవరి 18 న మాయమైన మనిషి ఏ విధంగా తీసుకు రాబడ్డాడో. ఎక్కడ హత్యజరిగిందో, ఆ విషయాలు కౌన్‌అంతా గగ్గోలుగా అందరూ చెప్పుకుంటున్నారు. కాని పోలీసులు మాత్రం ఏమీ యాక్షన్ తీసుకోలేదు. శవం బయటపడిన తర్వాత, ఆ వ్యక్తి మావాడని వాళ్ళు గుర్తించినతర్వాత, ఆ మనిషియొక్క భార్యను బంధువులను అరెస్టు చేయడం మరింత వింతగా వుంది. వారిని 4 రోజులు పోలీసుస్టేషనులో పెట్టారు. అరెస్టుచేశారా అంటే, అరెస్టు కాదన్నారు. మరి వారిని ఎందుకు అక్కడపెట్టారని అడిగితే మేము వేరే కారణముచేత పెట్టాము అని అన్నారు. "మీవాడు వచ్చాడు; గోదావరిరేవు దాటాడు, దాటి మీ ఊరు వచ్చాడట; అతను రాగానే, అయ్యో నీవు చచ్చిపోయావని మేము రిపోర్టుయిస్తే, నీవు ఇంకా బ్రతికే ఉన్నావా, అని

ఆ మనిషిని తీసుకువెళ్లి భార్య దాచేసిందని; ఆ దాచిన వ్యక్తిని బయటపెట్టమని మేము భార్యను అడుగుతున్నామని, అందుకోసం 4 రోజులు పోలీసుస్టేషనులో పెట్టా"మని పోలీసువారు చెబుతున్నారు ఈ విషయాలు తెలుపుతూ ఐ.జి.పి.కి టెలిగ్రామ్ ఇవ్వటం జరిగింది. మంత్రిగారికికూడ పది పన్నెండు టెలిగ్రామ్స్, పిటీషన్సు వాళ్లు ఇచ్చినట్లు వార్త వచ్చింది. ఈ హత్య ఒక వ్యభిచారగృహంలో జరిగినట్లుగా మాకు స్పష్టంగా తెలుస్తున్నది దీనిని గురించి ప్రభుత్వం ఇక్కడి నుండి స్పెషల్ స్టాఫ్‌ను పంపించి ఎంక్వయిరీ చేయించండి. వాస్తవమైన విషయాలు బయటపడతాయి. ఇందులో ఒక రిజర్వ్‌డ్ వ్యక్తి, ఒక పోలీస్ కానిస్టేబుల్, ఒక డాక్టరు కొల్యూడ్ అయివున్నట్లుగా ఊళ్ళో అందరూ చెప్పుకొంటున్నటువంటి విషయం. దీనిమీద జాగ్రత్తగా పరిశీలన చేయించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ డాక్టరుగారి చరిత్ర – ఈయనడాక్టరుకాదు. చాలా భయంకరమైన వ్యక్తి. ఒకరోజున ఒక కానిస్టేబులు ఉదయమేలేచి బజారువెళ్ళి కూరగాయలు తీసుకొని ఇంటిదగ్గరకు వచ్చి ఏదో నీరసంగావుందనిచెప్పి, హాస్పిటలుకు వెళ్ళాడు. డాక్టరు ఇంజక్షన్ ఇచ్చాడు. ఇంజక్షను తీసుకొని సైకిల్‌మీద హాస్పిటిలుకు 60, 70 గజాల దూరంవచ్చి సైకిల్‌స్టాండ్ వేసి రోడ్డుమీద బోర్లగా పడిపోయాడు వెంటనే ఒక ఆసామి 60, 70 గజాల దూరంలోవున్న ఆ హాస్పిటలుకుపోయి మనిషి పడిపోయాడు, వచ్చి చూడండి అని డాక్టరుతో చెప్పాడు. ఆ డాక్టరు ఆ పడిపోయినవాడినే తీసుకురమ్మనమన్నాడు. ఆ ఆసామి తిరిగివచ్చి, ఆ పడిపోయినవానిని ఎత్తుకొని కొంతదూరం తీసుకువచ్చేటప్పటికి అతనిప్రాణం పోయింది. ఎంత నిర్దాక్షిణ్యంగా డాక్టరు వున్నాడో చూడండి ఆ డాక్టరుమీద అనేక పిటీషన్సు వచ్చాయి. ఒక యింటిలో ఒక ముసలమ్మ ఉదయమేలేచి ఇల్లు ఊడుస్తూ వుండగా దీపం.....

మిస్టర్ స్పీకర్ –మీరు ఏమైనా రిపోర్టు చేశారా ?

శ్రీ వి. శ్యామసుందరరావు –పంపించామండి

మిస్టర్ స్పీకర్ :–ఎవరికి ఇచ్చారు.

శ్రీ వి. శ్యామసుందరరావు:–మినిస్టరుగారికి ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ :–ఎన్నాళ్లక్రిందట యిచ్చారు ?

శ్రీ వి. శ్యామసుందరరావు:–మినిస్టరుగారికి యిటీవల మేము యిచ్చాము. మార్చి 7వ తేదీనుండి రిపోర్టు వెడుతున్నాయండి. కాని యింతవరకు చర్య తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్ —ఆ డాక్టరు ఆ విధంగా ప్రవర్తిస్తుంటే మీరు ఈ విషయాలన్నీ ప్రభుత్వాధికారుల దృష్టికిగాని, మంత్రిగారిదృష్టికిగాని ఎందుకు తీసుకు రాలేదు? తీసుకువస్తే దానివిగురించి వారు ఏమి చేశారు? Why I am saying is this: they are people who cannot defend themselves here. ఇక్కడ లేవటువంటివారిపైన మనం సీరియస్ ఎలిగేషన్స్ చేస్తున్నాము They can't defend themselves here. You are in a privileged position; you may make any sort of allegations against anybody. మీరు యీ విషయాలన్నీ ప్రభుత్వదృష్టికి తీసుకువస్తే, విచారణ జరిగిన తర్వాత దాని రిజల్టు ఏమిటి? మీరు వారిదృష్టికి తెచ్చినప్పటికీ వారు యాక్షన్ తీసుకోకపోతే, మీరు ఇప్పుడు ఇక్కడ చెబితే బాగుంటుంది

శ్రీ వి. వెంకేశ్వరరావు:— మొట్టమొదట పోలీసుకేసు తీసుకువచ్చారు. వారు జేట్స్‌తోనహా చెప్పారు. వారు గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చామని తెప్పారు, ఆ హత్యగురించి, డాక్టరుగురించికూడ మార్చి 7వ తారీఖున మంత్రిగారికి రిపోర్టు యివ్వబడిందని, ఇంకా అనేకమంది పిటీషన్స్ యిచ్చారని చెబుతున్నారు. అన్నివిధాలా ప్రభుత్వదృష్టికి ఆ విషయాలు తీసుకువచ్చినా గవర్నమెంటు యాక్షన్ తీసుకోలేదని, ఇక ఇప్పుడు వారు తమ అభిప్రాయాలు ఇక్కడ చెప్పటం జరుగుతున్నదని వారు అంటున్నారు. మంత్రిగారు రిపోర్టు తెప్పించుకొని ఇప్పుడైనా విచారిస్తారేమోనని వారు యీ విషయాన్ని ఇక్కడ శాసన సభలో చెప్పటం జరుగుతున్నది.

శ్రీ వి క్యామనుందరరావు:— అధ్యక్షా, తమరు తెలియజేసిన విషయాలన్నీ ఇంతకుముందు జరిగినవి చివరకు గత్యంతరంలేక, ఆఖరున యీ విషయాలు ఇక్కడ తేవటం జరిగింది. ఈయనమీద అనేక పిటీషన్‌లు ఉన్నవి

మిస్టర్ స్పీకర్:—మీరు ఏదైనా పంపించారా?

శ్రీ వి క్యామనుందరరావు:— నేను స్వయంగా హెల్తుమినిస్టరుగారికి పర్సనల్ ఎడ్రసుకు ఉత్తరం వ్రాశానండి. వ్రాసి నెలా పదిహేనురోజులు అయినది. దానిమీద ప్రశ్నకూడా పంపించాను ఇంతవరకు నాకు సమాధానం రాలేదు. ఆ డాక్టర్ గారినిగురించి చాలావున్నవిగాని ఈ విషయం చెప్పి విరమిస్తాను. ఆర్ టి.సి. చైర్మన్ కటారిగారు ఆర్.టి.సి. బస్సులు సరిగా నడిపే విషయంలో అందరి సలహాలు తీసుకోవటానికి సర్క్యులరంవచ్చి, అక్కడ ఉన్న పెద్దలను, లాయర్స్‌ను, కలెక్టర్‌ను, ఇంకా ఆఫీషియల్స్‌ను వారు ఆహ్వానించారు. మేమందరం

వెళ్లాము కలెక్టర్ గాయి, స్థానికంగా ఉన్న పెద్దలు, లాయర్స్ - అందరూ అన్ని పార్టీలకు సంబంధించినవారు వచ్చారు. అక్కడకు డాక్టర్ కూడ వచ్చారు. అప్పుడు కలెక్టర్ –చక్రవర్తిగారు (వారు ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నారు) "డాక్టర్- నీవు ఇంకా ఇక్కడే ఉన్నావా?" అని అడిగారు ఆ డాక్టర్‌పైన చాలా పిటిషన్స్ ఉన్నాయని అందరికి తెలుసు ఆయన అంతమందిలో చెప్పిన విషయం ఏమిటంటే– నేను ఇక్కడ నుండి నా అంతట నేను వెళ్ళాలి తప్ప నన్ను ఎవరూ కదపలేరని– అందరి ఎదుట చెప్పారు నేనుకూడ అక్కడే వున్నాను. అంతేకాదు సంజీవ రెడ్డిగారు మావాడు అని చెబుతూ ఉంటాడండి. నేను ఇంకోవిషయంకూడ చెబితే...

Mr. Speaker:—Please stop. Give me notice under Rule 74, you ask the details I will call it tomorrow. Please give it to me in my Chambers. I will give notice to the concerned Minister I will call it tomorrow. You can go on. మిగతా విషయాలు మాట్లాడండి

శ్రీ వి రామసుందరరావు.—ఈ కేసులో పోలీసువారుకూడ ఉన్నారు అనేదానికి నేను యీ విషయాలు చెప్పాను పిరందరమీద ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపితే వాస్తవవిషయాలు బయటపడతాయి లంకల వెనాల్టీస్ గురించి గత సమావేశంలోకూడ నేను చెప్పటం జరిగింది. గోదావరి లంకలలో-ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలక్రింద ఉన్నటువంటి లంకలు, ప్రయివేటువ్యక్తులు పాడు కొనేటటువంటి పాటలంకలు అని రెండు రకాలుగా వున్నవి పాటలంకలు— స్థానికంగా భూములుకలిగిన రైతులు, భూస్వాములుకూడ పాడుకొనే లంకలు భూస్వాములు అధికారులను కట్టుకొని పాట పెరగకుండా తక్కువరేటుకు పాడు కొంటారనే విషయం సర్వసాధారణంగా అందరికీ తెలిసినదే ఈ ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు యిచ్చిన లంకలలో హరిజనులు వేదవారు, భూమి లేనివారు ఉంటారు గోదావరికి ప్రతి సంవత్సరం వరదలు వస్తూవుంటాయి. 1955 లో వచ్చిన బ్రహ్మాండమైన వరదలవల్ల లంకలలో ఇసుకమేటలు వేశాయి ఆ ఇసుకవేసిన లంకలలో ఏమీ పండించటానికి వీలులేదు. ఆ ఇసుకలో పలుగు తోటి బొచ్చెచేసి దానిలో కాస్త నల్లమట్టివేసి అందులో పొగాకుమొక్కవేసి నీళ్ళు పోసి పెంచుతారు మొన్నగాని మరొకటిగాని ఆ ఇసుకలో మొలవదు అందు చేత అక్కడ పొగాకు తప్పనిసరిగా నాటకతప్పదు. ఆ విధంగా నాటుతుంటే— హరిజనులు వాళ్ళు ఉన్నటువంటి సొసైటీలు వేసిన పొగాకుకు ఎకరానికి ఆరున్నర వెనాల్టీ వసూలుచేస్తున్నారు పాటలంకలలోకూడ యీ విధంగా పొగాకు నాటినప్పటికీ, అక్కడ వెనాల్టీలేదు ఆ విషయం నేను మంత్రిగారిదృష్టికి

తెచ్చాను. స్థానిక అధికారులుకూడ అది అన్యాయమని అంగీకరిస్తున్నారు. కాని మంత్రిగారు రూల్సు అలాగేవున్నాయి అంటారు. అసలు రూల్సు అనేవి ఎందుకోసము? ప్రజలకోసమా? లేక రూల్సుకోసం ప్రజలు, పరిపాలన అంతా వున్నదా? Field labour co-operative societies అనేవి వాళ్ళ భుక్తికోసం వాళ్ళు పుచ్చుకొనేటటువంటి సొసైటీలుకాబట్టి భుక్తికావలసిన గింజలు ఉండించుకోవాలని rule ఉన్నది. భుక్తికికావలసిన గింజలు తొన్నెలు, అవి పేయ్‌అఁడేయిసకలో పండవు. బొట్టిచేసి అందులో మొక్క వేస్తున్నారు. బొగాకుతప్ప ఆ విధంగా వేయడానికి వీలులేదు. పాటలంకలలోకూడ యిసుక మేటలు వేసిన చోట అలాగే చేస్తున్నారు. పాటలంకలలోవున్న సొకర్యం యిక్కడ ఎందుకు చేయకూడదు? వేదవాళ్ళమీద పెనాల్టీలు ఎందుకు రద్దుచేయకూడదు? Rules ఎందుకు మార్చకూడదు? అంటే దానికి జవాబు చెప్పరు. Rules అలా ఉన్నాయని చెపుతారు. దీనిని పరిశీలించాలని ప్రభుత్వదృష్టికి నేను తీసుకువస్తున్నాను. లంచాలవిషయం యింతకుముందు ఇరిగేషన్ మంత్రిగారు చెప్పారు. ప్రజలు యిస్తూవున్నారు, యిస్తూవుంటే పుచ్చుకోక ఏమిచేస్తారు? అని వారికు ఉన్నటువంటి అధికారాన్ని వారు వినియోగించుకొని ప్రజలను యిబ్బందులపాలు చేస్తున్నారు. నేను ఒక ఉదాహరణ చెపుతాను. పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురంతాలూకాలో లింగనబొంచెర్ల అనే గ్రామం వున్నది. అది సముద్రపువారన ఉన్నటువంటి గ్రామం. అవన్నీ చవుడు భూములు. ప్రతి సంవత్సరం మొదటివంట గోదావరినీరువల్ల మునిగిపోతుంది రెండవపంట పండించుకోవాలి రెండవపంటకు ఎప్పుడూ temporary pipe ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ప్రభుత్వం ఆర్డరుతో పెట్టుకుంటూ వుంటారు. ఆ విధంగా యిప్పటికి 20 యేళ్ళనుంచి జరుగుతూవున్నది. బ్రిటిష్‌ప్రభుత్వం ఉన్నప్పటినుంచి జరుగుతూవున్నది. ఆ విధంగా ఈయేడుకూడ వాళ్ళు temporary pipe కోసం పెట్టుకుంటే, స్థానికంగా S. T. O. Office లో ఉన్నటువంటి గుమాస్తాలు దానికి త్వరగా order చేయకుండా జాప్యం చేస్తూవుంటే, గుమాస్తా level లో file ఆగిపోతే స్వయంగా నేను ఎరుగుదును. నెలరోజులు తిరిగినారు. Supervisor దగ్గర ఉన్నదని చెప్పడం, Supervisor ను అడిగితే ఆయనదగ్గర ఉన్నదని చెప్పడం, ఈ విధంగా అవస్థలపాలు ప్రజలను త్రిప్పారు. చివరకు జరిగింది ఏమిటంటే. 800 రూపాయలు యిస్తే యిది మేము త్వరగా చేస్తాము. ఇందులో చాలమందికి కాలదఖ్ఖుయివ్వాలి. అందుచేత అట్లా యిస్తే నేగాని పని జరగదని గుమాస్తాగారు చెప్పడం జరిగింది. అది నాదృష్టికి వచ్చింది. అక్కడ చవుడు భూములు. ప్రతిసిత్యం చవుడు భూములలో నీరుపారితే తప్ప పంట పండదు. వాళ్ళు వీరి దగ్గరకు, తిరగాలి. వీళ్ళను ఏమి చేసేదానికి కూడా లేకుగాని, అధికారంగాని

సామాన్యప్రజల చేతులలో ఉండదు. ఏమి చేయాలి? వాళ్లు గత్యంతరంలేక కొంతడబ్బు యిచ్చుకొన్నారట. నా దృష్టికి వచ్చినతర్వాత నేనువెళ్ళి ఆడిగితే చివరికి ఆ పని చేస్తాము అని చెప్పారు. తమకు ఉన్నటువంటి అధికారాన్ని దుర్వినియోగంచేసి లంచాలు యిచ్చుకోవలసిన పరిస్థితులలో ప్రజలను పెడుతు న్నారు. ఇంకొక ఉదాహరణకూడ చెపుతాను. డాక్టర్ విషయం చెపుతాను ఒక Elementary school teacher అతని బిడ్డ.....

మిస్టర్ స్పీకర్:— రేపు Rule 74 notice enquiry కి వచ్చినప్పుడు డాక్టర్ విషయం చెప్పవచ్చును. మిగతా విషయాలు చెప్పండి.

(శ్రీ వి. శ్యామసుందరరావు —ఆఖరుకు యింకొక విషయం చెప్పి ముగిస్తాను. బర్మాలో ఆంధ్రులు చాలమంది ఉన్నారు బర్మాలో భారతీయులు ఒక్కొక్క రాష్ట్రీయులవారిని లెక్కవేస్తే ఆంధ్రుల సంఖ్య హెచ్చు. నేనుకూడ బర్మాలో ఉండి వచ్చినవాడిని. ఇతర దేశాలకు మన All India Radio చేసే ప్రసారాలలో తమిళం ఉంటుంది, హిందీ ఉంటుంది, తదితర భాషలు ఉంటాయి. ఆంధ్రులు బర్మాదేశంలో చాల హెచ్చుమంది ఉన్నారు. వారు మన భారతదేశానికికూడ తెలియచేసుకున్నారు. మేము చాల హెచ్చుమంది ఉన్నాము మాకు కూడ తెలుగుభాషలో ప్రసారాలు చేయించవలసిందని వారు చేసిన సూచనలలో స్పష్టంగా ఉన్నది. హిందీకి, తమిళమునకు time ఫుమారు మూడుగంటలవరకు వినియోగిస్తున్నారు. ఆ మూడుగంటల time లో 45 నిముషాలు వినియోగిస్తే సరిపోతుందని వారు చాల నిర్మాణయుతమైన సూచనలు చేశారు. చేసినప్పటికీ ప్రభుత్వం యింతవరకు ఏమీ చేయలేదని యిటీవలే శాసనసభలోవారికికూడ మెమోరాండములు పంపించడం జరిగింది.

(శ్రీ జి. ని వెంకన్న:—అధ్యక్షా, Use of official pressure upon the village officers by the Revenue authorities to tamper the out-turn statements of crops in Uravakonda Sub-Taluk [Anantapur District] అని నేను మొన్న ఒక call attention యిచ్చాను దానికి సమాధానం చెపుతూ The village officers have written the out-turn statements of below 0-6-0 crop with a view to get remission for the villages; but the R. I. shave written out-turn statements of crops above 0-6-0, which were not tampered..... అని మంత్రిగారు 18వ తేదీనాడు సెలవిచ్చారు. ఆ సమాధానాన్నిబట్టి Out-turn statements రెవెన్యూ ఇన్‌స్పెక్టరుగాని, స్థానికంగావుండే డిప్యూటి తాసిల్దారుగాని, R. D O. గాని, కలెక్టరుగాని అజమాయిషీ చేయలేదని అర్థం అవుతున్నది

మంత్రిగారు ఈ విధమైన సమాధానం యిచ్చారు. అంతకంటె మునుపు రెవెన్యూ మినిష్టర్ గారికి ఒక memorandum యిచ్చాను. ఆ మెమోరాండంపైన పంటలు పండలేదని మేము చెప్పినదానిపైన enquiry చేయడానికి రెవెన్యూబోర్డు మెంబరుగారు పోయినారు. Village Officers out turn statement పై డిప్యూటీ తాసిల్దారు ఏమి వ్రాయలేదుకాబట్టి, ఈయన వస్తారని, రాత్రికి రాత్రి జీప్ వేసుకొనిపోయి రెవెన్యూ ఇన్స్పెక్టరు, తాను యిద్దరు కలిసి అన్నిగ్రామాలు తిరిగి అడంగల్స్‌లో anti-dates వేసి 8 టు 10 annas పరిశీలు వ్రాయడం జరిగింది. 20—10—63 నుంచి జిల్లాకలెక్టరుకు జిల్లా వాస్తవపరిస్థితులు తెలుపుతూవున్నాము పంటలు అంతా పోయినాయని జిల్లా పంచాయతీ అసోసియేషన్ తీర్మానంచేసి పైరును అజమాయిషీచేసి report ను ప్రభుత్వానికి పంపమని చెపితే కలెక్టరు అజమాయిషీ చేసిన పాపాన పోలేదు. ఉరవకొండ సబ్ తాలూకాలో ప్రతి గ్రామ పంచాయతి, తాలూకా కాంగ్రెసు కమిటి, రైతు సంఘాలు అన్నీ తీర్మానాలు చేసి, పంటలు అంతా పోయినాయి, ఒక్క తెల్లజొన్నమాత్రం 6 అణాలవరకు పండింది తక్కినవన్నీ పోయినాయి. రెమిషన్ యివ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇన్ని చెప్పినప్పటికైనా కలెక్టరుగాని, డిప్యూటీ కలెక్టరుగాని స్థానికంగావుండే తాసిల్దారుగాని అజమాయిషీచేయడానికి పోవడంలేదు. పంటలు పోయినాయి. అజమాయిషీచేసి ఎక్కువగా వ్రాయడానికి, Village Officers ఏమి వ్రాస్తారోననే భయంతో వాళ్ళు వ్రాయకుండా పోయినారు. Village Officers 2 అణాలు, 8 అణాలు పంటక్రింద వ్రాసే పరిస్థితిలో ఉన్నప్పటికీ పంట నాలుగు అణాలు పైగా వ్రాయమని ఒత్తిడిచేసిన దానినుంచి 6 అణాలు లోపల పండినట్లు వ్రాయడం జరిగింది. 6 అణాల లోపల పండినా అర్ధరెమిషన్ వస్తుందనే ఉద్దేశ్యంతో డిప్యూటి తాసిల్దారు రెవెన్యూబోర్డు మెంబరు పోయినప్పుడు anti-date వేసి వ్రాయడం జరిగింది. గడచిన సంవత్సరంకూడ ఈ విధంగానే జరిగింది. Village Officers out-turn statement 4 annas వేస్తే డిప్యూటీ తాసిల్దారు, డిప్యూటి కలెక్టరు బలాత్కారంచేసి out turn statement 6 to 8 annas వ్రాయించి ఈ సంవత్సరంకూడ remission లేకుండా చేశారు. నేను చెబుతున్నది వాస్తవమా? కాదా? అని మంత్రిగారికి అనుమానం ఉండవలసిన అవసరం లేదు. నేను యీ విషయంగురించి challenge చేస్తున్నాను 20—10—63 నుంచి విలేజ్ పంచాయితీలు, తాలూకా కాంగ్రెసు కమిటి జిల్లా పంచాయత్ అసోసియేషన్ మెమొరాండములు యిచ్చాయి. పంటలు పోయినాయి. రెమిషన్ యివ్వాలి. ప్రభుత్వానికి సరైన report అందించాలి. అంతే అజమాయిషీ చేసిన పాపాన పోలేదు, కాబట్టి తగుపైన విచారణ చేయించాలని నేను కోరుతున్నాను.

రెవెన్యూ బోర్డు మెంబరు వచ్చినప్పుడు antidates వేసి యిదంతా వ్రాయడం ఉన్నదా లేదా అని నేను అడుగుతున్నాను. దానిని బుజువు చేయించడానికి నేను సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తున్నాను గ్రామాలలో రెవెన్యూబోర్డు members పోయినప్పుడు పంటలు పోయినాయి, మాకు రెమిషన్ యివ్వాలని petitions యిచ్చారు రైతులకు డిప్యూటి కలెక్టరుగాని, డిప్యూటి తాసిల్దారుగాని ఏమి చెపుతున్నారంటే—Village officers లెక్కలు సరిగా వ్రాయలేదు. remission రాకుండా పోయింది. మేము ఏమి చేస్తాము. వాళ్లు తప్పు చేశారని వాళ్ళకు చెపుతున్నారు. ఇక్కడ రెవెన్యూ మంత్రిగారు యిచ్చేసమాధానములో Revenue Inspector ఎక్కువగా పంట వ్రాసినాడు, with a view to get remission they have written below six annas అని village officers వ్రాశారని యిక్కడ చెపుతున్నారు. 4,5 ఏళ్లు వరుసగా కరువు వచ్చింది ఈ సంవత్సరం కూడ కరువు ఏర్పడింది కరువు ఏర్పడినప్పటికి యింత మంది గోలచేసి మెమొరాండములు యిచ్చినప్పటికి రెమిషన్ వచ్చేటట్లు వ్రాయకుండా రెవెన్యూ ఇనస్పెక్టరు బలాత్కారం చేసి ఒత్తిడి చేసి above six annas వ్రాయించవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వాకు ఒక అనుమానం కలుగుతున్నది. Emergency దృష్టితో గవర్నమెంటు రెమిషన్ యివ్వకూడదనే ఉద్దేశ్యంతో confidential circulars ఏమైనా కలెక్టరుగారికి పంపించారా? ఆ విధంగా పంపించిఉంటే దానిమంచే యింతధైర్యంగా చేయగలుగుతున్నారని ఒక అనుమానం కలుగుతున్నది ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పటికి యిదివరకు ఒక డిప్యూటి తహసిల్దారుబదులు యింకొక డిప్యూటి తాసిల్దారును వేసి ఎక్కువగా వసూలు చేయడం జరుగుతున్నది. ఇప్పుడు మూడవ ఆయనను కూడ వేయడం జరిగింది, పంటలులేవు ఇండ్లలో సరుకులులేవు జప్తు చేయడానికి ఏ విధంగా అవకాశం లేకుండా పోయినప్పటికి ఇంట్లో ఎవరూ లేకున్నప్పటికి స్త్రీలు ఉన్నప్పటికైనా వెళ్ళిజప్తులు చేస్తున్నారు. చట్టం ప్రకారం ఇన్నిదినాల లోపల కట్టకపోతే జప్తు చేస్తాము అని demand notice లు యివ్వడంగాని, Section (2) notice గాని యివ్వకుండా పొద్దు మునిగిన తరువాత అయినాసరే, స్త్రీలు ఉన్నా ఇంట్లోకిపోయి ఏదిపడితే అది జప్తు చేయడం అనేది సాగుతూనే ఉన్నది. తాలూకా కాంగ్రెసు చెప్పినది village Panchayats చెప్పినవి. జిల్లా పంచాయితీ అసోసియేషన్ చెప్పినది ఇన్ని చెప్పినప్పటికి village officers తప్ప తక్కిన వాళ్ళు ఎవరూ time లో అజమాయిషి చేసిన పాపానపోలేదని ఆ లెక్కల ద్వారా, village officers అడంగల్స్ ద్వారా బుజువు చేయటానికి సిద్ధంగా ఉన్నాను,

అక్కడ యిటువంటి పరిస్థితులువున్నాయి. ప్రభుత్వం ఆలోచించాలి. వారిని ఆదుకోవాలి. తక్కావి అప్పులు యివ్వాలి. రెమిషన్ యివ్వాలి. వారు కోలుకునేట్లు చూడాలి, నేను మంత్రిగారికి ఒక మెమొరాండం యిచ్చాను, వారికి వ్యాయం చేయడానికి ప్రయత్నించాలి లేకపోతే మేము నిరాహారదీక్ష పూనవలసివస్తుందని చెబుతున్నాను, రెవిన్యూ మంత్రిగారు రేపటినెల మొదటివారంలో యీపనిని గనుక చేయకపోయినట్లయితే రెండవవారంలో తప్పనిసరిగా నేను నిరాహారదీక్షకు పూనుకోవలసివుంటుందని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను.

ఆ గ్రామంలో కనీసం త్రాగడానికి నీళ్లు కూడాలేవు. నాలుగైదు మైళ్లు వెళ్ళవలసివస్తున్నది. వక్కరేని నీటిని త్రాగుతువుండేవారు,అందులో కూడా నీళ్లు అయిపోయినవి. ఉప్పునీళ్లుతప్ప మంచినీళ్లు లేవు. ఇదివరకు లారీలతో నీళ్లుసప్లయ్ చేసేవారు ఈ కలెక్టరుగారు దీనిని ఆపివేశారు. ఎంతో యిబ్బందిని గురిచేస్తున్నారు. నెలదినాల నుండి వారు నీళ్లులేక బాధపడుతున్నారు. కలెక్టరు, డిప్యూటి కలెక్టరు, తాసిల్దారు ఎవరూ రాకుండానే, వత్తిడిచేసి పంటలు పండినట్లుగా త్రాసేస్తున్నారు. రెమిషన్ రాకుండా చేస్తున్నారు, ఈ విషయమై వెంటనే ఆలోచించవలసిందిగా కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలియజేస్తూ విరమిస్తున్నాను

మిస్టరు స్పీకర్:— మంత్రిగారు గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని note చేసుకున్నారనుకుంటాను. వారు నిరాహారదీక్ష చేస్తామంటున్నారు.

శ్రీ పి విశ్వేశ్వరరావు:— అధ్యక్షా, సప్లిమెంటరీ డిమాండ్సుపై మాట్లాడేప్పుడు ముఖ్యమంత్రిగారు ఉంటారని ఆశయం గౌరవనీయ నరసింహారావు గారువున్నారు. ఇవి పన్నెండు కోట్ల రూపాయలకు సంబంధించిన grants. ఈ సందర్భంలో అనేక విషయాలు మేము చర్చిస్తాం ముఖ్యమంత్రిగారు వుంటే బాగుంటుంది. తగు సమాధానాలు యిస్తారని మేము ఆశించడానికి అవకాశముంటుంది.

(ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రవేశం)

ముఖ్యమంత్రిగారు వచ్చారు చాలాసంతోషం అత్యవసరపరిస్థితి వేరుతోయీ సారు అనేక వద్దులకింద కోతవెడుతున్నారు. హెడ్స్ ఆఫ్ స్టేట్ మినిస్టర్స్,ఆఖరు క్రింద ప్రతి సంవత్సరం furniture కొంటున్నట్లుగా వున్నది. దానిక్రింద 14 వేల రూపాయలు ఖర్చుచేశారు. గెస్ట్స్‌ని entertain చేయడానికి ఇన్విటేషన్స్ కార్డ్స్ మెనూ కొరకు 8 లక్షల 61 వేలు ఖర్చుపెట్టారు. ఇదంతా చూస్తే మన ప్రభుత్వం యొక్క గొప్పతనం లక్షల్లో, కోట్లలో తప్ప యింకదేనిలోనూ కనబడట్లుగా

వున్నది ఒక ప్రక్కన అత్యవసర పరిస్థితి పేరుతో ఆయా పద్దులక్రింద కోతపెడు తున్నారు మరో ప్రక్కన యీవిధమైన ఖర్చులు విపరీతంగా చేస్తున్నారు, ఇందులో చూపినట్లుగా యింతంత పెద్ద మొత్తం అవసరంవస్తుందని ముందుగా ఎందుకు ఊహించడంలేదో అర్థం కావడంలేదు. ఈ విషయం ఎన్నోసార్లుచెప్పాము. అలాగే ఫిబ్రవరి చివరివారంలోనో, మార్చి మొదటి వారంలోనో యిస్తే ఆమొత్తా లను వారెలా ఖర్చుచేయగలరు! Chief conservator of Forests కు పంపినది 2.3.63న అని వ్రాశారు. ఇటువంటి ఉదాహరణలు యింకా అనేకం వున్నాయి. ఈ మొత్తాలు సరియైన పైమువోయిచ్చి, సక్రమంగా వినియోగం అయేట్లుగా ప్రభుత్వం చూడవలసివున్నదని మనవి చేస్తున్నాను.

ఇక పోతేలంచగొండితనం గూర్చి అనేకమంది మిత్రులు చెప్పారు. ఉగాది సందేశంలో ముఖ్యమంత్రిగారు ప్రజలకు వాగ్దానాలు చేశారు.ఒకటి—సత్వలిఖాల సాధన. రెండవది ప్రణాళిక కార్యక్రమాలు ప్రజలకు ఎంతవరకు చేరినది అనే విషయాలపై ఒకకమిటీ వేసి పరిశీలన చేయిస్తాం అన్నారు చాలా సంతోషం. దీనిని వెంటనే అమలుజరపవలసివున్నది. ఈ నాడు లంచగొండితనం పెరిగి పోతున్నది. కాల్‌అటెన్షన్ నోటీసుపై సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ మనం యిస్తున్నాంకాబట్టి తీసుకొంటున్నారు అన్నారాయన. అసలు ఎందకు యిది వ్యాప్తం అవుతున్నదో ప్రభుత్వం ఆలోచించాలి. దీనికి సంబంధించి ప్రభుత్వం పరిష్కరించ డానికి ఎంతో ఆలస్యం చేస్తున్నది గ్రామ మునసబులు N.D.F జమకట్టడంలేదనే ఉదాహరణలు కొన్నివస్తే పట్టుకుని ప్రభుత్వానికి తెలియజేస్తే దానిపై ప్రభుత్వం ఎంతో ఆలస్యం చేస్తున్నది. ఇటువంటి వాటిలో ఎవరైన పిటిషన్ పెడితే, వాడు డబ్బు యిచ్చుకుంటే తప్ప కాగితాలు కదలవు గత్యంతరం లేక యివ్వవలసివస్తు న్నది. ఇందాక మిత్రులు సోమసుందరరావుగారు చెప్పారు. లంకలభూముల గురించి దీనిని వినేనాధుడు లేడు ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి కూడా కొంత యిచ్చుకోక తప్పడంలేదు అటువంటి పరిస్థితులు సృష్టించి వారు యిస్తున్నారు అనడం సరికాదు. అందువల్ల ప్రభుత్వానికి వచ్చిన పిటిషన్‌పై యిన్ని రోజుల్లోపల చర్య తీసుకోవాలనే కట్టుదిట్టాలు చేస్తే కొంతవరకు దీనిని అరికట్టవచ్చునని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం అనేక G.O s issue చేస్తున్నది అవి సక్రమంగా అమలుజరగడం లేదు. ఈ విషయాల్లో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని అవి అమలుజరిగేట్లు చూడాలి.

ధనికవర్గ ప్రతినిధి భాండ్లేవారికి మనశ్శాంతి కలుగుతుంది ప్రభుత్వం G.O లు అమలు చేయటంలో కూడా కొన్ని కొన్ని సందర్భాలలో లంచాలు యివ్వవలసిన

పరిస్థితి వస్తోంది. ప్రభుత్వ రూల్సువున్నాయి ఉద్యోగా లిచ్చేటప్పుడు కూడా ప్రభుత్వం వాటి నమలు చేయడం లేదని ప్రభుత్వానికి తెలుసు. Religious Endowment Board appointments విషయంలో ప్రభుత్వం చేసిన G. O. లకు విరుద్ధంగా చేయడం జరిగింది. ఈ విషయాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు ఆలోచిస్తామని మాత్రమే చెప్పారు. G O. లు వుంటున్నాయి కాని, సామాన్య ప్రజలకు ఫలితాలు రావడంలేదు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకంలో కూడా అవి అమలుకు రావడంలేదు. ప్రజలు పెట్టుకొన్న Petitions పైన పరిష్కారం అవునునో, కాదనో సరైన సమాధానం తెలిపితే వారు తిరగవలసిన అవసరం వుండదని మనవి చేస్తున్నాను. అట్లా చేస్తే మన పిటీషన్ విచారించేవారున్నారని, తగిన చర్య తీసుకుంటారని ఆశ వుంటుంది. ఈనాడు ప్రజల్లో అటువంటి ఆశ సన్నగిల్లి పోతోంది, పిటీషను వెంట బయలుదేరితే గాని — — మూట అయినా కావాలి, బరువైనా (అంచము) కావాలి, మూటకు అందరికీ విలువలేదు కాబట్టి బరువే మార్గం అవుతోంది ఈనాడు జాగా నిర్మూలన చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను అట్లా అయితే వేసే కమిటీలవల్ల ఫలితాలు పొందగలుగుతాము. లంచగొండితనం నిర్మూలనకు Anti corruption Bureau వున్నది. వారు చాలకేసులు పరిష్కరించడానికి పూనుకున్నారు. కాని చాలా కేసుల వరకు విచారణలో వుంటున్నాయని వారి రిపోర్టులోనే చెప్పారు. వెంట వెంటనే తగుచర్యలు తీసుకుంటూవుంటే దానిని నివారించడానికి అవకాశంవుంటుంది. కాలాతీతం జరిగే కొలదీ Influences కు లోబడే అవకాశం వుంటుంది Corruption అంటే డబ్బేకాదు, మాటకూడా వుంటుంది. Anti Corruption Bureau చేసిన వాటిమీద Vigilance Committee వేయాలని కాదు. అసలు ప్రజల్లో morale పెరగవలసి వుంటుంది. ప్రణాళిక కార్యక్రమాల విషయంలో మంత్రి గారు వాగ్దానం చేశారు. Evaluation Committee — మన దేశంలో ఎక్కువ పంటలు— — ఆంధ్రదేశం వ్యవసాయ దేశం — — పంటలు హామ్యగా పండిస్తామని చెప్పాము ప్లానింగు కమీషను మెంబరు శ్రీమన్నారాయణ్ గారు కమ్యూనిటీ డెవలప్ మెంటు కార్యక్రమాల్లో వ్యవసాయ రంగానికి సంబంధించి విఫలమైందని చెప్పారు Hindu లో 24-8-1964 వ తేదీన యిది వచ్చింది Production ఎక్కువ చేయాలనుకుంటూ దానికోసం చేసిన ఖర్చుకు తగిన ఫలితం రాలేదని చెప్పారు. దానికి కారణాలు ఆ కార్యక్రమాలకు డబ్బు రూపంలో ఖర్చు అవుతోంది కాని results రావడంలేదు. ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతోందని చెప్పుకొంటున్నాము కాని తగిన ఫలితాలు రావడం లేదని చెప్పారు నా వ్యక్తిగతాభిప్రాయం ఏమంటే — — డెల్టాప్రాంతాలలోను, మెట్టప్రాంతంలోను కూడా నాకు అనుభవం వుంది ఈనాడు వ్యవసాయోత్పత్తి

తగ్గిపోతోంది. భూమి నిస్సారం కావడమే కాక, తెగుళ్ళు పెచ్చి నీటి సప్లయి సరిగా లేక సగటు పంట తగ్గిపోతోంది. ప్రభుత్వంచేసే ఒమలు ప్రజలకు సక్కాలంలో అందుబాటులోకి రావడంలేదు మంచి విత్తనాలు, మందులు సమితుల ద్వారా యిస్తారు. వాటికోసం తిరగడానికి ఎంత ఖర్చు అవుతుంది? Half rate కుయిచ్చే మందులు సకాలంలో రైతులకు అందడంలేదు. దీనికి కారణాలు కూడా అన్వేషించవలసిన అవసరంలేదు. 3—4 సమితులతో నాకు సంబంధం వుంది మందుల కోసం నాలుగైదుసార్లు తిరిగేప్పటికి Time అయిపోయి ఉపయోగం తక్కువ అవుతోంది ఇక్కడ మేము వేసే ప్రశ్నలకు మంత్రులు జవాబులివ్వడంలో యిది మా డిపార్టుమెంటునుంచి వచ్చిన సమాచారం అని చెబుతారు పెద్ద పెద్ద Statements చదువుతారు కాని అవి చాల సందర్భాలలో సత్యదూరంగా వుంటున్నాయి. క్రింది రైతులు, సమాన్యప్రజల కష్టసుఖాలు చూచి మేము ప్రభుత్వ దృష్టికి తేవడానికి ప్రయత్నించడం జరుగుతోంది ప్రభుత్వం Technical కారణాలని, ఉద్యోగులుచెప్పే కారణాలు చెప్పి దానినే బలపరచడం ప్రారంభిస్తే యిక్కడ మేము చెప్పినప్పటికీ విలువలేకుండా పోతుంది. జి. సి వెంకన్నగారు ఎంతో ఆవేశంతో చెప్పారు. వారి ప్రాంతంలోని విషయాలు Call attention క్రింద, యింకా అనేక రూపాలతో ప్రభుత్వ దృష్టికి తెచ్చారు కలెక్టరు, ప్రత్యేకించి తహసిల్దారు ఆ ప్రాంతం చూడలేదని వారు చెబుతుంటే తహశీల్దారు రిపోర్టే ప్రభుత్వం నమ్ముతోంది గాని ప్రజల తరపున శాసనసభ్యులు చెప్పేదానికి ప్రభుత్వం కించిత్తు విలువ అయినా యివ్వటంలేదు. అంటే మేము చెప్పేది అరణ్యరోదన అవుతోందో, మంత్రులు వింటున్నారో నాకు అర్థంకాని పరిస్థితి ఏర్పడుతోంది శాసన సభ్యుడు చెబుతున్నప్పుడు Joint inspection అయినా జరిపితే బాగుంటుంది ప్రభుత్వం తప్పకుండా రెవిన్యూబోర్డు మెంబరును, సెక్రటరీలను నమ్ముతారు, అందులో సందేహంలేదు కాని ఇద్దరూ వెళ్ళి Joint inspection జరిపితే యదార్థ పరిస్థితులు తెల్సుకోడానికి వీలవుతుంది తహశీల్దారు చూడలేదని వీరు చెబుతుంటే ఆ రిపోర్టే నమ్ముతామని ప్రభుత్వం అంటే యిక ఎవరికిచెప్పాలి? కంటే చేను మేస్తే యిక కాపాడే మార్గం ఏమిటి

మిస్టర్ స్పీకర్.—శాసన సభ్యులు స్వయంగా వెళ్ళి అభిప్రాయసేకరణ చేసి గ్రామాలలో యింత మంది పండింది ఈ రిపోర్టు పంపిస్తే తప్పకుండా వారి మాట విశ్వసించవలసినదే. కాని శాసన సభ్యులకు ఎవరో కొంతమంది గ్రామ వాసులు, రైతులు చెబితే రిపోర్టు పంపించి వుంటారు శాసన సభ్యులు స్వయంగా అభిప్రాయసేకరణ చేసి రిపోర్టు పంపితే ప్రభుత్వం తప్పకుండా accept చేయవలసిందే. కాని వారు ఎవరు చెప్పిన మాటలపైన ఆధారపడి రిపోర్టు పంపిస్తే ప్రభుత్వం వారి

ఉద్యోగస్థుల ద్వారా ఎంక్వయిరీ చేస్తారు అంతేగాని, M L.As. చెప్పినది విశ్వసించలేదని చెప్పడం Correct కాదు.

శ్రీ వి విశ్వేశ్వరరావు:— Village Officers వ్రాసారు అంటే ఎంత పండిందో వ్రాసారు. దానిపై సంతకాలు పెట్టి వారికి కావలసిన date వేసి వ్రాసారని చెబుతున్నాను. ఒక చోటలో ఒక ఫిర్కాలో అనేక గ్రామాలలో జరిగిందని చెప్పారు. శాసన సభ్యుడు చెబితే వినాలంటే శ్యాసుసుందరరావు గారు తాను స్వయంగా చూచాను అని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:— శ్యాసుసుందరరావుగారు నేను కూడా అక్కడ ఉన్నాను అని అన్నారు కాబట్టే I said - give me notice under Rule 74 because I have to accept the statement of the M. L. A. ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. అయినా యాక్షన్ తీసుకోలేదంటే that is a different statement.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— గ్రామోద్యోగులు వ్రాసారు; పరిచయం వారు వారి శాసనసభ్యుడితోపాటు రివెన్యూబోర్డు మెంబరును పంపి విచారిస్తే అది ఎంత సత్యమో, తెలుసుకోవడానికి సాధ్యమవుతుందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ అజమాయిషీ ఒక సంవత్సరం క్రితం కావచ్చునని నా అనుమానం. ప్రశ్నల సందర్భంలోకూడా తీసుకు వస్తున్నాను. ఈ రోజున కోఆపరేటివ్ సొసైటీలకు సంబంధించిన ప్రశ్నలు వచ్చినప్పుడు కాని ఇంతకు పూర్వం ముదివిసిపాలిటీలకు సంబంధించిన ప్రశ్నలలో కాని మంత్రుల సమాధానాలు అక్కడ జరిగే విషయాలకు సంబంధం లేకుండానే ఉంటున్నాయి. ఈరోజు వచ్చింది కాబట్టి ఉదాహరణ చెబుతున్నాను అక్కడకు జాయింటు రిజిస్ట్రారువెళ్లి విచారించాడు; ఎంత డబ్బు ప్రసిడెంటు గారివద్ద ఉన్నది, ఎంత డబ్బు చిట్టాలో నిలువఉన్నది చూడలేదంటే జాయింటు రిజిస్ట్రారు ఎందుకు వెళ్ళాడో, ఎందుకు ఇనస్పెక్షన్ చేసాడో తెలియడంలేదు. ప్రభుత్వం ఏమీ చేయటంలేదా అంటే కొన్ని సందర్భాలలో వెంటనే చర్య తీసుకున్నారు. ఈ కేసులోకూడా అభినందిస్తున్నారు. ఎంతకాలంగా ఉండిపోయిందంటే రిపోర్టు తెప్పించలేదు. చాలాగు వెలలైనా చర్య తీసుకోలేదు. కోఆపరేటివ్ డిపార్టుమెంటులో వేలు లక్షల రూపాయలు మురిగి పోతున్నాయని ప్రభుత్వానికి తెలు

సును. అయినప్పటికి చేయడంలేదు. మునిసిపల్ కమిషనర్ పై complaint వచ్చి తొమ్మిది మాసాలైతే ఈసుధ్యనే వచ్చింది. విచారిస్తున్నామని చెప్పారు. ఈ పిధ మైన మంత్రుల సమాధానాలు ప్రజలు వింటే నవ్వుతారో, లేక ఈ ప్రభుత్వం కదలదు కాబట్టి ముల్లుగర్ర ఉండాలనుకుంటారో నాకు తెలియదు. దేశంలో సత్వరిపాలన ఉంటే ప్రజలు దానిఫలితం పొందగలుగుతారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను మరొక్క విషయం ఎక్కడకు వెళ్లినా కమిటీలు, మీటింగులు జాస్తిగా ఉంటున్నాయి సెక్రటేరియట్‌లో ఏదో కమిటీ మీటింగ్ జరగనిరోజు ఉండదు. అప్పుడప్పుడు అడగాలని అనుకుంటూంటాను—రోజూ ఎన్ని మీటింగుల జరుగుతున్నాయి మీటింగులలో జరిగిన నిర్ణయాలు ఎన్నిసార్లు అమలు జరుపుతున్నారు, తిరిగి మీటింగ్‌లలో చర్చలు జరుగుతూంటాయా అని, ఏ ఆఫీసులోకి వెళ్లాలని ప్రయత్నం చేసినా కమిటీలు, మీటింగులు, చర్చలు రోజులో ఎంతభాగం జరుగుతాయో తెలియదు దాని వల్ల work ఎంత disturb అవుతున్నదో ప్రభుత్వం ఆలోచించాలి కమిటీలు, సమావేశాలలో చర్చల పరిష్కారానికి మార్గంలేదని నేను అనను, అన్నిచోట్ల టెలిఫోన్లు ఉన్నాయి. టెలిఫోన్లను సరిగ్గా ఉపయోగించుకుంటే కాగితాలమీద పని చాలా తగ్గుతుంది. టెలిఫోన్ పై మాట్లాడి చాలా త్వరగా పని జరపడానికి వీలుంటుంది. అటువంటివి జరుగుతున్నాయా అంటే లేదు. కమిటీలు, చర్యలు వీటివల్ల ప్రభుత్వం ఫలితం పొందివుంటే వైల్సు ఇట్లా వేరుకుని ఉండడం కాని ప్రజలు సమస్యలు పరిష్కారానికి కాకుండా ఉండిపోవడం కాని ఉండదు అంతా dislocation అవుతోంది. ఎవరినుంచి ఏపని ఆశిస్తున్నామో ఆది జరగడం లేదు కమిటీలకు అవసరం లేని వారిని ఎక్కువ మందిని పిలవడం. అందువల్ల పనులు జరగడంలో లోటు అవుతోందని నా అభిప్రాయం దాని విషయంలో ప్రభుత్వం ఆలోచించి తగ్గిస్తే మంచిది, అసలు జరపవద్దని నేను చెప్పడం లేదు. పని సౌలభ్యం కొరకు కొన్ని మీటింగులు జరపవలసిన అవసరం ఉంది. కొన్ని నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఆ విధంగా తీసుకుంటే కొంత పని అప్పటికప్పుడు పరిష్కరించవచ్చును. ఇటువంటి పరిష్కారాలు ఎక్కడైనా జరిగితే సంతోషిస్తాను. ఒక నిర్ణయం అమలుజరిగేటప్పుడు drafts వ్రాయడానికే కొన్ని రోజులు పట్టడం drafts finalise అయిన తరువాత మరొక కమిటీ మీటింగ్ జరగడం, ఆ మీటింగ్‌లో draft లో మార్పులు రావడం—ఇటువంటివి అనేక ఘటనలున్నాయంటే సందేహించవలసిన అవసరంలేదు. కమిటీల విషయంలో కొంత మార్పు రావాలని కోరుతున్నాను. నిన్న ప్లానింగు మంత్రిగారు చెబుతూ వరదలో కొట్టుకుపోయిన గ్రామాలకు కొన్ని లక్షలు ఇచ్చామని ఇంకా ఇస్తున్నామని చెప్పారు. 7,8 లక్షలు కాన్‌స్ట్రక్ చేశాము అన్నారు సంతోషం. కొన్ని జిల్లా పరి

పత్తం వరకు వెళ్ళలేదంటే అతిశయోక్తికాదు. కొన్నింటికి పంపాము, కొన్నిరాటికి పంపలేదు అన్నారు ఎందుకు ఆలస్యమవుతోంది? ఒక కమిటీ నిర్ణయం తీసుకున్న తరువాత వెంటనే పంపడానికి అవకాశం ఉన్నా వెళ్ళకపోతే రోడ్లు ఎట్లా బాగు పడతాయి? నానియోజకవర్గంలో మైలవరం వద్ద బుడమేరుఉంది అది ప్రవహిస్తోంది. మొన్న వరదలకు మూడు నాలుగు గ్రామాలు గండ్లుపడి చాలా భూములు దెబ్బతిన్నాయి రెండు సంవత్సరాలనుంచి నేను ప్రయత్నం చేస్తున్నాను రిపేర్లు వారు బాగుచేయాలా, పిడబ్లు వారు బాగుచేయాలా అనే సమస్య పరిష్కారం కాలేదు. పెద్దగండ్లు కాబట్టి పి.డబ్లు. వారు చేస్తే బాగుంటుందని జిల్లా పరిషత్తు, పంచాయతీ సమితుల వారు అంటున్నారు. మావద్ద డబ్బులేదు. కాబట్టి మీరే చేయాలి అంటున్నారు, మావద్ద ఫండ్సు లేవు మైనర్ ఇరిగేషన్ వాళ్ళే చేయాలని పిడబ్లు. వారు అంటున్నారు. ఏమైనా రెండు సంవత్సరాలుగా మరమ్మత్తులు చేయడంలేదు. ఈ సంవత్సరం గండ్లు పెద్దవి అయాయి. ప్రజలకు మాత్రం పని దొరకడం లేదు. ఈ రిపేర్లు జరిగితే కాని కొన్ని గ్రామాలలో పంటవండదు కానవడవు, ఇదివరకు మాగాణిభూములు మెట్టభూములుగాను ఇసుకభూములు గాను తయారవుతున్నాయి, వారికి రక్షణ కలగడం లేదు, ఏ డిపార్టుమెంటు చేయాలనే విషయంకంటె ప్రభుత్వం మాత్రమే ఈ పని చేయగలుగుతుందనేది ప్రజల అభిప్రాయం దీనిని నిమిత్తయం చేసి పరిష్కారం చేయడానికి పూనుకుంటు న్నారా అంటే లేదు. కమిటీ మీమీ వేళాలు ఇచ్చుకుంటున్నాయి. ఎంతో వేట్రోలు [illegible] చేస్తున్నాము అక్కడి నిర్ణయాలు ప్రకారం పరిష్కారం జరగడంలేదు. కాబట్టి ప్రజలు ఏమి అనుకుంటారో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఈ డిపార్టుమెంటు ఆడిపార్టుమెంటు అని అనడం కంటే చాటీని సమన్వయం చేయడానికి కమిటీ మీటింగులు ఉపయోగపడాలి. అంతవరకు జరగడం లేదు. మరొక్క విషయం—చాలా పుస్తకాలు చెబుతూనే ఉన్నాడు. departmental heads. సెక్రటేరియట్‌లో కొన్ని heads ఉన్నాయి. ఇది డూప్లికేషన్ తప్ప మరొకటి కాదు. Heads ఏపని చేస్తున్నాయో, ఆ files చూస్తున్నాయో, వీటిని అభివృద్ధిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాయో అదే పనిని సెక్రటేరియట్ చేస్తోం దని వా అభిప్రాయం. ఒక్కటే ఉదాహరణ, I.G.L.A ఆఫీసు ఉండేది చాలని ఎత్తివేసి పంచాయతీరాజ్ వారికి అప్పగించారు. వీనివల్ల కచ్చితనిష్టం పెరిగిందా ఉందా? పంచాయతీల నిర్వహణలో ఇప్పుడు పూర్వంకంటె ఏమైనా చెడిపోయిం దని ప్రభుత్వ అభిప్రాయమా అని అడుగుతున్నాను పూర్వం బాగా ఉండి.ఇప్పుడు చెడిపోయిందని ప్రభుత్వ అభిప్రాయమా అని అడుగుతున్నాను. వారే అభి ప్రాయం చెప్పవలసి ఉంటుంది. Heads of department సెక్రటేరియట్ డిపార్టు మెంటులు చేసేది ఒక్కటే అవడంలో సందేహం లేదు, కొంతవిధంగా శాఖల్లో

బోర్డును ఎత్తివేయాలని చాలా సంవత్సరాలుగా అందోళన చేస్తున్నాము. రివెన్యూబోర్డు అనే అంచిలవల్ల కాలాతీతం జరుగుతోంది తప్ప పని పరిష్కారం కావడంలేదని మన కందరకు తెలుసు. ముఖ్యమంత్రిగారు కూడా రివెన్యూబోర్డును ఎత్తి వేయాలని చాలాసార్లు సాధారణ సభ్యుడుగా ఉపన్యాసాలుఇచ్చి ఉండవచ్చును. ముఖ్యమంత్రి అయిన తరువాత అభిప్రాయం మార్చుకొని ఉండవచ్చును సాధారణంగా కంపార్టు మెంటులు పెరిగిన కొద్ది అవస్యం అవడానికి మాత్రమే అవకాశం ఉంటుంది పంచాయతీరాజ్ విషయంలో మాదిరే పి.డబ్లు.లో కూడా ఆడిషనల్ సెక్రటరీ అనే పేరుతో సి.ఇ.ని తీసుకరావడం జరిగింది. దీని విషయంలో ప్రభుత్వానికి నమ్మకం వచ్చింది.

ఇప్పుడు ఆ అలోచనలు ఏమయినవో తెలియదు. కాని హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్సు, కార్యదర్శి రెండూ ఉండడం అనవసరమని ఎంత త్వరగా గ్రహిస్తే అంతమంచింది Economy సాధించవచ్చునని త్వరగా జరుగుతుందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను అందరూ అంగికరించిన విషయమే. A.G.'s office ఒక బ్రాంచి మదరాసులో ఉంది. ఇక్కడ పెద్ద ఆఫీసు ఉంది. అక్కడ ఉన్న బ్రాంచి ఆఫీసు యొక్క వాల్యూము ఎంతఉందో తెలియదు. కాని మదరాసులో ఉన్న బ్రాంచీలు సోషల్ వెల్ఫేరు, మిసిలేనియసు పంచాయతి వాటికి సంబంధించి ప్రజలకు నిత్యం సరబంధం ఉన్న Account ఉన్నాయి వీరు సంవత్సరాల నుంచి ఆ బ్రాంచి మదరాసులోనే ఉంది. ఇక్కడ ఆఫీసు పెట్టడానికి స్థలం దొరకలేదు ఉద్యోగస్థులకు ఇండ్లు దొరకలేదు అని అభాగాన్ని అక్కడ ఉంచితే ఆంధ్రదేశ ప్రజలకు ఎంత ఇబ్బంది కలుగుతుందో ఆలోచించాలి నా అభిమానం ఒకటుంది. అక్కడ పని చేసే ఉద్యోగుల ఇండ్ల సమస్య, ఆఫీసు స్థల సమస్య కారణం కానే కాదను కుంటాను అక్కడ ఎవరో మొంటురోడ్డు మహావిష్ణువు ఉండి ఉంటాలి. ఆయన యిక్కడికి ఆఫీసుబ్రాంచి రాకుండ ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాడని బాధ్యు మానం. ఆ మహావిష్ణువు ఎవరో తెలుసుకోవడమే సమస్య. 18-కోట్లు సంపాదించ గలిగిన ప్రభుత్వానికి after all మదరాసులో చిన్న బ్రాంచి ఆఫీసును హైదరా బాదులో పెట్టడానికి, లేక మరొక ప్రాంతంలో పెట్టడానికి స్థలం దొరకలేదా అని అడుగుతున్నాను. ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తే ప్రయత్నంచేయవచ్చును. చేయగలుగుతుందిఅనుకుంటాను. అది పెద్ద సమస్య అది ఏదో తెలియదుగాని అది తెలిసినా ఇంటికి చెబితే ఊహా అని చెప్పవచ్చు. ఆవేశంలో మాట్లాడారని అనవచ్చు కాని ఇది సమస్యపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఆర్థికమంత్రి చాలా మంచివారు చెప్పారు. Hard revenue problem అనేది ఆంధ్ర దేశంలో అందరిని అందోళన కలిగించేది డాక్టరు చలపతిరావుగారు క్రొత్త సూచన

చేశారు. భువనేశ్వర కాంగ్రెసు తీర్మానానికి అనుగుణంగా భూమిని జాతీయం చేసి కొత్త విధానాన్ని రద్దు చేయాలని చెప్పారు. ఆసూచన కాంగ్రెసు లోంచి నుంచి వచ్చిందంటే సంతోషిస్తున్నాను మంత్రిగారు ఆ సూచనలను హృదయ పూర్వకంగా ఆహ్వానించి ఆటువంటి బిల్లును ప్రవేశపెడితే దేశం ఉన్నత స్థాయికి వెళుతుంది ప్రజాస్వామ్య సోషలిజములో భూమిని జాతీయంచేసే కొత్త కార్యక్రమం వేయడంద్వారా ఆంధ్రప్రభుత్వం ముందడుగు వేసినదనే పేరుప్రతిష్టలు తప్పకుండా మన ప్రభుత్వానికి వస్తాయి ఆ కార్యక్రమం చేసేముందు రైతుల మీద వేసే పన్ను వ్యాయమాసరియైనదేనా అని ఆలోచించాలి అది న్యాయమైనదికాదని 40 రోజుల నుండి అనేక మంది ప్రభుత్వదృష్టికి తెచ్చారు మంత్రిగారు 480 లక్షలు అనే మొండిమాట మానలేదు. నిజంగా 480 లక్షలు అనేది బడ్జెటు అంకెలు చూపించినప్పుడు చెబుతూ వుంటారు. ఇవన్నీ arrears గతంలో పెరిగినాయి గాని యిప్పుడు క్రొత్తగా కాదని నేనుకూడా గతంలో అనుకుంటూవచ్చాను కాని వారు దీనితో accounts యిస్తూ వచ్చారు. అధ్యక్షా నాదగ్గర 1957 నుంచి accounts ఉన్నాయి 1961 వరకు continuous గా ఒకే మోస్తరుగా వచ్చినాయి. కావాలంటే చదువుతాను. హైములేస్టు కాకుండా ఉండాలని కొంచెం చెబుతాము. 57-58 సంవత్సరంలో 10 కోట్ల 5౧ లక్షలు అదే విధముగా 61-62 వరకు పదికోట్ల 20 లక్షల వరకు land revenue కనబడుతుంది. సుమారు 5 సంవత్సరాల పాటు constant గా ఒక figure ఉన్నది. Accounts చదువుకున్నా Budget Estimate చదువుకున్నా ఒకేసారి leap తీసుకొని 16 కోట్లు అయినది అక్కడి నుంచి 19 కోట్లు అయినది Accounts తీసుకున్నా Revised Estimate తీసుకొన్నా 19 కోట్లు అనగా 9 కోట్లు ఒకసారి పెరిగినట్లు కనబడుతోంది. 4 కోట్ల 80 లక్షలు ఎక్కడ 9 కోట్లు ఎక్కడ? అవన్నీ arrears అయితే అరు సంవత్సరాలుగా ఉన్న constant figures ఎలా ఒకేసారి leap వచ్చింది ప్రభుత్వం ఆలోచించవలసిఉంటుంది మంత్రిగారు చెప్పిన లెక్కలు ఏ విధముగా చూసినా సరికాదని స్పష్టంగా అర్థం అవుతోంది.ఇంచార్జ విశ్వనాధంగారు చెప్పారు. గ్రామాలలో అనేకమంది రైతులను ప్రశ్నించినప్పుడు రూపాయికి పదునాల్గణాలు పన్నెండణాలు పెరిగినట్లు చెప్పారు గతంలో రెండుసార్లు మినహాయించాము. కమర్షియల్ క్రాప్స్‌పైన తగ్గించాము. భూమిపైన 66⅔% తగ్గించిన దానిపైన basic rate పైన పెంచిపు చేశామంటున్నారు. కాని అనుభవంలో చూస్తే గత సంవత్సరం చెల్లించిన దానిపైన పన్నెండణాలు పెరిగిందని లెక్కలు యివ్వడం జరిగింది. ఈ పరిస్థితులలో వాల్తుగ్గుకోట్ల ఎనభై లక్షలు పెరిగిందంటే బాధ్యతగా డిపార్టుమెంటు దగ్గర నుండి తెప్పించుకొన్నామంటే నమ్ముకార్డుపై దూషణతో

చెప్పవచ్చు. కాని ప్రజల నిత్య అనుభవంలో అదికాదని ప్రభుత్వదృష్టికి వినయ పూర్వకంగా తేవడం తప్పడం లేదు. ఈ నాడు ఫిబ్రవరి మూడు నుండి సత్యాగ్రహం జరుగుతున్నది. సుమారు ఒక లక్ష ముప్పయి వేల మంది సత్యాగ్రహం చేశారు. అనేకచోట్ల శాంతియుతంగా ప్రభుత్వానికి తమ కష్టసుఖాలను తెలియ పరచుకోవాలని లక్షాముప్పదివేల మంది ఆంధ్ర సత్యాగ్రహులు హైదరా బాదు వచ్చి ప్రభుత్వానికి చెప్పలేకపోయినప్పటికీ ప్రభుత్వోద్యోగుల ద్వారాచెప్పా లని శాంతియుతంగాసత్యాగ్రహంచేశారు.అనేకచోట్ల అనేక అనుభవాలు వచ్చాయి కాని అనంతపురం విషయంచూస్తే మంత్రిగారు ప్రత్యేకంగా ఆర్డర్సు పంపించారు. ఆఫీసర్సు ప్రత్యేకప్రేమ పొందడానికి నేరాలేమో చాల విచిత్రంగా కనబడుతోంది అనంతపురంలో 21-2-64 తారీకున మొట్టమొదటి సారి లారీచార్జి చేశారు. 27-2-64 తేదీన లారీచార్జి చేశారు. 2-3-64 తేదీన లారీచార్జి చేశారు. 7-3-64 తేదీన లారీ చార్జి చేశారు. 19-3-64 తేదీన లారీచార్జి చేశారు. అంటే సుమారు ఆరు పర్యాయములు లారీచార్జీ చేశారు ఈవిషయాలు చర్చలలోకూడా వచ్చింది. 27-3-64 తారీఖున లారీచార్జీలో చాల తీవ్రంగాకొట్టారని ఇద్దరిని హాస్పిటలులో చేర్చారని adjournment motion ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తే లారీచార్జి జరగలేదని అన్నారు. అది సత్యానికి చాలదూరం, ఎంతదూరం అంటే కొలవడాని, అందనంత దూరమని చెప్పవచ్చు. డైయింగు డిక్లరేషను ఇచ్చారు. మేజస్ట్రీటు వచ్చి డాక్టరు సమక్షంలో తీసుకున్న డైయింగు డిక్లరేషను అసెంబ్లీముందు పెడితే వారి నిజానిజాలు, వారి ఉద్యోగస్థుల నిజానిజాలు అర్థమవుతాయని చెబుతున్నాను. మంత్రిగారు చెప్పినవి సత్యానికి చాల దూరంగా, కల్పిత కథలు అవుతాయి. మేజిస్ట్రీటు కూడా ప్రభుత్వం వారి అధికారి డాక్టరుకూడా ప్రభుత్వం చేత నియమించ బడినవాడే వారిద్దరి సమక్షంలో తీసుకున్న డైయింగు డిక్లరేషను అసెంబ్లీ ముందు పెడితే ఆంధ్రప్రజానీకం ముందుపెడితే, ప్రభుత్వం ఎంతవరకు నిజం చెబుతుందో ఏవిధముగా కల్పితకథలు చెబుతుందో అర్థం అవుతుంది. చాలా కల్పితమైన మాటలు అసెంబ్లీలో చెప్పి మా ఉద్యోగస్థులు చెప్పారు వారిమాటలు నమ్ముతామని చెప్పడం తప్ప మరేమీ కాదని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను

మిస్టర్ స్పీకర్:– డైయింగ్ డిక్లరేషన్, కన్‌ఫెషన్ట్సు తెలిసిఉంటే చెప్పండి For the minister to take action why don't you bring it to the notice of the Minister

శ్రీ వి విశ్వేశ్వరరావు:– వారు డైయింగు డిక్లరేషను తీసుకున్నారు చాల సీరియస్‌గా దెబ్బలు తగిలాయి. నా దగ్గర డైయింగు డిక్లరేషను లేదు వారిని తెప్పించమని కోరుతున్నాను.

Mr. Speaker:– You are going about, saying "Let the Government place the dying declaration before the House. They do not know whether the declaration has been recorded at all and if you know, why don't you place the contents before the Government for them to take action.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:– డైయింగ్ డిక్లరేషను నా దగ్గర ఉండదు కదా?

మిస్టర్ స్పీకర్:– తెలిసి ఉంటే చెప్పండి

శ్రీ వి. విశ్వేశ్వరరావు:– డైయింగ్ డిక్లరేషను నా దగ్గర ఉండదు. నేను కాపీ తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్:– డైయింగ్ డిక్లరేషనులో ఏమి చెప్పారో తెలియదు. Without knowing the contents of the dying declaration, you are making allegations.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:– మంత్రిగారు దెబ్బలు తగలనేలేదని చెప్పారు అనుమతిలో చేర్చనేలేదని చెప్పారు. కనీసం డైయింగు డిక్లరేషనయినా తెప్పించి మాకే వారు చెప్పింది వాస్తవానికి ఎంతదూరంగా ఉందో తెలుస్తుంది అది చెప్పడానికే యిది చెబుతున్నాను.

Mr. Speaker: – For you to say that it is far from truth, you do not know what it contains.

Sri V. Visweswararao: – I agree I do not know the contents.

Mr. Speaker:— Then how can you say it is far from truth?

Sri V. Visweswararao:— I can say definitely that there was a dying declaration. Why don't you kindly try to get that declaration? When the Minister said that there is no lathi charge, at least I am saying that there is a lathi charge and some people were brought to the hospital and were admitted in the hospital. కనీసం hospital నుంచి అయినా రిపోర్టు ఎందుకు తెప్పించకూడదు?

Mr. Speaker:— The Minister never stated that the woman had injuries on account of lathi charge; only the woman had two injuries - one injury somewhere on the elbow and some abrasion. She received these injuries due to a fall in the stamped, that was the statement of the Minister if I remember correct. You say that there was a lathi charge; that this woman received injuries as a result of the lathi charge; that she made a dying declaration before the Magistrate and that the dying declaration was recorded. If that is a fact what is it that she stated before the Magistrate? Does she say that she received the injuries as a result of the lathi charge by the Police? If you say that, the Minister will certainly make an enquiry into that. Supposing she has made some statement before the Magistrate 'I do not know how I received my injuries" Suppose she had said like that

Sri V. Visweswar Rao:— I will try to get a copy of it and pass it on to the Hon. Speaker ఈసీసము ఆ హాస్పిటల్ రిపోర్టు ఎందుకు తెప్పించరు అని అడుగుతున్నాను.

Mr. Speaker:— Instead of asking the statement of the Minister it is better you are on firm ground.

Sri V. Visweswar Rao:— I will try to get that, I will pass on a copy of it to you, Sir.

2-3-64 న వెంకటరెడ్డి అనే ఆయనను, హానుమప్ప అనే ఆయనను Lock upలో పెట్టి పోలీసులు కొట్టారని Complaint. Constables కొట్టారంటే తెలియక కొట్టారనుకోవచ్చు. D S P కొట్టారని చెబుతున్నారు ఇది అయితే మంత్రిగారు విచారించవచ్చు. Under trial prisoners అనేక మందికి అనంతపురం జైలులో ఒక రోజు భోజనము పెట్టలేదని అంటే అతిశయోక్తికాదు అనుకొంటాను.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:— అనంతపురంలో జరిగిన విషయము విశ్వేశ్వరరావుగారికి ఎట్లా తెలుసు. నాగిరెడ్డిగారు చెప్పారు. కాబట్టి వీరు repeat చేస్తున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అవును. నాగిరెడ్డిగారు చెప్పారు కాబట్టి నేను చెబుతున్నాను. ఇది యథార్థమని నేను కూడా అభిప్రాయ పడుతున్నాను. ముఖ్యమంత్రిగారు టిపికల్‌గా విచారిస్తే యథార్థము తెలుసుకోగలరని నా అభిప్రాయము. మంత్రిగారు పర్యటనకు వెళ్ళినప్పుడు సబ్—జైల్సును ఒకసారి చూడమని కోరుతున్నాను ఇదివరకు మనము సబ్-జైల్సులో వుండి వచ్చాము. ఇప్పుడు అవసరము లేదని కాకుండా ఒకసారి సబ్ జైల్సును చూడమని కోరుతున్నాను. బెజవాడ సబ్—జైలులో ఎన్నినల్లులు, దోమలు చచ్చిపడి వున్నవో లెక్క పెట్టడానికి వీలులేకుండా వుంది. జైలు సూపరింటెండెంటుగాని, ఇతర అధికారులుగాని వాటిని పరిశుభ్రపరచడానికి ఎటువంటి చర్యలు, తీసుకోవడము లేదు. అందువల్ల ముఖ్యమంత్రిగారు, లా మినిష్టరుగారు సబ్ జైల్సును ఒకసారి చూసి అక్కడున్న పరిస్థితులను సవరించడానికి ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. Criminals తమ మనస్సును మార్చుకోడానికి జైల్‌లో వెడుతున్నాము కాని ఏదో కష్ట సాధించాలని కాదు. ఈ సబ్—జైల్స్‌లో పశువులు కూడా వుండడానికి వీలులేని పరిస్థితులున్నవి. అందువల్ల వాటిని చూడాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గము గురించి 2, 3 మాటలు చెప్పి విరమిస్తాను మైనర్ ఇరిగేషన్ విషయములో నా జిల్లా వెనుకపడిన ప్రాంతము. నా జిల్లా అసెంబ్లీ పుటికి మంత్రిగారు కొంత ఆదుర్దా పడుతున్నారు కాని విజయవాడ తాలూకా అభివృద్ధి పొందిన తాలూకా అని, 8% return వస్తేనే తప్ప మైనర్ ఇరిగేషన్ స్కీమ్సు తీసుకోవకూడదని బోర్డు ఒక రూల్ చేసినట్లు చెబుతున్నారు. కాని విజయవాడ తాలూకాలో మూడు భాగము అని, పడమట భాగము అని రెండు భాగాలున్నవి. పడమట భాగాన్ని P. W. D. మంత్రిగారు కూడా చూశారు అది చాల వెనుక పడిన ప్రాంతము. ఈ ప్రాంతాన్ని కూడా ఇతర వెనుకపడిన ప్రాంతాలతో చేర్చి 1 50 return వస్తే తీసుకోవాలనే రకముగా G. O ను మార్చాలని, అలా మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

